


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 303 • పేజీలు : 12 • గురువారం 25 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## కేంద్రంపై రైతులకు విశ్వాసం లేదా..?

- రైతులకు, కేంద్రానికి మధ్య అపనమ్మక పరిస్థితులు: సుప్రీం



**న్యూఢిల్లీ, జూలై 24 :** రైతులకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య అపనమ్మక(విశ్వాసంలేని) పరిస్థితులున్నట్లు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం కేంద్రం కొన్ని చర్యలు చేప ట్టాలని కోర్టు అభిప్రాయపడింది. రాజధాని ఢిల్లీ, హర్యానాకు మిగతా 7లో

## అన్ని రాష్ట్రాల పేర్లు చెప్పలేం



- విపక్షాలది దారుణమైన ఆరోపణ
- బడ్జెట్‌పై నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జూలై 24 :** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో... విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై వివక్ష చూపారని ఇండియా కూటమి ధ్వజమెత్తింది. ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపలా, వెలుపలా నిరసన వ్యక్తంచేసింది. అయితే, మిగతా 7లో

## రాహుల్ క్షమాపణలు చెబుతారా?

- బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్



**న్యూఢిల్లీ,జూలై 24 :** నీట్ పరీక్షను రద్దు చేయబోమని సుప్రీంకోర్టు స్పష్టంచేయడం అధికార పక్షానికి ఆయుధంగా మారింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు గుప్పించింది.దేశంలో మొత్తం పరీక్షా విధానంపై రాహుల్ ప్రజల్లో అపనమ్మకాన్ని కలిగిస్తున్నారని బీజేపీ సీనియర్‌నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. పరీక్షా విధానంపై తాను మిగతా 7లో



## ఢిల్లీకి పాదయాత్రగా వస్తాం

- మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి
- రాహుల్‌ను కోరిన పలు రాష్ట్రాల రైతులు
- రైతులను పార్లమెంటులోకి పర్మిషన్? ఇవ్వలేదు

**న్యూఢిల్లీ,జూలై 24 :** ధాన్యానికి ఇచ్చే మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఇండియా కూటమి తరపున కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. పార్లమెంట్ హౌస్ మిగతా 7లో

## పేదరిక నిర్మూలనే మా లక్ష్యం



- అధికారుల పనితీరు అలాగే ఉండాలి..
- గంటల తరబడి సమీక్షలకు తాను స్వస్తి పలికాలి
- నిర్లక్ష్యం వహిస్తే తానూ కఠినంగా ఉంటాను...
- ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు ఆలోచనలు చేయాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,జూలై 24 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని మంత్రులు, హెచ్‌వోడీలు, కార్యదర్శులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో 12 లక్షల మంది దుర్భరమైన పేదరికంలో ఉన్నట్టు సమావేశంలో పేర్కొన్నారు. వారందరినీ దాని నుంచి బయటపడేసేలా అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ మిగతా 7లో

## మద్యం అక్రమాలపై విచారణ

- అవసరమైతే సీఐడీతో విచారణ జరిపిస్తాం
- లోతైన విచారణ తర్వాత ఈడికి సిఫార్
- మద్య నిషేధం పేరుతో రాష్ట్రాన్ని దోచేశారు
- సొంత బ్రాండ్లతో వైకాపా నేతల దోపిడీ
- అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై శ్వేతపత్రం విడుదల
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు లాక్కునే స్థితి
- టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది..
- దీనిని రద్దు చేయాలన్న నిర్ణయం తీసుకున్నాం..
- పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు..
- తప్పచేసిన వాళ్లను కఠినంగా శిక్షించాలి..

పాలన భ్రష్టు పట్టిందన్న సిఎం చంద్రబాబు నాయుడు





**అమరావతి,జూలై 24 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లోతైన విచారణ తర్వాత అవసరమైతే ఈ అంశాన్ని ఈడీకీ సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖపై బుధవారం శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీ యాలు నేరాలమయమవుతాయి. నేరస్థుడే రాజకీయ నేత, మిగతా 7లో

## ఎపిలో శాంతిభద్రతలు ఉన్నాయా?

- ఎపిలో అరాచక పాలనకు నిరసనగా జగన్ ధర్నా
- మద్దతు ఇచ్చిన ఇండియా కూటమి పార్టీలు..
- వైసిపి ధర్నాలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్..
- వైసిపి నిరసనకు 8 రాజకీయ పార్టీలు మద్దతు
- రాష్ట్రంలోని పరిస్థితులపై ఫొటో ఎగ్జిబిషన్, వీడియో ఎగ్జిబిషన్
- మద్దతు ఇచ్చిన పార్టీలకు జగన్ కృతజ్ఞతలు..



**న్యూఢిల్లీ,జూలై 24 :** ఏపీలో అరాచకాలు జరుగుతున్నాయంటూ..అందుకు నిరసనగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఆందో ళనకు దిగారు. జగన్‌తో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మిగతా 7లో



## అసెంబ్లీని వదిలి ధర్నాలా..

- జగన్ హయాంలో ఆరాచకాలపైనా ఎగ్జిబిషన్ పెట్టాలి
- హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా

7లో

## సక్రమంగా విచారణ జరగాలి..



- లిక్కర్ స్కామ్ కారకులను వదిలిపెట్టొద్దు..
- లిక్కర్ అక్రమాల వల్ల రాష్ట్ర ఖజానాకు 18వేల కోట్ల నష్టం
- తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు
- అసెంబ్లీలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,జూలై 24 (ఆంధ్రపత్రిక):** ఏపీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో లిక్కర్ అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత జగన్‌ను మిగతా 7లో

## తల్లికి వందనం పథకం



- అందరికి తల్లికి వందనం పథకం వర్తింపు
- తల్లికి వందనం పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నాం
- విద్యాశాఖ మంత్రి లోకేశ్

**అమరావతి, జూలై 24 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ-ప్రైవేటు బడుల విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపచేస్తామని మిగతా 7లో

## ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి



- దాదాపు 40 వేల ఎకరాల్లో పంట నష్టం - ఎకరాకు 15 వేల రూపాయల నష్టం
- నేను కూడా నీళ్లలో దిగి వాళ్ల కష్టాలు చూశా - వైఎస్ షర్మిల కీలక వాఖ్యలు

**పశ్చిమ గోదావరి, జూలై 24 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా పంట నష్టం జరిగింది. దాదాపు 40 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది అని వైఎస్ షర్మిల అన్నారు.ఇచ్చే నందమూరు గ్రామాల్లో 500 ఎక రాల్లో పంట నష్టం చాలా నష్టం జరిగింది అని వైఎస్ షర్మిల తెలిపారు.ఎకరాకు 15 వేల రూపాయల నష్టం పరిహారం ఇవ్వాలి. ఇప్పటికే మిగతా 7లో

## మదనపల్లె ఘటన..



- రెవెన్యూ రికార్డుల దగ్ధం కేసు..
- పలువురు అధికారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కొనసాగుతున్న అధికారుల విచారణ..

7లో



## పోరాడితేనే విజయం

- కమలా హ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు
- డెమోక్రటిక్ అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారు
- ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటాం..
- వారేం చేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదు.
- అమెరికన్ల స్వేచ్ఛ కోసం మేం పోరాడుతాం..

**వాషింగ్టన్,జూలై 24 :** అధ్యక్ష అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్న అమెరికా ఉపాధ్యక్షురాలు తొలి ప్రసంగం చేశారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అన్న ఆమె.. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్ల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ దాదాపు ఖరారైనట్లే. పార్టీల మెజార్టీ నేతలు మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
ఆంధ్రపత్రిక
వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# మోక్షం కలగనే లేదు

సగం నీళ్ళున్న గాజు గ్లాసును చూసి... సగం నిండుగా ఉందని ఆశావహ దృక్పథం అవలంబించవచ్చు. సగం ఖాళీయే అని నిరాశ పడనూవచ్చని మనస్తత్వ శాస్త్రవేత్తలు చెబుతారు. ప్రపంచ జనాభా గురించి, అందులోనూ భారత జనాభా పొంగు కుంగుల గురించి తాజాగా వెల్లడైన లెక్కల్ని చూసినప్పుడు సరిగ్గా ఇలాగే ఎవరి ఆలోచనలు, అంచనాలు వారివి. ఐక్యరాజ్యసమితి (ఐరాస) 'ప్రపంచ జనాభా దృశ్యం' (డబ్ల్యూపీపీ) నివేదికలోని సమాచారం విస్తృత చర్చనీయాంశమైంది అందుకే! ప్రాథమికంగా ఈ నివేదిక ప్రపంచ జనసంఖ్య ఎలా మారనున్నదీ అంచనా వేసి, వివిధ ప్రాంతాలు, దేశాలపై దాని ప్రభావం ఎలా ఉండనుందో భవిష్యత్ దర్శనం చేస్తోంది. ప్రపంచ జనాభా గణనీయంగా పెరగనుందనీ, 2080ల నాటికి 1000 కోట్లు దాటుతుందనీ నివేదిక అంచనా. ఆ తరువాత నుంచి మొత్తం మీద జనాభా క్రమంగా తగ్గుతుందట. అలాగే, ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశమని పేరుబడ్డ మన భారత్ గురించి కూడా ఈ నివేదిక కీలక అంచనాలు కట్టింది. ఫలితంగా ఈ నివేదిక ఆసక్తి రేపి, ఆలోచనలు పెంచుతోంది. ఉండనుందో భవిష్యత్ దర్శనం చేస్తోంది. ప్రపంచ జనాభా గణనీయంగా పెరగనుందనీ, 2080ల నాటికి 1000 కోట్లు దాటుతుందనీ నివేదిక అంచనా. ఆ తరువాత నుంచి మొత్తం మీద జనాభా క్రమంగా తగ్గుతుందట. అలాగే, ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశమని పేరుబడ్డ మన భారత్ గురించి కూడా ఈ నివేదిక కీలక అంచనాలు కట్టింది. ఫలితంగా ఈ నివేదిక ఆసక్తి రేపి, ఆలోచనలు పెంచుతోంది.అసలు 2011 తర్వాత మనం దేశంలో అధికారిక జనగణన జరగనే లేదు. దశాబ్దానికి ఒకసారి జరిపే కీలకమైన ఈ ప్రక్రియ నిజానికి 2021లోనే జరగాల్సి ఉంది. కరోనా కాలంలో ఈ బృహత్తర ప్రయత్నాన్ని ప్రభుత్వం పక్కనపెట్టింది. ఆ మహమ్మారి కథ ముగిసిన ఇన్నేళ్ళ తరువాత కూడా ఎందుకనో దానికి మోక్షం కలగనే లేదు. దేశ జనాభా స్థితిగతులపై స్పష్టమైన అవగాహన కల్పించి, పాలకులకూ, సంక్షేమ పథకాలకూ ఒక దిక్సూచిగా నిలవగలిగిన జనగణనపై ప్రభుత్వం ఎందుకనో ఇప్పటికీ ఉదాసీనత చూపుతోంది. ఈ పరిస్థితుల్లో ఐరాస వెలువరించిన ప్రతిష్ఠాత్మక డబ్ల్యూపీపీ నివేదిక మనకు మార్గదర్శి. లింగ, వయో భేదాల వారీగా వచ్చే 2100 వరకు భారత జనాభా ఎలా ఉండవచ్చనే అంచనాలను ఈ నివేదిక వివరంగా పేర్కొంది. జనసంఖ్యా సంబంధమైన సమాచారంలో ఈ ఐరాస నివేదిక ప్రపంచంలోనే అత్యంత ప్రామాణికమైనది కాబట్టి, సరిగ్గా ఉపయోగించు కుంటే భవిష్యత్ వ్యూహ రచన విషయంలో మన పాలకులకు ఇది బాగా పనికొస్తుంది. అధికారిక లెక్కలు లేకపోయినా, గడచిన 2023 జనవరి –జూలై నెలల మధ్యలోనే ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా గల దేశంగా భారత్ అవతరించినట్టు వార్తలొచ్చాయి. గత వారపు ఐరాస లెక్క ప్రకారం ప్రస్తుతం మన దేశ జనాభా 145 కోట్లు. సమీప భవిష్యత్తులోనూ జనసంఖ్య విషయంలో చైనా కన్నా భారతే ముందుండనుంది. 2060లలో కానీ భారత జనాభాలో తగ్గుదల మొదలు కాదు. పెరుగుతున్న ఈ జనాభా తీరుతెన్నులు, మంచీచెడుల పట్ల సహజంగానే రకరకాల విశ్లేషణలు, వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జనాభాతో పాటు పెరిగే కనీస అవసరాలను తీర్చడం అంత సులభమేమీ కాదన్నది నిజమే. అలాగని అధిక జనాభా అన్ని విధాలా నష్టమని అతిగా భయ పడాల్సిన అవసరమూ లేదు. అందుబాటులో ఉండే ఈ మానవ వనరులను సవ్యంగా వినియోగించుకోగలిగితే, ఏ దేశానికైనా దాని జనసంఖ్య అయాచిత వరమే అవుతుంది. ఐరాస నివేదిక ప్రకారం 2060ల వరకు, అంటే వచ్చే నాలుగు దశాబ్దాల పాటు భారత్‌కు అధిక జనాభా తప్పదు. దాన్ని సానుకూలంగా మార్చుకొని, ఎలా దేశాభివృద్ధికి సాధనం చేసుకోవాలన్నది కీలకం.పనిచేసే వయసు జనాభా భారత్‌లో ప్రస్తుతం 86 కోట్లుంది. 2049 వరకు ఈ సంఖ్య పెరు గుతూ పోయి, అప్పటికి వంద కోట్లు దాటుతుందట. 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా అవత రించాలని సంకల్పం చెబుతున్న మన పాలకులు నివేదికలోని ఈ అంచనాపై లోతుగా దృష్టి పెట్టాలి. పనిచేసే వయసులోని ఈ వంద కోట్ల మందిని ఎంత నిపుణులుగా తీర్చిదిద్దుతామన్నదాన్ని బట్టి దేశ పురోగతి ఉంటుంది. ఇటీవల గుజరాత్‌లో 10 ఉద్యోగాలకు 1,800 మంది ముంబయ్‌లో 2 వేల ఉద్యోగాలకు 22 వేల మంది హాజరవడం, తొక్కిసలాట జరగడం దేశంలోని నిరుద్యోగ తీవ్రతకు మచ్చుతునక.ఈఈ పరిస్థితుల్లో ప్రభుత్వం సమకాలీన అవసరాలకు తగ్గ నైపుణ్యాభివృద్ధిని కల్పించి, యువజనులను సరైన ఉపాధి మార్గంలో నడపడం ముఖ్యం. అలా చేయగలిగితే ఆర్థిక ముఖచిత్రమే మారిపోతుంది. లేదంటే ఇదే జనశక్తి ఆర్థిక, రాజకీయ అస్థిరతకు కారణమవుతుంది.ప్రపంచం సంగతికొస్తే రాగల దశాబ్దాల్లో సోమాలియా, రిపబ్లిక్ ఆఫ్ కాంగో సహా ప్రధానంగా ఆఫ్రికా ప్రాంతంలో జనాభా పెరగనుంది. విలువైన సహజ వనరులకు అవి నెలవైనందున భౌగోళిక రాజకీయ ప్రాబల్యం కోసం ఘర్షణలు తలెత్తవచ్చు. మన దాయాది పాకిస్తాన్ సైతం దాదాపు 39 కోట్ల జనాభాతో అమెరికాను సైతం దాటి, ప్రపంచ జనాభాలో మూడో స్థానంతో కీలకంగా మారనుంది. ఐరాస నివేదికలో మరో కీలకాంశం ప్రపంచ జనాభా పతాక స్థాయికి చేరడానికి రెండు దశాబ్దాల ముందే 2060ల నుంచి భారత జనాభా తగ్గడం మొదలుపెడుతుంది. అదే సమయంలో పనిచేసే వయసులోని వారి సంఖ్య 2050 నుంచే తగ్గిపోనుంది. పనిచేసే వయసు (15నుంచి 65 ఏళ్ళు) కన్నా తక్కువ గానీ, ఎక్కువ గానీ ఉంటూ ఇతరులపై ఆధారపడేవారి నిష్పత్తి 2040 నుంచే పెరగనుంది. అంటే, నేటి యువశక్తి నైపుణ్యాలనూ, ఆర్జన మార్గాలనూ భవిష్యత్ అవసరాలకూ, ఆధారపడేవారికీ సరిపడేలా తీర్చిదిద్దడం ముఖ్యం. వృత్తివిద్యా శిక్షణ, అప్రెంటిస్ షిప్‌లతో మన చదువుల్ని కొంత పుంతలు తొక్కించాలి. లేదంటే, ఆధారపడేవారి సంఖ్య పెరిగాక చిక్కులు తప్పవు. ఏమైనా, రాగల మూడు దశాబ్దాలు ఇటు జనశక్తి, అటు శ్రమయుక్తితో సంఖ్యాపర మైన సానుకూలత మనదే. వాటితో ముడిపడ్డ చిక్కుల్ని ఎదుర్కొంటూ, ఈ శక్తిని సమర్థంగా వినియోగించుకోవడమే సవాలు. అందులో తడబడితే... అక్షరాలా 'అమృతకాలం' దాటిపోయినట్టే!

# నాటక రంగానికే అంకితమైన మొదలి నాగభూషణ శర్మ



నటన ఆయన జీవం. నాటకం వారి ప్రాణం. నాటికలు, నాటకాలు, రేడియో నాటికలు, అనువాద నాటకాలు 70 వరకు వెలువరించారు. 60 తెలుగు నాటకాలకు, 20 ఆంగ్ల నాటకాలకు దర్శకత్వం వహించారు. ఏ విశ్వ విద్యాలయంలో యం.ఎ. పూర్తి చేశారో, ఆ విశ్వ విద్యాలయంలోనే 'డీన్'గా బాధ్యతలు నిర్వర్తించారు. నాటక రంగానికి తన జీవితం అంకితం చేశారు మొదలి నాగభూషణ శర్మ.నాగభూషణ శర్మ 1935 జూలై 24న జన్మించారు. గుంటూరు జిల్లా నరసరావు పేటలో తన మేనమామ భాగవతుల వెంకట సుబ్బారావు ఇంట జన్మించారు. తల్లి కామేశ్వరమ్మ, తండ్రి సుబ్రహ్మణ్య శర్మ. వీరిది గుంటూరు జిల్లా రేపల్లెకు సమీపంలోని దూళిపూడి. సుబ్రహ్మణ్య శర్మ ఆ గ్రామంలోని హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కూడా. నాగభూషణ శర్మ ప్రాథమిక విద్య పూర్తిగా దూళిపూడిలోనే సాగింది. 40 ఏళ్ళపాటు దూళిపూడి హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన చరిత్ర సుబ్రహ్మణ్య శర్మది. వారు నాటక రచయిత, ప్రయోక్త, కథా రచయిత కూడా. నాగభూషణ శర్మకు తండ్రే స్ఫూర్తి ప్రదాత 8 ఏళ్ళ వయసులోనే నాగభూషణ శర్మ కలం పట్టారు. నాటకం కూడా రాశారు. నాటకాల్లో నటించటం ప్రారంభించారు. అక్షరాభ్యాసం చేసి, అ, ఆ లు దిద్దించిన తండ్రే, రంగస్థలంపై నటింప జేసిన, నాటక రచనలో మెళకువలు నేర్పిన గురువు కూడా తండ్రే. నాగభూషణ శర్మ ఆ విధంగా రంగస్థలంకు అంకితమైపోయారు. దూళిపూడిలో హైస్కూలు విద్య ముగించిన నాగభూషణ శర్మ అటు తర్వాత విజయవాడ, మచిలీపట్నం, గుడివాడల్లో కొనసాగించారు. మచిలీపట్నం కళాశాలలో చదువుతున్న రోజుల్లో వారు నటించిన పాత్ర అధ్యాపక వర్గంను ఆశ్చర్యపరచింది. ఆ నాటకం పేరు 'కన్యాశుల్కం'. గురజాడ అప్పారావు రచించిన ఆ నాటకంలో 'మధురవాణి' పాత్రను నాగభూషణ శర్మ పోషించి, మెప్పించారు. అటు తర్వాత ఎన్ని పాత్రలు ధరించారో లెక్కేలేదు. నటనతో పాటు, రచన కూడా ఆయన నిత్యకృత్యమై పోయింది. శిక్షణ కూడా అదే స్థాయిలోకొనసాగింది.1954లో వీరి 'అన్వేషణ' భారతి సాహిత్య మాసపత్రికలో ప్రచురితమైంది. అదే నాటిక ఆకాశవాణి కేంద్రం కళాశాల విద్యార్థులకు నిర్వహించిన నాటక రచనల పోటీల్లో మొదటి బహుమతి కూడా అందుకోవటం విశేషం. అప్పటికి వారి వయసు 20 ఏళ్ళు మాత్రమే. డిగ్రీ పట్టా అందుకున్న పిదప హైదరాబాదులోని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో చేరి, ఆంగ్లభాషలో యం.ఎ. పట్టా అందుకున్నారు. అనంతరం ఆమెరికా వెళ్ళి, ఇల్లినాయిస్ విశ్వ విద్యాలయం యం.యఫ్.ఎ. పట్టా అందుకున్నారు. రంగస్థలంకు సంబంధించిన అంశాలపై పరిశోధనలు నిర్వహించి డిప్లమాలు అందుకున్నారు. 'అమెరికా నాటక చరిత్ర' ప్రధానాంశంగా పరిశోధనలు కొనసాగించి ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పరిశోధక పట్టా (పి.హెచ్.డి) అందుకున్నారు. ఇవన్నీ వారి ఆలోచనా వైవిధ్యానికి, విస్తృతికి, విద్యా వ్యాసంగ ఎజెణాలకు ప్రతీకలుగా నిలుస్తాయనటం అతిశయోక్తి కాదు.ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంగ్ల ఉపన్యాసకుడిగా చేరిన నాగభూషణ శర్మ 22 ఏళ్ళపాటు అక్కడ పనిచేశారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయాలలో నాటక విభాగం ఆచార్యులుగా 13 ఏళ్ళు పనిచేశారు. ఉస్మానియా ఆర్ట్సు విభాగం, సరోజనీనాయుడు రంగస్థల కళాశాఖకు డీన్ వ్యవహరించారు. వీరి నేతృత్వంలో ఆరుగురు విద్యార్థులు పి.హెచ్.డి.లు, 14 మంది యం.ఫిల్. పట్టాలు అందుకోగలిగారు. వీరే కాక, మరెందరో విద్యార్థులుకళారంగంలోని ఆనుపానులు అవగతం చేసుకొని తమ తమ జీవితాలను కళా రంగానికి అంకితం చేసిన నట శిరోమణులు మనకు ఎందరో కనిపిస్తారు. వీరి వద్ద శిష్యరికం చేసిన వారి సంఖ్య పరిమితంగా ఉండవచ్చు. పరోక్ష ఏకలవ్య శిష్యుల జాబితాకు అంతుండదు. శతాధిక విద్యార్థి ప్రదర్శనలకు ప్రయోక్తగా నాటక విద్యా రంగానికి ఆయన సేవలందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రంగస్థలశాఖను ప్రారంభించి నపుడు మొట్టమొదటి ఆచార్యులు ఈ మొదలియారే ! చాట్లశ్రీరాములు, రజారామ్ దాస్ లాంటి కళానిష్ణాతులు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సేవలందించటానికి కారకులు నాగభూషణశర్మని చాలామంది చెపుతారు. నాటకం బ్రతకాలంటే నటులు మాత్రమే సరిపోరు. ఆదాయం కూడా అవసరం. కళాపోషకులు వున్నప్పటికీ వారి సంఖ్య పరిమితం. అలాంటి దశలో నాటకాలకు ఆదాయం సమకూరాలంటే టిక్కెట్ల ద్వారా సమకూరేదే శరణ్యం. ప్రతి వ్యక్తి టికెట్టు కొని, నాటకం తిలకించాలన్నది నాగభూషణ శర్మ అభిప్రాయం. అందుకోసం 'రసరంజని' పేరుతో ఒక నాటక సంస్థను స్థాపించారు. టికెట్టుకొని నాటకం తిలకించే పద్ధతులను కట్టుదిట్టంగా అమలుచేయించారు. ఈ విషయంలో నాగభూషణశర్మకు చాట్ల శ్రీరాములు, జె.వి. సోమయాజులు, గరిమెళ్ళ రామమూర్తిలాంటి వారు సహకరించటం జరిగింది.1954లో మొదలైన ఆయన రచనా వ్యాసంగం 1974 వరకూ కొనసాగుతూనే వుంది. వీరి రచనల్లో గుర్తింపు పొంది, ప్రజలు ఆదరాభిమానాలు చూరగొన్న నాటకాలు, నాటికలు ఎన్నో ఉన్నాయి. నాటక, నాటిక రచనలకే వారి కలం పరిమితం కాలేదు. ఒగ్గు కథ, శారద పాటలు వంటి జానపద కళారూపాల్ని కూడా వారి రచనల్లో భాగంగా రచనలు కొనసాగించేవారు. నాటక విమర్శల్లోనూ శర్మ నిష్ణాతులనిపించుకొన్నారు. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో సుమారు 30 విమర్శ గ్రంథాలు వెలువరించారు. సుమారు 2 వేల పదాలతో నాటకరంగ పారిభాషిక పదకోశం' (డిక్షనరీ ఆఫ్ దియేటర్ టెర్మ్స్) అనితర సాధ్యమైన గ్రంథాన్ని రూపొందించారు. 64 జానపద కళల పుట్టు పూర్తిరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిశోధించి 'ఫోక్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు.'మృచ్ఛకటికం, ముద్రారాక్షసం, ప్రతిమ' వంటి సంస్కృత నాటకాలను తెలుగులోకి అనువదించారు. వారు తెలుగులో రచించిన వాటినే కాకుండా ఇంగ్లీషు, సంస్కృతం నుంచి అనువదించిన నాటకాలను కూడా ఆయన రంగస్థలంపై ప్రదర్శించి, ప్రేక్షకుల ప్రశంసల నందుకున్నారు."తెలుగు సాహిత్యం, గాంధీజీ స్వభావం, తెలుగు నవలా వికాసం, సురభి నాటక సమాజాల చరిత్ర, నాటక శిల్పం' లాంటి రచనలు కూడా పలువురి మన్ననలందు కున్నాయి. ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశం ఆత్మకథను నాటకీకరించి, 'ప్రజానాయకుడు ప్రకాశం' పేరుతో రంగస్థలంపై పలు ప్రదర్శనలు ఇప్పించారు. మైకు, ఆట, పాట.... ఇలా అన్నింటిపైనా ప్రయోగాలు చేసి, ప్రేక్షకులకు అందించిన ఘనత నాగభూషణ శర్మది. వీటన్నింటినీ మించింది 'కన్యాశుల్కం' నాటకంపై తీరు సేకరించి వెలువరించిన వ్యాస సంపుటి, వీరు నటుడిగా గుర్తింపు నిచ్చింది కన్యాశుల్కం. 1896లో ఈ నాటకం వెలువడింది. ఆనాటి సంఘ దురాచారాలను ఈ నాటకం తూర్పార పట్టింది. 1897 నుంచి దీనిపై ఎంతో చర్చ కొనసాగింది. అనేక విమర్శలు కూడా వెలుగు చూశాయి. 1897 నుంచి 1997 వరకు కన్యాశుల్కం గురించి ప్రచురించబడిన సుమారు 240 వ్యాసాలను పొందుపరుస్తూ, వెయ్యి పేజీల 'కన్యాశుల్కం – నూరేళ్ళ సమాలోచనం' అన్న గ్రంథాన్ని వెలువరించారు. 'తొలినాటి గ్రామఫోను గాయకులు' పేరున గ్రామఫోను ప్రారంభ దశలోని 20 మంది గాయకుల జీవిత చిత్రాలతోపాటుబీ వారు పాడిన పద్యాలు, పాటల సి.డి.లను కూడా ప్రజలకు అందించారు.2013లో యన్.టి.ఆర్. రంగస్థల పురస్కారం అందుకున్నారు. ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు ఎన్నో అందుకున్న వీరు, 2018లో కళారత్న పురస్కారం అందుకున్నారు. 2019లో తెనాలి ఆ. జో.వి.భో ఫౌండేషన్ నుంచి జీవితకాల సాధన పురస్కారం' అందుకుని, పదిరోజులు కూడా గడవకముందే 2019 జనవరి 15న స్వర్గస్తులయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి

# అద్భుత కళాకారులలో శంకర్ ఒకరు



భారతీయ కళాకారుడు, అతను ప్రధానంగా భారతీయ భాషా పత్రిక చందమామలో చిత్రించబడిన విక్రమ్ మరియు బేతాళ సిరీస్ యొక్క సిగ్నేచర్ పెయింటింగ్ వెనుక కళాకారుడు శంకర్. ఐకానిక్ పెయింటింగ్, అతని ట్రేడ్–మార్క్ సంతకంతో పాటు అతను గుర్తించబడ్డారు. చందమామ కోసం ఆయన సృష్టించిన వేల చిత్రాల్లో ఇది ఒకటి. దశాబ్దాలుగా వారు భారతీయ, ఓరియంటల్, మిడిల్ ఈస్టర్న్ మరియు యూరోపియన్ కళాత్మక సంప్రదాయాలచే ప్రభావితమైన శైలితో లైన్ డ్రాయింగ్‌లను ఉపయోగించిన విశిష్ట అలనాటి చందమామ చిత్రకారుడు శంకర్ గారి జన్మదిన జ్ఞాపకం! పట్టు వదలని విక్రమార్కుడు బేతాళుడి శవాన్ని భుజాన వేసుకుని బయల్దేరాడంటే వెంటనే ఠక్కున గుర్తుకొచ్చే బొమ్మ.. చందమామ ముఖచిత్రమే. అలాంటి ఎన్నో అద్భుతమైన చిత్రాలు గీసి ఆబాల గోపాలాన్ని అలరించిన బొమ్మల తాతయ్య శంకర్ గారు. పిల్లల కథల పుస్తకం 'చందమామ'లో తన కుంచెతో అద్భుతమైన బొమ్మలను గీసిన శంకర్. కరతొలువు చంద్రశేఖరన్ శివశంకరన్ (కె.సి.శివశంకరన్) "శంకర్"గా సుపరిచితుడైన చిత్రకారుడు. అతను తెలుగులో బాలల పత్రిక చందమామ లో చిత్రకారునిగా "విక్రం, భేతాళ" కథలలో చిత్రాలు వేయడం ద్వారా గుర్తించబడ్డారు. అతని చిత్రాలలో "శంకర్" అనే సంతకం ఉంటుంది. చందమామ పత్రికను రూపొందించిన వ్యక్తులలో ఇతను ఒకరు. చందమామ అతని అంతిమ లాంచింగ్ ప్యాడ్ అయినప్పటికీ, అతని మొదటి ఉద్యోగం 1946లో కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వెంటనే అతను ప్రారంభించిన మరొక ప్రముఖ పత్రిక కలైమగల్‌లో చందమామలో మొట్టమొదట పనిచేసిన చిత్రకారులైన వడ్డాది పాపయ్య, తోడా వీరరాఘవన్ (చిత్రా) లతో పాటు ఇతను పనిచేసారు.శంకర్ గారు 1924 జూలై 19 న తమిళనాడులోని ఈరోడ్ సమీపంలోని గ్రామంలో జన్మించారు. అతని తండ్రి స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయుడు. తల్లి గృహిణి.అతనికి నలుగురు సోదరులున్నారు. అతని పూర్వీకులు తమిళనాడులోని కరాతొలువు గ్రామానికి చెందినవారు. 1934 లో మద్రాసులో నివసిస్తున్న దగ్గరి బంధువు మరణించినప్పుడు, శంకర్ తన తల్లి, తోబుట్టువులతో కలిసి దుఃఖిస్తున్న ఆ కుటుంబంతో కలసి ఉండటానికి మద్రాసు వచ్చాడు. అతని అన్నయ్య అప్పటికే మద్రాసులో ఉండి పాచయప్ప కళాశాలలో చదువు కుంటున్నాడు. ఖాళీగా ఉండకుండా వారిని ఏదైనా కార్పొరేషన్ పాఠశాలలో చేర్పించవలసినదిగా అతని తండ్రి తన తల్లికి చెప్పాడు. కర్పొరేషన్ పాఠశాలలో ఎటువంటి ఫీజులు వసూలు చేసేవారు కాదు. అతని తల్లి శంకర్, అతని తమ్ముడిని బ్రాడ్‌వేలోని కార్పొరేషన్ పాఠశాలలో చేర్పించింది. అక్కడ ప్రారంభ పరీక్షలో భాగంగా అతనిని "జార్జ్ వి ఈస్ అవర్ కింగ్" అనే వాక్యాన్ని రాయమన్నారు. వెంటనే అతను రాసాడు. అతని అందమైన దస్తూరిని చూసి అతనిని ఐదవ తరగతిలో, అతని తమ్ముడిని మూడవ తరగతిలో చేర్పించుకున్నారు. అతని అందమైన చేతి రాత కారణంగా ఉపాధ్యాయులు అతనిని రోజువారీ సామెతను నోటీసు బోర్డులో వ్రాసేలా చేశారు – ఇది హైస్కూల్ వరకు కొనసాగింది.శంకర్ తన బాల్యం నుండే కళ పట్ల మక్కువ పెంచుకున్నాడు. తన చరిత్ర పరీక్షలలో అతను చారిత్రక పాత్రల చిత్రాలను గీసేవాడు. అతని కుటుంబం అతని అభిరుచికి అవసరమైన ఖర్చులను భరించలేకపోయింది. నాగిరెడ్డి కూడా చదువుకుంటున్న కుతియాల్ పేట్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయుడు అతని లోని ప్రతిభను గుర్తించాడు. ఆదివారాలలో అతని వద్దకు వచ్చేటట్లు చేసాడు. అక్కడ శంకర్ ఇతర విద్యార్థులు గీచిన చిత్రాలను సదిదిద్దడం ద్వారా తన డ్రాయింగ్ ఉపాధ్యాయునికి సహాయం చేస్తూ అందుకు బదులుగా చిత్రలేఖనానికి అవసరమైన సామాగ్రి అయిన డ్రాయింగ్ పుస్తకాలు, పెన్సిల్స్, ఎరేజర్లను సంపాదించాడు. ఆ ఉపాధ్యాయుడు తనకు బి.ఎ, ఎం.ఏ చేయవద్దని తన ఆసక్తిని తగినట్లు ఆర్ట్స్ స్కూలులో చేరాలని సలహా యిచ్చారు.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో ఐదేళ్ల కోర్సులో ప్రవేశం పొందడం అంటే ఉపాధ్యాయులు ఇచ్చే నియోజనాన్ని మూడువారాల పాటు చేసి వారిని సంతృప్తి పరచడం. ఒక నియోజనంలో అతను తన పెయింటింగ్ బ్రష్ సహకరించడం లేదని గమనించాడు. తన మొండి బ్రష్ తో కాగితంపై గీచిన చిత్రం ప్రభావం అక్కడి ప్రిన్సిపాల్ డి.పి.రాయ్ చౌదరిని ఆశ్చర్య చకితుణ్ణి చేసింది. "పెన్ అండ్ నైఫ్" చిత్రలేఖనాని ఎక్కడ నేర్చుకున్నావని అతను అడిగాడు. శంకర్ మౌనంగా ఉన్నాడు. అప్పుడు అతను శంకర్ ను రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించాడు.ఉత్తీర్ణుడైన తరువాత అతను 1946లో తమిళ పత్రిక కలైమగ్గై లో చిత్రకారునిగా నెలకు 85 రూపాయల వేతనంతో చేరాడు. 1952 లో అతని సంపాదన 150 రూపాయలు. అది తన పెద్ద కుటుంబానికి పోషించడానికి సరిపోదు. అందువల్ల అతను మరొక 150 సంపాదించడానికి ఇతర పత్రికలను ఆశ్రయించాడు. ఆ సంవత్సరం నాగిరెడ్డి చందమామ పత్రికలో చిత్రకారునిగా 350 రూపాయల నెల జీతంతో నియమించాడు. కానీ రికార్డులలో వేతనం 300 మాత్రమే చూపించేవారు. ఎందుకంటే అప్పటికే పనిచేస్తున్న ప్రధాన చిత్రకారుడు చిత్రాకు కూడా జీతం 350 రూపాయలు.బేతాళ కథలకు తనదైన శైలిలో చిత్రాలను రూపొందించి చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరి మన్ననలు అందుకున్నారు. ముఖ్యంగా 'చందమామ'లోని కథలు, ఇతిహాసాలు, పురాణాలకు తన కుంచె ద్వారా అద్భుతమైన బొమ్మలను గీశారు. పౌరాణిక పాత్రలకు తన చిత్రకళతో మరింత వన్నె తీసుకొచ్చారు. 1951లో 'చందమామ'లో చేరిన ఆయన 60 ఏళ్ల పాటు అందులోనే పనిచేశారు. చందమామ మూతపడ్డాక 'రామకృష్ణ విజయం' పత్రికలో పనిచేశారు. తన సృజనాత్మకతతో మరపురాని ఎన్నో చిత్రాలు గీసి తరతరాల పిలలను అలరించారు.శంకర్ ప్రస్తుతం తన భార్య, గిరిజ, తన కుమార్తె మరియు ఆమె కుటుంబంతో చెన్నైలో నివసిస్తున్నారు. శంకర్‌కు 5 మంది పిల్లలు–4 కుమారులు మరియు 1 కుమార్తె మరియు 6 మనుమలు ఉన్నారు, వీరిలో ఎక్కువ మంది చెన్నైలో కూడా నివసిస్తున్నారు. అతని పెద్ద కుమారుడు మరియు కుటుంబం కెనడాలో నివసిస్తున్నారు, అతని మూడవ కుమారుడు మరియు భార్య ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు.పిల్లల కథల పుస్తకం 'చందమామ'లో తన కుంచెతో అద్భుతమైన బొమ్మలను గీసిన శంకర్ 2020, సెప్టెంబరులో 29న 96 యేళ్ళ వయసులో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని పోరూరు సమీపం మాదాంతపురంలోని స్వగృహంలో మధ్యాహ్నం ఒంటి గంటకు తుదిశ్వాస విడిచారు. కన్నుమూశారు.

సేనాధిపత్యం రమేష్

# పూజకు నూనె కంటే నెయ్యి మంచిది



మామూలుగా పూజ చేసేటప్పుడు దీపం వెలిగించడం అన్నది కామన్. అయితే ఈ దీపారాధన చేసేటప్పుడు దీపం వెలిగించడానికి రకరకాల నూనెలను ఉపయోగిస్తూ ఉంటారు. ఒకొక్కరు ఒక్కొక్క విధమైన ఉపయోగించి దీపారాధన చేస్తూ ఉంటారు.అయితే దీపారాధనకు మాత్రమే ఎక్కువ శాతం మంది నెయ్యిని ఉపయోగించాలని చెబుతూ ఉంటారు. కానీ నేను చాలా కాస్ట్లీ కావడంతో చాలామంది మామూలు నూనెలను ఉపయోగించి దీపారాధన చేస్తూ ఉంటారు. కాగా నెయ్యి అత్యంత పవిత్రమైనది.ఆవు పాల నుండి నెయ్యిని తయారు చేస్తారు కాబట్టి నెయ్యి స్వచ్ఛమైనదిగా పరిగణించబడుతుంది. అలాగే ఆవు నెయ్యిలో తెలియని ఒక సువాసన కూడా ఉంటుంది. ఇది కాలిన ప్రదేశంలో చాలా కాలం పాటు దాని ఉనికిని నమోదు చేస్తుందని చెబుతున్నారు. ఇలా నెయ్యి దీపం వెలిగించడం వల్ల పూజ స్థలం పై పూజా ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందట. కాగా మామూలుగా మన శరీరంలో 7 చక్రాలు ఉన్నాయని నమ్ముతారు. నెయ్యి వల్ల వాటిలో శక్తి ప్రవహిస్తుంది. ఇంట్లో నెయ్యి దీపం వెలిగిస్తే వాస్తు దోషాలు తొలగిపోతాయట.ఆవు పాలతో చేసిన నెయ్యితో దీపారాధన చేయడం వల్ల ఇంట్లోకి క్రిములు ప్రవేశించవట. అలాగే నెయ్యి వాసన మొత్తం పర్యావరణాన్ని ప్రార్థనా స్థలంగా మారుస్తుంది. పూజించని వ్యక్తులు కూడా అందులో చేరతారట. నెయ్యి దీపం పెట్టడం వల్ల మీ ఇంట, బయట పాజిటివ్ ఎనర్జీ ఉంటుందట. నెయ్యిని పంచామృత స్వరూపంగా భావిస్తారు, అందుకే దీపం వెలిగిస్తారు. చాలామంది తెలియక గేదె నెయ్యిని ఉపయోగిస్తూ ఉంటారు. కానీ గేదె నెయ్యిని పూజల్లో అసలు వినియోగించకూడదట. కేవలం ఆవుపాలతో చేసిన నెయ్యిని మాత్రమే ఉపయోగించాలని చెబుతున్నారు పండితులు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి




- తమ కాళ్లపై తాము నిలబడుతూ మరో పదిమందికి ఉపాధిచూపే స్థాయికి చేరాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన
- మహిళా సారథ్య పరిశ్రమలపై సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మేధోమథన సదస్సు

**విజయవాడ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** ఆదాయ సృష్టితో ఆర్థిక సాధికారత దిశగా నడిపించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. బుధవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సారథ్య పరిశ్రమలపై సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎక్స్‌పోను, మేధోమథన సదస్సును కలెక్టర్ డా. జి.సృజన.. డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, బ్యాంకర్లు, వ్యవసాయ, అనుబంధరంగాలు, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ), ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్‌ఎంఈ) తదితరాల ద్వారా రాయితీపై రుణాలు పొంది ప్రారంభించేందుకు అందుబాటులో ఉన్న వివిధ వ్యాపార నమూనాలను ప్రదర్శించారు. వ్యవసాయ డ్రోన్లు, బిందు సేద్యం స్ప్రింకర్లు, మినీ రైస్ మిల్, కేటరింగ్ యూనిట్, స్వీట్‌షాప్ యూనిట్ వంటి దాదాపు 100 రకాల యంత్రాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటుచేసి యూనిట్ వ్యయం, బ్యాంకుల ద్వారా లభించే రుణం మొత్తం, రాయితీ మొత్తం తదితరాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించే ఏర్పాట్లు చేశారు. మేధోమథన సదస్సు సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ పేదరికాన్ని రూపుమాపేందుకు, మహిళలను ఆర్థికసాధికారత దిశగా నడిపించి తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ పథకాలను స్వయం సహాయక సంఘ మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. సమాచారం అనేది చేరాల్సిన వ్యక్తికి సరిగా చేరకుంటే పథకాలు లేదా కార్యక్రమాలు పూర్తిస్థాయి ఫలితాలు ఇవ్వవని.. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న పథకాలు, వాటికి దరఖాస్తు చేసుకునే విధానం, యూనిట్ల ఏర్పాటు విధివిధానాలు తదితరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవకాశాలపై సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని.. ఈ దిశగా వివిధ వ్యాపార నమూనాలను కూడా ప్రదర్శించినట్లు తెలిపారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ, స్టాండప్ ఇండియా తదితరాలను ఉపయోగించుకొని ఆసక్తి ఉన్న యూనిట్‌ను ఏర్పాటుచేసి క్రమశిక్షణతో వ్యాపారం చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 10 వేల యూనిట్ల ఏర్పాటు దిశగా అడుగులేస్తున్నామని.. వీటిలో దాదాపు 5 వేల యూనిట్లు సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏర్పాటు జరిగేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. పథకాల ద్వారా బ్యాంకు రుణాలు పొందే విధానం, దరఖాస్తు విధానం, సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పన తదితరాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నామని, అదే విధంగా వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిని ఉపయోగించుకుంటూ సొంత యూనిట్ల నిర్వహణ ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతూ రాష్ట్రం, దేశాభివృద్ధిలో మహిళా శక్తి భాగస్వాములు కావాలని కలెక్టర్ సృజన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మేధోమథన సదస్సు లక్ష్యాలను డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు వివరించారు. అదే విధంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల పొదుపు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఎస్‌హెచ్‌జీల ప్రగతిని ఏపీ సెర్ప్ డీజీఎం (బ్యాంకు లింకేజీ) ఎం.కేశవ కుమార్ పీపీటీ ద్వారా వివరించారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న పథకాల వివరాలను పీపీటీ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలకు వివరించారు. పథకాలు, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా ఏ విధంగా ఎదగొచ్చనే దానిపై బ్యాంకర్లు సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే రుణాలు పొంది విజయవంతంగా వ్యాపారాలు చేస్తున్న ఇద్దరు మహిళలు తమ విజయగాథలను వినిపించారు. సమా వేశంలో స్త్రీ నిధి ఎండీ నాంచారయ్య, పీఎంఎఫ్‌ఎంఈ జెడ్‌ఎం జనార్ధన్, వ్యవసాయ అధికారి సాకా నాగమణెమ్మ, పశు సంవర్ధక అధికారి డా. కె.విద్యాసాగర్, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభానీ, నైపుణ్యాభివృద్ధి అధికారి నరేష్, కేవీఐసీ డైరెక్టర్ గ్రీప్ తదితరులతో పాటు బ్యాంకుల నుంచి యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఎస్‌బీఐ ఆర్‌ఎం (ఉత్తర) రాఘవరావు, ఎస్‌బీఐ ఆర్‌ఎం (పశ్చిమ) నవీన్‌బాబు, ఇండియన్ బ్యాంక్ జెడ్‌ఎం రాజేష్, ఎస్‌జీబీ ఆర్‌ఎం జీఎంవీ ప్రసాద్, కెనరా బ్యాంకు అధికారి కె.వినీత, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌ఎం సతీష్, బీవోబీ రీజనల్ హెడ్ చందన్ సాహు, ఆప్కాబ్ జీఎం రంగబాబు తదితరులు హాజరయ్యారు.






## వస్త్రలత ముఠాకార్మికులకు జనసేన సభ్యత్వం అందించిన బాడిత శంకర్



**విజయవాడ పశ్చిమ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్నవారికి ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం లభిస్తుందని జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ చెప్పారు. బుధవారం విజయవాడ వన్‌టౌన్ వస్త్రలతలోని ముఠా కార్మికులకు ,వర్కర్స్ అందరికీ జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించి సభ్యత్వంను అందచేసారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం లభిస్తుందని చెప్పారు. ఒకవేళ ప్రమాదవశాత్తు ఆసుపత్రి పాలైతే 50 వేల రూపాయల పాలసీ జనసేన పార్టీ నుంచి అందిస్తున్నామని తెలియజేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికోసం, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశం కృషిచేస్తున్నారని శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వస్త్రలత అధ్యక్షులు జగన్మోహన్, ఉపాధ్యక్షులు సాహితీ శ్రీనివాస్, సెక్రటరీ అనిల్ , కమిటీ సభ్యులు మద్ది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కాళికాదేవి, చంద్రబాబు ఫ్లెక్సీలతో బుద్ధావెంకన్న ఆధ్వర్యంలో ఊరేగింపు



**విజయవాడ పశ్చిమ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** స్థానిక వన్‌టౌన్‌లో కాళీకాదేవి, చంద్రబాబు ఫ్లెక్సులతో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో ఊరేగింపు జరిగింది. బుధవారం బుద్దా అప్పారావు నిలయం నుంచి దుర్గగుడి వరకు వెంకన్న పాదయాత్రగా వెళ్లి టోల్ గేట్ వద్ద ఉన్న దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతు జగన్ చేసిన అవినీతి, అక్రమాలు పై విచారణ జరిపించి శిక్షించేలా చూడాలని కోరుకున్నట్లు చెప్పారు. జగన్ కొత్త కొత్త డ్రామాలు ఆడుతున్నాడని, ఇప్పుడు అబద్దాలతో డిల్లీలో మాయ ధర్నా చేస్తున్నాడని ధ్వజమెత్తారు. పెన్షన్ విషయంలో ప్రజలను జగన్ మోసం చేశాడని,చంద్రబాబు చెప్పిన విధంగా పెన్షన్ నాలుగు వేలు చేశారన్నారు. చంద్రబాబు పాలనలో ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని చెప్పారు. తండ్రి అధికారం అడ్డం పెట్టుకుని జగన్ దోచుకున్నాడని, అలాగే ఈ ఐదేళ్లల్లో మద్యం, మైనింగ్, ఇసుక మాఫియాలతో కోట్లు దోచాడని ఆరోపించారు . ఇటీవల జరిగిన రషీద్ హత్య కూడా ఇద్దరు వైసిపి కార్యకర్త ల మధ్య గొడవ అని, రాజకీయ హత్యగా జగన్ ప్రచారం చేస్తున్నాడని అన్నారు. జగన్మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేసి జైలుకు పంపాలని అన్నారు. జగన్ అవినీతి పై రాష్ట్రపతి, ప్రధాని, సిబిఐ కి ఫిర్యాదు చేస్తున్నామని,వెంటనే విచారణ చేసి జగన్ పై చర్యలు తీసుకోవాలని వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, కొట్టేటి హనుమంతరావు, తుపాకుల రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో శ్రీగౌతమ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ నల్లాన సూర్యారావు



**విజయవాడ పశ్చిమ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీగౌతమ్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల అభినందన సభ బుధవారం స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ ఎన్ సూర్యారావు అధ్యక్షత వహించి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈనెల 21వ తేదీన చెన్నైలోని మాన్ఫర్డ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఛాలెంజర్స్ కప్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని కుంతె మరియు కటాష్ పోటీల్లో బహుమతులను కైవసం చేసుకున్న విద్యార్థులను అభినందించారు. కుంతెలో ఓ. దుర్గా శేషు ద్వితీయ బహుమతి, కటాష్ లో తృతీయ బహుమతి సాధించాడు. అలాగే పి. ఆశ్రితా రత్నశ్రీ, ఐ. యషిత, జి. కావ్య శ్రీ కుంతెలో ద్వితీయ, కటాష్ లో తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. కాగా విద్యార్థుల అభినందన సభలో స్కూల్ డైరెక్టర్ సూర్యారావు వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు జె ఎం. దాస్, ఎండి ఆసిఫ్ భాష, స్కూల్ ప్రిన్సిపల్ పి. తులసి, సునీత కుందన తదితరులతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాషువా కళానికేతన్ ఏర్పాటుకు కృషి చేస్తా : జీవీ

- మాజీ ఎమ్మెల్యే మక్కెన

– విశ్వకవి కీ.శే. గుర్రం జాషువా 53వ వర్ధంతి వేడుకలు



**వినుకొండ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** బుధవారం వినుకొండలో ఘనంగా జరిగాయి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గారి సూచనల మేరకులి మున్సిపల్ కార్యాలయం వద్ద గల గుర్రం జాషువా కాంస్య విగ్రహానికి లిమాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు మక్కెన మల్లికార్జునరావులి గారు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్పృశ్యతను కవిత్వం ద్వారా పారద్రోలిన మహాకవి గుర్రం జాషువా అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. లిఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గారు అసెంబ్లీ సమావేశాలు ఉండటం వలన వర్ధంతి వేడుకలకు హాజరు కాలేకపోయారనిలి, గుర్రం జాషువా గారి కళానికేతన్, లైబ్రరీ తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తన ద్వారా ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జాషువా గారు జన్మించిన ప్రాంతంలో మనమంతా పుట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నలబోతుల రామకోటేశ్వరరావు, పొట్లూరి సైదారావు, సిద్దయ్య, టిడిపి నాయకులు పల్లమీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, గర్నెపూడి ఈశ్వరయ్య,పూండ్ల నరసింహారావు ,గంధం కోటేశ్వరరావు,,నాగరాజు, సౌదాగర్ జానీ భాష, రాంబాబు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6లకు అద్భుత స్పందన




**విజయవాడ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, తమ ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 కోసం రికార్డ్ స్థాయిలో ముందస్తు బుకింగ్ లను అందుకున్నట్లు ప్రకటించింది. మొదటి 24 గంటల్లో, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ప్రీ-ఆర్డర్‌లు మునుపటి తరం ఫోల్డబుల్‌లతో పోలిస్తే 40 శాతం అధికంగా జరిగాయి. తద్వారా కొత్త జెడ్ సిరీస్ భారతదేశంలో అత్యంత విజయవంతమైనదిగా నిలిచింది.

## ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో-ఛైర్‌పర్సన్‌గా బన్సీధర్ బండి



**విజయవాడ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్, బన్సీధర్ బండి, 2024-25 సంవత్సరానికి గానూ అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో-ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన అసోచామ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సంయుక్త సమావేశంలో ఈ నియామకం వెల్లడించారు. తన నియామకం గురించి బండి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ కు కో-ఛైర్‌పర్సన్‌గా నియమించబడడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. తన సహచర కౌన్సిల్ సభ్యులు, పరిశ్రమ సహచరులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య



**కలిదిండి, జూలై 24,(ఆంధ్రపత్రిక) :** తెలుగు నాట గ్రంథాలయ యోద్యమకారనిగా, గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ వెంకట రమణయ్య అని కలిదిండి గ్రంథాలయ శాఖ అధికారి జె.రమేష్ బాబు అన్నారు. బుధవారం కలిదిండి గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూగ్రంథాలయాలను ఏర్పాటు చేసి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సాహితీ మిత్రులు చక్కా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రజలను విజ్ఞానవంతులను చేసి చైతన్యవంతులను చేసేందుకు గ్రంథాలకు ఉద్యమం చేపట్టారన్నారు. వెంకటరమణయ్య గ్రంథాలయాలు స్థాపించడం వల్ల గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదవటం వల్ల ఎంతో మంది యువకుల విజ్ఞానం పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. 1922లో విజయవాడలో రామమోహన గ్రంథాలయ స్థాపనకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# వెనుకబడిన ప్రకాశం జిల్లాకు

# కేంద్రం నిధులు పెంచాలి

**ఒంగోలు, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** ప్రస్తుతం జరుగుచున్న పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుచూ ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి రాజధానికి, పోలవరానికి మొదలగు అభివృద్ధి పనులకు నిధుల మంజూరుతోపాటు, ప్రకాశం జిల్లాతోపాటు తదితర జిల్లాలను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి నిధులు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి మరియు నిధుల కేటాయింపుకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. మరియు గుంటూరు, కర్నూలు మరియు నెల్లూరు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలతో ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేయడంతో అన్ని రంగాలలో ఈ జిల్లా ఇప్పటకీ బాగా వెనుకబడి అభివృద్ధి చెందలేదని, 12వ లోక్ సభ నుంచి - 26 సంవత్సరాలుగా ఈ విషయమై పోరాటం చేస్తున్నానని, ఈ జిల్లాకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి పరచవలసినదిగా అటు కేంద్రాన్ని ఇటు రాష్ట్రాన్ని నేను కోరుచున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేవలం 34 కోట్లు మంజూరు చేస్తే, అందులో 49 లక్షలు మాత్రమే ఖర్చు చేయబడిందని, ప్రస్తుతం ప్రకాశం జిల్లా జనాభ విపరీతంగా పెరిగిన దృష్ట్యా, కేంద్ర బడ్జెటులో ప్రకటించిన 50 కోట్లు నిధులు మరీ తక్కువగా వుండి ఏవిధంగాను అభివృద్ధికి సరిపోవని, కనుక నిధులు గణనీయంగా పెంచాలని ప్రణాళిక శాఖ సహాయ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్‌ని మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరినారు. దానికి మంత్రి సమాధానమిస్తూ ఆకాంక్ష జిల్లాలకు ప్రత్యేకంగా కేంద్రం ఇటువంటి నిధులు ఇవ్వదని, ఇప్పటికే ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసి వాటికి సంబంధించిన నిధులను కూడా కేటాయించటం జరుగుతుందని సమాదాన మిచ్చారు.

## డిల్లీలో వాణిధ్య శాఖా మంత్రిని అదనపు పొగాకు ఉత్పత్తిపై

# పెనాల్టీ రద్దు కోరిన మాగుంట



**ఒంగోలు, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** డిల్లీలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి కేంద్ర వాణిధ్య శాఖా మంత్రి, పీయూష్ గోయల్‌ని పార్లమెంటు భవనంలో టి.డి.పి. పార్లమెంటరీ పార్టీ నాయకులు మరియు నరసరావుపేట యం.పి.,లావు శ్రీకృష్ణదేవరాయలుతో మరియు బీ.జె.పి. రాష్ట్ర అధ్యక్షురాలు - రాజమండ్రి యం.పి., దగ్గుబాటి పురందేశ్వరితో కలసి అదనపు పొగాకుపై పెనాల్టీ రద్దు గురించి మాట్లాడారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా వాతావరణ పరిస్థితులు బాగా అనుకూలించడంతో పొగాకు పంట ఉత్పత్తి అధికంగా జరిగినదని, గతంలో కూడా కేంద్రం పోగాకుపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేసిందని, ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు రైతులు అదనంగా పండించిన పొగాకు పంటపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరినారు. దానిపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించి పెనాల్టీ రద్దు విషయమై అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని తెలియజేశారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## డా.జి.సృజన



**విజయవాడ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన పరిశీలించారు. గోడౌన్ కు వేసిన సీల్డ్ లను, ఈవీఎంల రక్షణ భద్రత కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించవలసి ఉంటుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో డిఆర్ఓ వి. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎం. దుర్గాప్రసాద్, రూరల్ తహసీల్దార్ జాహ్నవి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో జుట్టు సంరక్షణ గైడ్

## - కొబ్బరి మరియు అలోవెరా మీ జుట్టును రుతుపవనాల నష్టం నుండి ఎలా కాపాడతాయి?




**విజయవాడ, జూలై 24 (ఆంధ్రపత్రిక) :** వర్షాకాలం మండుతున్న వేడి నుండి ఒక రిఫ్రెష్ బ్రేక్ అంది స్తుంది, దీనితో చాలా మంది వర్షాకాలం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆహ్లాదకరమైన జల్లులు మరియు చల్లని గాలులు వేసవి తర్వాత స్వాగతించే ఉపశమనాన్ని అందిస్తాయి. అయినప్పటికీ, రుతుపవనాలు తేమను పెంచుతాయి మరియు వర్షపు నీటికి బహిర్గతం అవుడం వలన, ఇది మీ జుట్టును దెబ్బతీస్తుంది. గాలిలో అధిక తేమ వలన మీ జుట్టు చిట్లిపోవడం మరియు తెగిపోయే అవకాశం ఉంది. ఈ సమయంలో, వర్షం వల్ల మీ జుట్టు మరింత దెబ్బతినకుండా కాపాడుకోవడానికి రెగ్యులర్ హెయిర్ కేర్ రొటీన్ను పాటించడం చాలా ముఖ్యం. చిట్లిపోవడాన్ని నియంత్రించడానికి మరియు మీ జుట్టు యొక్క సహజ పోషణను రక్షించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో క్రమశిక్షణతో కూడిన హెయిర్ ఆయిలింగ్ ఒకటి. అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీ నిర్దిష్ట జుట్టు సమస్యల కోసం సరైన పదార్థాలు ఉన్న దాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. పారాచూట్ అడ్వాన్స్డ్ అలోవెరా ఎన్రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ప్రయోజనాలను మిళితం చేసి, చిట్లిపోవటాన్ని నియంత్రించడం అలాగే మీ జుట్టును మృదువుగా చేయడంతో పాటు, వర్షాకాలంలో అత్యంత సాధారణ జుట్టు సమస్యలను కూడా ప్రభావవంతంగా పరిష్కరిస్తుంది. అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ఈ ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగాలి (నిరాకరణ- టెక్నికల్ స్టడీ ఆధారంగా) చొచ్చుకుపోతుంది, దానితో మీ జుట్టును మృదువుగా చేస్తుంది అలాగే జుట్టు చిట్లిపోవటాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలోవెరా వర్షాకాలంలో మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందింది. ఈ రెండింటిని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క అద్భుతమైన పోషణ మరియు అలోవెరా యొక్క కండిషనింగ్ ప్రయోజనాలు మృదువైన జుట్టును పొందడానికి మీకు సహాయపడతాయి, ఫలితంగా మీ జుట్టు మృదువుగా మరియు చక్కగా ఉంటుంది. ఇది మీకు కావలసిన విధంగా, అత్యంత సులభంగా మీ జుట్టును స్టైల్ చేసుకునే అవకాశాన్ని ఇస్తుంది. మీరు వారానికి 2-3 సార్లు హెయిర్ ఆయిల్ అప్లై చేయవచ్చు. మీ తలపై మరియు మీ జుట్టు కొనల వరకు సున్నితంగా మసాజ్ చేసుకొని, 30 నిమిషాల పాటు వదిలివేయండి. ఆ తర్వాత కడిగేయవచ్చు. కాబట్టి ఈ వర్షాకాలంలో, ఈ సింపుల్ మరియు అద్భుతమైన హెయిర్ కేర్ విధానంతో మీ జుట్టుకు అవసరమైన పోషణను అందించండి.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు

# విస్తృత స్థాయిలో ప్రచారం చేయండి




**విజయవాడ, జూలై 24 (ఆంధ్రపత్రిక) :** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు యన్.జి.ఒ.లు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని ఆర్.కె. సింగ్ ఆర్. ఓ. యన్. హెచ్. ఐ. అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుంది, రోడ్డు ప్రమాదాలలో వాహనదారు లు జాగర్తలు తీసుకోగపోవటం మరణి స్తూ ఉన్నారు. దీని నివారణ కోసమే ప్రజల్లో అవగహన కల్పించడానికి యన్. జి. ఓ సంస్థలు ముందుకు రావాలి అని యన్. హెచ్. ఐ రీజినల్ ఆఫీసర్ విజయవాడ లో తమ కార్యలయంలో రోడ్డు భద్రతా గోడ పత్రికలు ఆవిష్కరణ సందర్భంగా ఉద్దేశించి ప్రశంగించారు . ఈ కార్యక్రమము లో రోడ్ సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు బేతు రామమోహన రావు యన్. జి. ఓ సభ్యులు, బంగారయ్య తది తరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర హోదా సాధన దిశగా

# ఆంధ్రప్రదేశ్

**రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యాదర్శి శశిభూషణ్ కుమార్**

**ఓడిఎఫ్, మొబైల్ అప్లికేషన్, సర్వే అంశాలపై హైబ్రీడ్ విధానంలో ఉన్నత స్థాయి సమీక్ష**

**గ్రామ స్థాయిలో మురుగు నీటి నిర్వహణకు ప్రణాళిక : గంధం చంద్రుడు**

**విభిన్న పారామితులపై సమగ్ర డేటాబేస్ కోసం సర్వే : కృష్ణ తేజ**



**విజయవాడ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** స్వచ్ఛాంధ్ర హోదా సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసి తగిన ఫలితాలను రాబట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యాదర్శి శశిభూషణ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. సచివాలయంలో బుధవారం ఓడిఎఫ్, మొబైల్ అప్లికేషన్, సర్వే తదితర అంశాలపై హైబ్రీడ్ విధానం లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల అధికారులు ఆన్ లైన్ విధా నంలో పాల్గొన్నారు. కొన్ని గ్రామాల్లో ఇంకా బహిరంగ మలవిసర్జన చేస్తున్న సందర్భాలు కనిపించటం ఆందోళన కలిగిస్తుందని, దీనికి శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని ఈ సందర్భంగా శశిభూషణ్ అధికారులను ఆదేశించారు. బహిరంగ మల విసర్జనను నివారణ ఆవశ్యకతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించటం ద్వారానే ఈ సమస్యకు ముగింపు పలుకగలమన్నారు. టాయిలెట్ టైపోలాజీ, టాయిలెట్ల అవసరం, రెట్రోఫికేషన్, గ్రే వాటర్ మేనేజ్‌మెంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, డెస్లడ్జింగ్ సేవలపై సర్వే నిర్వహించడం కోసం అభివృద్ధి చేసిన అప్లికేషన్‌ను సమర్ధ వంతంగా వినియోగించి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబింప చేయాలన్నారు. బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దక్కించుకున్న ఖ్యాతిని నిలబెట్టు కోవాలని విభిన్న పథకాల కింద దాదాపు 80 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామని, ఫలితంగా 2018లోనే రాష్ట్రం వందశాతం బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా నిలించిందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించి తడి పొడి చెత్త విభజన ఇప్పటికీ ప్రధాన సమస్యగా ఉందన్నారు. వ్యర్థాల నిర్వహణ యూనిట్లు విభిన్న కారణాలతో పనిచేయని విషయాన్ని గుర్తించామని, వాటిని తిరిగి గాడిలో పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయవలసి ఉందన్నారు. ఈ పనిలో నిమగ్నమైన వివిధ వ్యవస్థల మధ్య సమన్వయం సైతం కొరవడిందన్నారు. మరోవైపు రాష్ట్రంలో నిర్మించిన మరుగుదొడ్లలో ఎక్కువ భాగం ఒకే గుంటతో నిర్మించటం వల్ల అది వేగంగా నిండిపోయి సమస్యగా మారిందన్నారు. గ్రామ స్థాయిలో మురుగు నీటి నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయడానికి ప్రాథమిక అధ్యయనం అవసరమన్నారు. "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" హోదాను సాధించడానికి తగిన వ్యూహం, కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి విభిన్న పారామితులపై సమగ్ర డేటాబేస్ అవసరమని ఈ విషయంలో క్షేత్ర స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సంచాలకులు విఆర్ కృష్ణతేజ మైలవరపు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయితీ రాజ్, గ్రామీణ మురుగునీటి పారుదల ఇంజనీర్లు, పంచాయితీ సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయి, గృహ స్థాయి సర్వే నిర్వహించాలన్నారు. గ్రామీణ మురుగునీటి పారుదల శాఖ ఛీఫ్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా విభిన్న హోదాల అధికారులు, సిబ్బంది ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# జూలై 31న పాలిటెక్నిక్‌లలో మిగిలిఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

## సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార్



**విజయవాడ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** పాలిసెట్ తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన నేపధ్యంలో మిగిలి ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ విధానంలో భర్తీ చేయనున్నట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, అడ్మిషన్ల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో మిగిలి ఉన్న సీట్లను పాలీసెట్ అర్హత కలిగిన, అర్హత లేని అభ్యర్థులచే అయా పాలిటెక్నక్ ల స్థాయిలో భర్తీ చేస్తారన్నారు. పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు ఖాళీ సీట్ల కోసం సంబంధిత పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌లను సంప్రదించి స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులను సమర్పించాలన్నారు. అయా పాలిటెక్నిక్ లలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను శాఖలు, క్యాటగిరీల వారీగా జులై 27న నోటీస్ బోర్డులో ప్రదర్శిస్తారన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, నిర్ధేశించిన రుసుముతో జులై 31న వ్యక్తిగతంగా విద్యార్థులు సీటు ఆశిస్తున్న పాలిటెక్నిక్‌లకు హాజరు కావాలని కన్వీనర్ స్పష్టం చేసారు. పాలీసెట్ కౌన్సెలింగ్ ద్వారా ఇప్పటికే కేటాయింపు పొందిన, కోర్సులో ప్రవేశం తీసుకున్న అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు కాదన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించబోదని గణేష్ కుమార్ వివరించారు.

## లంక లితీష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీత పనులకు శ్రీకారం



**మైలవరం, జూలై 24: (ఆంధ్రపత్రిక) :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో మైలవరం పట్టణంలో సైడ్ కాలవలు, డ్రైన్లు పూడిపోయి, వర్షాకా లంలో విస్తృత వర్షాల కార ణంగా, మురుగు నీరు పోక ప్రజలు ఇబ్బంది పడు తున్న విషయం స్థానిక ప్రజల ద్వారా తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ జెసిబితో సైడ్ కాలువలలో మట్టిని తీయించి మురుగు నీటి వలన ప్రజలకు ఇబ్బంది లేకుండా సైడ్ కాలువలు బాగు చేయడం జరిగింది. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. సమస్య పై సత్వర చర్యలు తీసుకోవడం తో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ తో కలిసి ధర్నాలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి



**మైలవరం, జూలై 24: (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో ఆటవిక పాలన నడుస్తుందని ఆరోపిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో మంగళవారం జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. హత్యలు, దోపిడీలు, మానభంగాలు, దౌర్జన్యాలు, అరాచకాలే ఎజెండాగా కూటమిపాలన నడుస్తుందని దీనిపై వెంటనే చర్యలు తీసుకొని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద వైయస్సార్సీపి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సంఘీభావం తెలుపుతూ వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన నిర్వహించారు.

# ఎన్టీఆర్ చరిత్రకారుడు... జగన్ చరిత్రహీనుడు

## అసెంబ్లీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, జూలై 24, (ఆంధ్రపత్రిక) :** పేద ప్రజలకు వైద్య విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో నందమూరి తారక రామారావు విజయవాడలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి చరిత్రలో నిలిచారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అలాంటి ఉన్నతమైన ఆలోచనతో ఎన్టీఆర్ చరిత్రకారుడిగా నిలిస్తే, యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును తీసేసి చరిత్ర హీనుడుగా జగన్ చరిత్రలో నిలిచాడని అన్నారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లుపై అసెంబ్లీలో జరిగిన చర్చలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి అదే పేరు మళ్లీ పెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నందమూరి తారక రామారావు మహానుభావుడని ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను కూడా ఎమ్మెల్యేగా పనిచేయడం మహాభాగ్యంగా భావిస్తున్నానన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని, మెరుగైన ఆరోగ్య సంరక్షణ కలిగించాలని ఎన్టీఆర్ ఆలోచన చేసి అలాంటి యూనివర్శిటీని విజయవాడలో ఏర్పాటు చేశారన్నారు. విజయవాడను విద్యలవాడగా మార్చిన సిద్ధార్థ విద్యాసంస్థలకు చెందిన సుమారు 57 ఎకరాల విలువైన భూములను సైతం ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగా ఆ విద్యాసంస్థల వారు ఉచితంగా ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. అలాంటి ఎన్టీఆర్ వైద్య యూనివర్శిటీ పేరును వైఎస్.జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చి 2022వ సంవత్సరంలో వైఎస్సార్ యూనివర్శిటీగా పేరును మార్చారన్నారు. దేశంలో ఒక వైద్య విశ్వవిద్యాలయం పెట్టాలనే ఆలోచన ఎన్టీఆర్కు మాత్రమే వచ్చిందన్నారు. తర్వాతే మిగిలిన రాష్ట్రాలు వైద్య విశ్వలయాలు ప్రారంభించారన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో



ఎన్టీఆర్ వైద్య విద్యాలయం పేరుకు ముందుగా డాక్టర్ అని చేర్చి ఎన్టీఆర్ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేశారన్నారు. కాని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వైఎస్సార్ వైద్యుడు కాబట్టి ఈ యూనివర్శిటీకి వైఎస్సార్ పేరును పెడుతున్నామంటూ ఎన్టీఆర్ పేరు తొలగించడంతో జగన్ చరిత్రహీనుడుగా మారారన్నారు. ఆ సమయంలో ఎన్టీఆర్ పేరు తొలగించడం గొప్పవ్యక్తులను అవమానించడమేనని జగన్ సొంత చెల్లికూడా చెప్పినా జగన్ తీరు మార్చుకోలేదన్నారు. వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్శిటీ పేరును మార్చాలని ఎన్నడూ తెలుగుదేశం ప్రభుత్వం ఆలోచన చేయలేదన్నారు. చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఇతర పార్టీలకు చెందినవారైన ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రుల పేరులను ఎన్నో ప్రాజెక్టులకు పెట్టారన్నారు. వైఎస్సార్ పేరుతో ఉన్న వాటికి ఆ పేరును తొలగించాలనే ఆలోచన కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి రాలేదన్నారు. మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరావు, కాసు బ్రహ్మందనరెడ్డి ఇలా ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రుల పేరును ప్రాజెక్టులను చంద్రబాబు నాయుడు పెట్టి వాటిని ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్చడాన్ని వ్యతిరేఖిస్తూ ఆ సమయంలో ఎంతో మంది 70, 80 సంవత్సరాల వయస్సులో ఉన్న వారు, మేథావులు, ఎన్టీఆర్ అభిమానులు, విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, యువజన సంఘాలసభ్యులు పెద్దలు స్వచ్ఛంధంగా వచ్చి ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో వారందరిపై వైఎస్సార్సీపీ ప్రభుత్వం పోలీస్ కేసులు నమోదు చేసిందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. వారంతా ఇప్పుటికి కూడా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంగా పేరును మార్చాం కాబట్టి దానికోసం పోరాడిన వారిపై పెట్టిన కేసులను కూడా కొట్టివేసేందుకు ఆలోచనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం తన నియోజకవర్గంలో ఉందని, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంగా పేరు పెట్టినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి సత్యకుమార్ కు, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు జాతీయ రహదారి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల జులై 24 (ఆంధ్రపత్రిక) : ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మించే జాతీయ రహదారితో బాపట్ల జిల్లాకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. ఎన్ హెచ్ ఏ-167ఏ ఓడరేవు నుంచి పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలసి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్ హెచ్ ఎ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల జాతీయ రహదారి మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణ పను లను పరిశీలించారు. చీరాల ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు 47 కిలోమీటర్ల పొడ వునా నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులపై ఆయన ఆరా తీశారు. నూత నంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి ప్రణాళిక, మ్యాప్ లను పరిశీలించారు. టెండర్ దారులు 13 శాతంగా చేపట్టి న నిర్మాణాలను అడిగి తెలుసు కున్నారు. తదు పరి పర్చూరు మండలానికి చేరుకున్నారు. ప్రధాన పంట కాలువ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి, మేజర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. మత్స్య సంపద, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమ తి చేయడానికి నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి ఎంతో కీలకం గా మారనుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఓడరేవు నుంచి పిడుగు రాళ్ల వరకు నూతనంగా నిర్మించే ఎన్ హెచ్ ఏ-167ఏ జాతీయ రహదారికి రూ.667 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. చీరా ల మండలం ఓడరేవు వద్ద మొదలయ్యే జాతీయ రహదారి పర్చూరు వరకు సాగుతుందన్నారు. 35 కిలోమీటర్ల మేర బాపట్ల జిల్లాలోనే రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారి నిర్మాణం కొరకు 103 హెక్టార్ల భూమి అవసరం కానుందన్నారు. 22.30 హెక్టార్ల భూమి ప్రభుత్వానికి చెందినది కాగా, మిగిలిన 82.70 హెక్టార్లను భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. నాలుగు లైన్లతో నిర్మించే జాతీ య రహదారి 24 మీటర్ల వెడల్పు ఉంటుందని చెప్పారు. జిల్లాలో నుంచి వెళ్లే ఈ రహదారి 2025 డిసెంబర్ నెల చివరి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు మేజర్ బ్రిడ్జిలు, ఆరు అండర్ పాస్ లు ఉండేలా ప్రణాళికతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ పడరాదని ఎన్ హెచ్ ఏ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఓడరేవు నుంచి వచ్చే సముద్రంలోని మత్స్య సంపద విక్రయాలు ఇకనుంచి మరింతగా పెరుగుతాయన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలోని వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి మార్గం సుగుమం అవుతుందన్నారు.

ఆయన వెంట బాపట్ల, చీరాల ఆర్డిఓలు జి రవీందర్, జి సూర్య నారాయణరెడ్డి, ఎన్ హెచ్ ఏ ఇంజినీరింగ్ అధికారులు, రెవిన్యూ, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువాకు ఘనంగా నివాళులు అర్పించిన ఐక్యవేదిక



కొరిశపాడు జూలై 24(ఆంధ్రపత్రిక):ఆంధ్రప్రదేశ్ ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుర్రం జాషువా 53వ వర్ధంతి కార్యక్రమంను అద్దంకి మెయిన్ రోడ్ లోని ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద నిర్వహించారు జాషువా చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ గుఱ్ఱం జాషువా గొప్ప కవిమాత్రమే కాదు మంచి సంఘ సంస్కర్త అనీ తన కవితలు పద్యాలు ద్వారా సమాజంలోని కులమత అంటరానితనంతో పాటు ఇతర రుగ్మతలను కూడా పారద్రోలిన మహాకవి అని రమేష్ బాబు కొనియాడి ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమంకు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు అధ్యక్షత వహించగా కవులు సాహితీవేత్తలు వారణాసి రఘురామశర్మ, రోటరీ ట్రెజరర్ మాలాది శ్రీనివాసరావు, అన్నంనేని వెంకటరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి చెన్నూపాటిరామాంజనేయులు, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరావు, రిటైరర్డ్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు

# ఎన్డీఏ కూటమితో ఏపీ అభివృద్ధి సాధ్యం

### దేశం ఏపీ వైపు చూస్తుంది -చరిత్రత్మక నిర్మాణంగా అమరావతి- బిజెపి నాయకుడు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్



బాపట్ల జులై 24 (ఆంధ్రపత్రిక) : దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని బీజేపీ , మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .ఎన్డీఏ కూటమి ఏర్పాటు తర్వాత అధికారం చేపట్టాక మొదటి బడ్జెట్ సమావేశంలో ఏపీకి ప్రత్యేక స్థానం కల్పించారని చెప్పారు. రాజదాని నిర్మాణానికి రూ 15 వేల కోట్లు మంజూరు చేయడంతో పాటు,రాష్ట్రానికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ప్రకటించడంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల సహకారం అవుతుందన్నారు.రాష్ట్రంలో 13 జిల్లాలో,7 జిల్లాలు వెనకబడి ఉన్నాయని,వాటికి స్పెషల్ ప్యాకేజీ ప్రకటించారన్నారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాలు వెతుకుంటూ వెళుతున్నారని,అలా కాకుండా రాష్ట్రంలో పరిశ్రమలు నిర్మించి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అన్ని రంగాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తుందని చెప్పారు.తీర ప్రాంతలను అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, గతంలో ఎప్పుడూ లేని విధంగా అద్భుతమైన సాంకేతిక పాలన అందిస్తుందన్నామని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నూతన ఉత్తేజం తో పాలన చేస్తుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన పథకాలను ప్రజలకు అందించే విధంగా అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్నారు.రాష్ట్ర అభివృద్ధికి భారతీయ పార్టీ తరపున అన్ని విధాలుగా పూర్తి సహకారం ఉంటుంది.రాష్ట్ర అభివృద్ధిలో భారతీయ జనతా ముద్ర ప్రత్యేకంగా ఉంటుందని చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సమయంలో హేళన చేశారని హేళన చేసిన వ్యక్తులే నేడు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆశ్చర్యపోతున్నారు అన్నారు.

దేశంలో అన్ని నగరాలను అన్ని రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రి వర్గం అభివృద్ధి చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ విప్లవాత్మకమైన పాలన అందిస్తూ అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడు దూరంగా ఉందని ఎన్డీఏ కూటమి ఏర్పడిన 50 రోజుల పాలనలోనే ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని కొనియాడాయారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాబు నాగేంద్ర,బొడ్డు కృష్ణ చైతన్య,జిల్లా ఓ బీ సీ మొర్చ అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, నాసిన మణికుమార్,మణియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యంపై అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల



వినుకొండ,జులై 24 (ఆంధ్రపత్రిక): మద్యంపై అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల సందర్భంగా వినుకొండ ఎంఎల్ఏ జీవీ ఆంజ నేయులు మాట్లాడిన వైసిపి ప్రభుత్వ హయాంలోనాసిరకం మద్యం సేవించి వేలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

మద్యం కుంభకోణం పై లోతుగా విచారణ జరపాలి.నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయించారు.ప్రభుత్వ ఖజానాను లూటీ చేసారు.ఏ కంపెనీలకు జగన్ ప్రభుత్వం దోచి పెట్టిందో ... ఆ దోపిడీ సొమ్మును సదరు కంపెనీల నుంచి రికవరీ చేయాలి.రికవరీ చేసిన సొమ్మును ప్రజో పయోగాలకి ఖర్చు పెట్టాలి.వేల కోట్లలో జరిగినఅనధికారిక మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ జరపాలి.

# నేరాల పరిశోధనలో సీసీ కెమెరాలు పాత్ర కీలకం



బాపట్ల జులై 24 (ఆంధ్రపత్రిక) :నేరాల నియంత్రణలో, నేరాల పరిశోధనలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని జిల్లా ఎస్పి తుషార్ దూడి తెలిపారు. బుదవారం సిసి కెమెరాల ఆవశ్యకతను గురించి జిల్లా ఎస్పి వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు, నేరస్తులు నేరం చేసే విధానం అనేక విధాలుగా ఉంటున్నాయన్నారు. అందువలన నేరాలను చేదించడం పోలీస్ శాఖకు సవాలుగా మారుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఆదారంగా నేరాలను వేగవంతంగా చేదించ వచ్చు అన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్ళు, రద్దీ ప్రదేశాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు వున్న ప్రదేశాలలో నేరస్తులు నేరాలు చెయ్యడానికి బయపడతారని, మహిళలకు, వ్యాపారస్తులకి భద్రత పెరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పరిశీలించడం వలన ముందస్తుగా నేరాలు జరగకుండా నియంత్రించవచ్చని, అంతేకాకుండా నేరం జరిగిన తర్వాత నిందితుల కదలికలను గుర్తించడానికి, నిందితులు ఎవరనేది తెలుసుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాల వలన కలిగే ప్రయోజనాల గురించి, వాటి ఆవశ్యకతను గురించి ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ వుండాలన్నారు. సీసీ కెమెరాల వలని 24/7 గంటలు నిఘా ఉంటుందని, దుకాణాల వద్ద, ఇంటి పరిసరాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే పటిష్టమైన భద్రత లభిస్తుందని, ముఖ్యంగా ఒంటరిగా ఉండే మహిళలు వారి ఇంటి పరిసరాలలో, రద్దీగా ఉండే వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి ప్రజలకు సూచించారు.

# కౌలు రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలి: ఆర్డివో



అద్దంకి/తాళ్లూరు జులై 24(ఆంధ్రపత్రిక): కౌలు రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలని రెవెన్యూ డివిజన్ అధికారి జివి సుబ్బారెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి యజమానులు నష్టపోకుండా పంట సాగుదారుల చట్టం -2019ద్వారా చట్టంలో సవరణ చేసినందున కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు పొందేల భూమి యజమానులు సహకరించాలని,ప్రతి రెవిన్యూ గ్రామంలో గ్రామసభలు జరుగుతున్నందున ప్రతి కౌలు రైతు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని ఒంగోలు రెవిన్యూ డివిజన్ అధికారి జీవీ సుబ్బారెడ్డి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రామాల ప్రచార ఉద్యమం భాగంలోగా వారు రైతులను కోరినారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పంట సాగు ధ్రువీకరణ పొందిన ప్రతి కౌలు రైతుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెవిన్యూ గ్రామంలో ఖరీఫ్, రబీ సీజన్లో వేసే పంటల పైన రుణాలు ఇప్పించుటకు కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.

కౌలు రైతుకు తను వేసిన పంటపైనే హక్కు ఉంటుంది కానీ, భూమిపైన కానందున ఈ విషయం గుర్తురికి భూ యజమానులు కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రం పొందుటకు సహకరించాలని ఆయన తెలియజేశారు. తదుపరి మండలంలోనీ కొర్రపాటివారిపాలెం తాళ్లూరు విటలాపురం లక్కవరం, తూర్పు గంగవరం, దారం వారిపాలెం, నాగంబోట్ల వారి పాలెం గ్రామాలలో కౌలు రైతులకు,భూ యజమానులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం, గ్రామ వ్యవసాయ సహాయకులు ఏరియా కోఆర్డినేటర్ వెంకట్రావు,గ్రామ స్థాయిలోని కౌలు రైతులు, రైతులు పాల్గొన్నారు.

# రథం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



బాపట్ల జులై 24 (ఆంధ్రపత్రిక) : బాపట్ల భావదేవుని ఆలయ రథం పనులను త్వరితగతిన పూర్తి చేసి స్వామి వారి దేవస్థానం వద్ద అందుబాటులో ఉంచాలని రథం పనుల నిర్మాణ కాంట్రాక్టర్ ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు.పట్టణంలోని తూర్పు సత్రంలో స్థలం లో నిర్మాణం జరుగుతున్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వారి రథం పనులను బుధ వారం ఆయన బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ కోటి రూపాయల వ్యాయంతో భావదేవుని రథం నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా రూ 85 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని,మరో 15 లక్షల తాను స్వామి వారి రథం నిర్మాణం కు విరాళంగా అందజేసినట్లు పేర్కొన్నారు.ఇప్పటికే చాలా వరుకు పనులు అయ్యాయని,త్వరలోనే పనులు పూర్తి చేసుకొని వేదమంత్రాలతో అర్చకుల ద్వారాప్రత్యేక పూజలు రథం పూజలు అందుకుంటుందని తెలిపారు. వచ్చే భావనారాయణ స్వామి రథోత్సవానికి స్వామి వారు నూతన రథంపై భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,బాబు నాగేంద్ర, కోట్ర రామకృష్ణ, మోహన్ గౌడ్,బొడ్డు కృష్ణ చైతన్య,నాసిన మణికుమార్,కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జె.యమ్.క్రియేషన్స్ లఘు చిత్రానికి తృతీయ బహుమతి



బాపట్ల జులై 24 (ఆంధ్రపత్రిక) :కళాప్రపూర్ణ దాశరథి శతజయంతి సందర్భంగా దాశరథి ఫిల్మ్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ పోటీల్లో బాపట్లకు చెందిన జె.యమ్.క్రియేషన్స్ "విముక్తి" లఘుచిత్రం తృతీయ బహుమతి గెలుపొందిందని డైరెక్టర్ వి.యస్.యస్.ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో రూ.10,000, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని డైరెక్టర్ మరియు చిత్ర సభ్యులు అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. ఆధునిక పోకడలని దృష్టిలో పెట్టుకుని చిత్రీకరించిన "విముక్తి" షార్ట్ ఫిల్మ్ నేటి సమాజాన్ని చైతన్య పరిచే విధంగా ఉందని ముఖ్య అతిథి ప్రముఖ కవి నందిని సిధారెడ్డి అన్నారు. ఈ చిత్రానికి సంగీతం ఆక్సి, కెమెరా సురేష్, అజయ్, ఎడిటింగ్ కె. సతీష్, నటీనటులు యమ్.యల్.వి.ప్రసాద్, రావు రంగారావు, శివశంకర్, రామాంజి, ఇమ్మడిశెట్టి సురేష్, నాగతేజ, బ్రహ్మేశ్వరి, సుబ్బులమ్మ, రాజి, పల్లవి. ఈ సందర్భంగా బాపట్ల పుర ప్రముఖులు తదితరులు చిత్ర సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# వెలగపూడి సేవలు అమూల్యం



బాపట్ల జులై 24 (ఆంధ్రపత్రిక) : బాపట్ల పట్టణం మొట్టమొదటి మున్సిపల్ చైర్ పర్సన్ వెలగపూడి సుబ్బారావు137 వ జయంతి కార్యక్రమం బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో చంద్రకళా పార్కులో ఘనంగా జరిగింది.మున్సిపల్ కమిషనర్ వి నిర్మల కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.వెలగపూడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బాపట్ల కు పట్టణ శోభ కల్పించిన వారిలో అగ్రగణ్యులు వెలగపూడి సుబ్బారావు అని చెప్పారు. పట్టణ ప్రధమ మున్సిపల్ చైర్మన్ గా ఆయన బాపట్ల కు విశేష సేవలందించారు. విద్యుత్ దీపాలు, రోడ్లు వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు ఆయన ఇతోధికంగా కృషి చేశారని. నీతి, నిజా యితీ,దాతృత్వాలకు ఆయన మారుపేరు అని పట్టణంలో బాలికల విద్యాలయం, అర్బన్ బ్యాంక్, రోటరీ క్లబ్ వంటి పలు సంస్థల స్థాపనకు ఆయన మూలపురుషుడుఅని చెప్పారు. న్యాయవాదిగా ఆయన నిబద్ధత, సేవా దృక్పథం అనన్య సామాన్యమైనవి. అటువంటి వారి నుండి నేటితరం స్ఫూర్తి పొందాల్సి ఉంది అని.పట్టణం నడిబొడ్డున అరెకరం స్థలం బాలికల పాఠశాలకు దానం చేసిన ఆయన త్యాగం మరపురానిది అని తెలిపారు. సుబ్బారావు విగ్రహాన్ని సముచిత స్థానం లో నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ వెలగపూడి సుబ్బారావు బాపట్ల చరిత్ర తెలుపుతూ చంద్ర కళా పార్కుల్లో 'జయ స్థూపాన్ని' నెలకొల్పరని చెప్పారు. దానిని ఫోరం పునరుద్ధరించిందని వివరించారు. కార్యక్రమంలో ఏవీవీ ఉన్నత పాఠశాల హ్ చ్ మ్ వై.సత్యవతి, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర రావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చేజెర్ల సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహం వేడుకలలో పాల్గొన్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులు



వినుకొండ,జులై 24 (ఆంధ్రపత్రిక): పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం మాలపాడు గ్రామంలోని ఏనుబర్ల వారి వివాహ మహోత్సవానికి తెలుగుదేశం పార్టీ బొల్లాపల్లి మండలం ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.ఈ మహోత్సవానికి పాల్గొన్నవారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు,నూజెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టెంపూడి బర్న, వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు ఏనుబర్ల ప్రభు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు మన్నెం బుడ్డయ్య, బొల్లాపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి పెద్దిటి ఇస్సాకు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏనుభర్ల సంగీతరావు, ధూపాటి బాబు, శిఖరామయ్య, సికా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్ ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువాకు ఘన నివాళి



గుంటూరు , జులై 24( ఆంధ్రపత్రిక ) :సాహితీ వనంలో పూసిన చైతన్య సుమం మూఢనమ్మకాలపై తన కవి త్వం తో తిరుగుబాటు బాగుట ఎగురవేసిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ అన్నారు. బుధ వారం గుర్రం జాషువా 53వ వర్ధంతిని పురస్క రించుకొని మేడ్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్ర పటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవపాల్ మాట్లాడుతూ ఆధునిక కవులలో ప్రముఖ స్థానం పొందిన గుర్రం జాషువా తెలుగు కవిత్వం జాషువాకు ముందు జాషువా తర్వాత అనే స్థాయిలో ప్రభావితం చేయడమే కాకుండా ఊహాలోక జగత్తులో విహరించే కవిత కన్యకను వాస్తవికతలో నడిపించిన మహోన్నత కవి జాషువా అని కొనియాడారు. తన కవిత్వం ద్వారా సమాజంలో మూఢనమ్మకాలపై అలుపెరగని పోరాటం చేసి కవిత్వం ద్వారా ప్రజలను చైతన్యపరిచి మూఢనమ్మకాలను పారదోలిన వ్యక్తి గుర్రం జాషువా అని అన్నారు. గతంలో గుర్రం జాషువా కళపీఠము జాషువా స్మారక స్థూపం కార్యక్రమాలను తిరిగి ప్రారంభింప చేసి వాటిని పూర్తి చేయవలసిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నూరు శామ్యూల్ జాబ్, కొల్లిపర ఆనందరావు, 5 వ వార్డ్ టిడిపి అధ్యక్షులు చిలకా వెంకటేశ్వరరావు, నంబూరి భాస్కరరావు, శివ, షేక్ వహీద్, ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడండి ప్రాణాన్ని కాపాడండి



బాపట్ల జులై 24 (ఆంధ్రపత్రిక) : చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక సోపిరాల రైల్వే గేటు కూడలి వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్మెట్ వాడకం పై అవగాహన తో పాటుగా, మారిన నూతన చట్టాల కనుగుణంగా హెల్మెట్ లేని వాహన దారులకు భారీగా జరిమానాలు విధించబోతున్నా రని,డ్రింక్, డ్రైవింగు, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, రెక్లెస్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయుట తదితర అంశాల గురించి వాటికి విధించబోయే జరిమానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.విఠల్ రెడ్డి న్యాయవాది చీరాల బార్ అసోసియేషన్ సోషల్ వర్కర్ అండ్ పి యల్ వి, యస్.డి మతీన్ ,చిన్నగంజాం పి.యల్.వి మార్కాపురం వెంకట రామారావు , చిన్నగంజాం పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వి. శ్రీనివాసరావు , కానిస్టేబుల్ నాగేశ్వరరావు ,ప్రజలు పాల్గొన్నారు .

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## చంద్రబాబు అంటే అభివృద్ధి జగన్ అంటే అరాచకం:తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్



**గుంటూరు , జూలై 24( ఆంధ్రపత్రిక ):** గుంటూరు తూర్పు నియోజకవర్గం స్థానిక మార్కెట్ సెంటర్ హిందూ కాలేజీ కూడలి నందు విద్యార్థులతో కలసి పార్లమెంట్లో కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి పదిహేను వేల కోట్ల రూపాయలు మంజూరు చేసినందున ధన్యవాదాలు తెలిపుతూ ప్రదర్శన ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థులతో కలసి తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు మొహమ్మద్ నసీర్ అహ్మద్ పాల్గొన్నారు. రాష్ట్రానికి భవిష్యత్తుగా ఉన్నటువంటి అమరావతికి కొత్తగా సూర్యోదయం అనిపిస్తుందన్న ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఇప్పుడు మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి సారధ్యంలో, మన అమరావతి రాజధాని నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో అమరావతి రాజధాని కి 15000 కోట్ల రూపాయలు మంజూరుచేయడం అమరావతిలో రాజధాని నిర్మాణానికి దోహద పడుతుందని తద్వారా హైకోర్టు, శాసనసభ, ఇంకా అనేక మైనటువంటి సముదాయాలు ఇక్కడ ఏర్పడుచుడం ద్వారా విద్యార్థులకు యువతకు ఉద్యోగాల కల్పన లో మంచి భవిష్యత్తు ఉంటుందని,కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధికి సూచిక అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రాయలసీమ, ప్రకా శం, ఉత్తరాంధ్రలో, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కేంద్ర బడ్జెట్లో కేటాయించడం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తయ్యేలా హామీ ఇవ్వడం, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ నోడ్ లకు ప్రత్యేక సహాయం, తూర్పు రాష్ట్రమైన ఏపీకి పూర్వోదయ పథకం కేంద్రం ప్రత్యేక ప్రాజెక్టు అందించడం కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ పై ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యమని ఇందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం పట్ల ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అమరాజీవులు పొట్టి శ్రీరాములుకి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. తదుపరి విద్యార్థులకు మిట్టయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిరాల మేని,బిజెపి నాయకులు వనమా నరేంద్ర, డాక్టర్ శనక్కాయలు ఉమాశంకర్, జనసేన నాయకులు ఆనంద్ సాగర్, కార్పొరేటర్లు యల్లవుల అశోక్ పోతురాజు సమత, మోహిద్దీన్ చిష్టి, వేముల శ్రీను, గొల్ల ప్రభాకర్ మహంకాళి నరసింహారావు, వాణి,బలరాం, కొనకాల సత్యం, రహం తునిస్సా మొవ్వ శైలజ, వజ్జా లక్ష్మీ, హసీనా వివిధ అనుబంధ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు, వార్డు ప్రెసిడెంట్లు, తెలుగుదేశం పార్టీ,జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దిల్లీలో జగన్ రెడ్డి దొంగ డ్రామాలు అట్టర్ ఫ్లాప్

## మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, జూలై 24 (ఆంధ్రపత్రిక):** ప్రజల దృష్టిని మళ్లించడానికి దేశ రాజధాని దిల్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడిన డ్రామాలు, చేసిన దొంగ ధర్నా అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇన్నాళ్లు చేసిన చేసిన హత్యలు, దారుణాల రక్తపు మరకల్ని అంత త్వరగా తుడిచేసుకోవడం కూడా సాధ్యం కాదని ఈ పరిణామాలు అతడికి అర్థం అయ్యేలా చేశాయని, జగన్ రెడ్డి దిల్లీ ధర్నాను కనీసం పట్టించుకున్న వారు ఎవరు లేరని చురకలు వేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఏదో జరిగిపోతోందంటూ దిల్లీలో జగన్ బుధవారం చేసిన ధర్నాపై ఒక ప్రత్యేక పత్రికా ప్రకటనను విడుదల చేశారు ప్రత్తిపాటి. తన అయిదేళ్ల రాక్షస పాలనలో ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుకున్న వ్యక్తి ప్రభుత్వం మారిన నెల వ్యవధిలోనే ఇలా పెడ బొబ్బలు పెడుతుండడం, ఢిల్లీలో ధర్నాలకు దిగడం అంతా నాటకంగానే కనిపిస్తోందని తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు మొన్నటి ఎన్నికల్లో ఓటమి వరకు ఎంతమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఉసురు పోసుకున్నారో మరిచిపోయారా అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు ప్రత్తిపాటి. డా.సుధాకర్ నుంచి అమర్నాథ్ గౌడ్ వరకు వందల ప్రాణాలు తీసిన నీచ చరిత్ర దాచిపెట్టి దొంగధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే రోజులు పోయాయని గుర్తుంచుకోవాలన్నారు. అసెంబ్లీకి రావడానికి ముఖం చెల్లకపోతే, శ్వేతపత్రాల రూపంలో బయటపడుతున్న అయిదేళ్ల అక్రమాలపై సమాధానం చెప్పలేకపోతే ఆ మాటే నేరుగా ఒప్పుకోవచ్చుగా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. అలానే, శవరాజకీయాలే ఊపిరిగా పార్టీని నడిపే జగన్‌కు శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతికహక్కే లేదన్నారు. ఒక్క ఛాన్స్ అన్న మాటను నమ్మి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుని కన్ను మిన్ను కానకుండా ప్రవర్తించారని, దానికి విసుగు చెందే అదే ప్రజలు కనీసం ప్రతిపక్షనేత స్థానం కూడా ఇవ్వకుండా తిరస్కరించినా బుద్ధి మారకుంటే ఎలా అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. అతడి అబద్ధాలను, తప్పుడు ప్రచారాలను రాష్ట్రంలో ప్రజలు నమ్మడం మానేశారు ముఖం మీదే చీకొడుతున్నారు కాబట్టే జగన్ తన డ్రామాలను దిల్లీకి మార్చారని ఆయన మండిపడ్డారు.ఇంటిల్లిపాది ని చంపి జడ్జి ముందు తల్లీతండ్రి లేని అనాథయ్య కనికరించండని ఏడ్చేరకం జగన్ రెడ్డి అని, ఇకపై అతడు ఇలాంటి ఎన్ని డ్రామాలు వేసినా, ఎన్ని ధర్నాలు దిగినా ఎవరూ నమ్మే పరిస్థితే లేదన్నారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసి, ఇంతగా విశ్వసనీయత పోగొట్టుకు న్న ఏకైక వ్యక్తి బహుశా జగన్ ఒక్కడే అయి ఉంటాడు అని ప్రత్తిపాటి అన్నారు.

# వికశిత భారత్ వికశిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులు హర్షణీయం

## బిజెపి, జనసేన, టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ కి కృతజ్ఞత తెలుపుతూ ర్యాలీ.



**గుంటూరు : జులై 24 ( ఆంధ్రపత్రిక )** బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి 15000 వేల కోట్ల రూపాయలు కేటాయించిన సందర్భంగా బుధవారం శంకర్ విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్ వరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలియజేస్తు నిర్వహించిన ర్యాలీ లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ ర్యాలీలో టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సంధ్బంగా వనమా నరేంద్ర కుమార్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న బిజెపి పోలవరానికి కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద పీట వేశారు అని మొదటి కేంద్ర బడ్జెట్ లోనే 15000 కోట్లు కేటాయించడం హర్షణీయం అన్నారు. దేశ అభివృద్ధి అయినా, రాష్ట్ర అభివృద్ధి అయినా బీజేపీ తోనే సాధ్యం అని కేంద్ర నిధులు విషయం లో కూటమి ఏర్పదిన అతి కొన్ని రోజుల్లోనే విజయం సాధించింది అనడానికి ఇది ఒక ఉదాహరణ అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించడం వలన ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధాని కల సహకారం అవుతుంది అని ఏ రాష్ట్రానికి ఇవ్వని రీతిలో నిధులు కేటాయించడం డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా సాధ్యమైంది భవిష్యత్తులో అమరావతికి ఇంకా నిధులు కేటాయించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సానుకూల దృక్పథం చూపారు. ఎన్.డి.ఎ డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. యువతకు బడ్జెట్ లో పెద్ద పీట వేశారు. మహిళలకు ప్రధానమంత్రి ప్రాధాన్యత ఇచ్చారు. దేశ సర్వతో ముఖాభివృద్ధికి ఈ బడ్జెట్ సంకేతం అని అన్నారు. తెలుగుదేశం నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ నిధులు కొరత ఉన్న రాష్ట్రం లో బీజేపీ 15000 కోట్ల రూపాయలు కేటాయించడం అభినందనీయం అని పోలవరం బాధ్యత పూర్తిగా కేంద్రం తీసుకోవడం గొప్ప చారిత్రక నిర్ణయం అన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇక అడ్డు కట్ట లేదు అనేది స్పష్టం అవుతుంది అని కూటమి ప్రభుత్వంలో నరేంద్రమోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏపీ అభివృద్ధి చెందుతుంది తెలుగుదేశం పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వేంకటేశ్వర రావు మాట్లాడుతూ పార్టీ ప్రారంభించినప్పుడు మొదటిలో ఏదయితే చెప్పారో అదే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చాలా కష్టపడ్డారు కూటమి ఏర్పాటు కి పవన్ కళ్యాణ్ చాలా ఇబ్బందులు పడ్డారు. పవన్ కళ్యాణ్ కన్న కలలు సాకారం అయ్యాయి అడుగంటిన అమరావతి కి కూటమి ప్రభుత్వం ఊపిరి పోసింది రాష్ట్రం లో వెనుకబడిన 8 జిల్లాలకు కేంద్రం మొదటి బడ్జెట్ లోనే నిధులు కేటాయించడం ఇది చాలా పెద్ద విజయం అన్నారు. పోలవరం బాధ్యత పూర్తిగా కేంద్రం తీసుకోవటం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపీ శ్రీనివాస్ రొంగల గొప్ప ప్రజారంజక బడ్జెట్ గా కేంద్ర బడ్జెట్ 2024 వుంది. ఈ బడ్జెట్ అమృత్ కాల్ బడ్జెట్, భారత వారసత్వ సంపద కాపాడుతూ వికసిత భారత్ – వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంను నెరవేర్చే డబుల్ ఇంజిన్ సర్కార్ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున నరేంద్రమోదీ గారికి ధన్యవాదములు తెలుపుతున్నాము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు భవిష్యత్ పై భరోసా కలిపించారు. కేంద్ర బడ్జెట్–2024లో ఆంధ్రప్రదేశ్‌కు కీలక సాయం ప్రకటించారు. వికశిత భారత్ వికశిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా ఈ కేంద్ర బడ్జెట్ వుంది. అన్ని రాష్ట్రాలలో గొప్ప అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ పేద మధ్య తరగతుల వారి జీవన ప్రమానాలు మెరుగు అయ్యే విధంగా ఈ బడ్జెట్ రూపొందించడం అయ్యింది. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరపున ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీకి ఎన్డిఏ ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలుపుతుంది.జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ పాటిబండ్ల రామకృష్ణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, శనక్కాయల అరుణ, పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాసరావు, జనసేన రాష్ట్ర నాయకురాలు పాకనాటి రమాదేవి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, వైవి సుబ్బారావు, మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆవుల నాగేంద్ర యాదవ్, నవనీత్ కృష్ణా రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పాండురంగ విట్టల్, జగ్గారపు శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా పదాధికారులు పద్మనాభం, రాము, శివయ్య, లక్ష్మి, మరియు బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివిఐటిలో ఆహ్లాదం, క్రమశిక్షణతో కూడిన అత్యుత్తమ విద్య బోధన



**గుంటూరు , జులై 24( ఆంధ్రపత్రిక ):** అత్యంత ఆహ్లాదకర సందర్భాల సమతుల్యతతో క్రమశిక్షణతో కూడిన సంపూర్ణ విద్యను వివి ఐటి కళాశాల అందిస్తు ందని చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. డిప్లొమా విద్యను అభ్యసించి వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నందు ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం తరగ తులకు ప్రవేశం పొందిన లాటరల్ ఎంట్రీ విద్యార్థుల తరగతులు ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపల్ డా. వై. మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్ల డుతూ కళాశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థు లకు స్వాగతం పలి కారు. కళాశాల అభివృద్ధిలో విద్యార్థుల భాగస్వా మ్యం కీలకమని, విద్యార్థుల సమిష్టి కృషితో కార్యక్రమాలు నిర్వహిస్త రని తెలిపారు. నూతనంగా వివిఐటిలో ప్రవేశించిన విద్యార్థులు పూర్వవిద్యార్థుల కన్నా మరింత మెరుగుగా రాణించాలని కోరారు.

ప్రిన్సిపాల్ డా. వై. మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని సీమన్స్ ఎక్సెలెన్స్, గూగుల్ కోడ్ లాబ్ వంటి మౌలిక వసతులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవటం వలన విద్యార్థులు ఉపాధి కల్పనకు అవస రమగు మెరుగైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణా పద్ధతులు అవలంభించేందుకు, విలువలను పెంపొందించేందుకు వివిఐటి దోహదపడుతుందని అన్నారు. అడ్మిషన్స్ డైరెక్టర్ డా? ఉదయ్ కుమార్ మాట్లడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని అందుకునేలా వారి దృష్టి ఇతర అంశాలపై మరలకుండా క్రమశిక్షణ సహకరిస్తుందనీ, మెరుగైన ఉపాధి, అధునాతన సాంకేతి కతను వివిఐటి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో అకడ మిక్ డీన్ డా కె.గిరిబాబు. అడ్మిన్ డీన్ డా ఎన్. కుమారస్వామి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు కాదని సిల్లీ నాయకులకు పదవులు ఇవ్వటం అవమానకరం

## వైసిపి పార్టీకి మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రాజీనామా.



**గుంటూరు , జులై 24( ఆంధ్రపత్రిక ) :**గుంటూరు జిల్లాలో వైసీపీకీ భారీ షాక్ తగిలింది వైసీపీలో ఇక ఏమాత్రం ఇమడలేనని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పార్టీకి రాజీనామా చేశారు. పార్టీలో అడుగడుగునా అవమానాలు జరిగిన భరించామని చివరికి పొన్నూరు సీటు విషయంలో కూడా నా అభిప్రాయం తీసుకోకుండా రాజకీయాలు చేసే గుంటూరు పార్టీ నేత మాటలు నమ్మి సీటు మార్చారని ఆక్షేపించారు. అయినా తాను కష్టపడి పార్టీ కోసం నిబద్ధత పనిచేశానని కానీ పార్టీ కోసం పనిచేసే వారిని కాకుండా పదవుల కోసం పనిచేసే వారికి మాత్రమే వైసీపీ పార్టీలో గౌరవిస్తు పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లకు శాసన మండలిలో పార్టీ ప్రతిపక్ష నాయకుడు హోదా రాకుండా అడ్డుపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీ ఓటమికీ గ్రూప్ రాజకీయాలకు ఆజ్యం పోసిన నేతకు మాత్రం పార్టీలో ప్రమోషన్ల మీద ప్రమోషన్ల జగన్ ఇస్తున్నారని ఆరోపించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారిని కాదని పక్క పార్టీలతో అంటగడుతూ పక్క పార్టీలకు తోడ్పాటు అందించే ముసుగు రాజకీయ నాయకులకు వైసీపీ పార్టీ ప్రాధాన్యత ఇవ్వటం బాధాకర సంఘటనని ఇటువంటి నిర్ణయాలు తనను కలిచివేసింది అని అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఆధ్వర్యంలో గుంటూరు పొన్నూరు రోడ్ లోని, కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమా వేశం జరిగింది. ఈసమావేశానికి గుంటూరు పార్లమెంట్ పరిధిలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిలారి రోశయ్య మాట్లాడుతూ చంద్రగిరి ఏసురత్నం, విడదల రజిని,నా ఓటమికి లేళ్ళ అప్పిరెడ్డే కారణమని నిప్పులు చెరిగారు. అదే విధంగా పార్టీ అధినేత జగన్ పైన విమర్శలు గుప్పించారు. చెప్పుడు మాటలు వినే జగన్ ఇక మారరని తేల్చి చెప్పారు.ఇక తన రాజకీయ భవిష్యత్తు అభిమానులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రోశయ్య తీసుకొన్న నిర్ణయంతో పొన్నూరు నియోజకవర్గంలో వైసీపీ సర్పంచ్ లు జడ్పిటిసి, ఎంపీటీసీ లు వివిధ హోదాల్లో పని చేస్తున్న నేతలు ఆయన వెంట నడిచేందుకు సిద్ధమైయ్యారు. దీంతో పొన్నూరు నియోజకవర్గంలో వైసీపీ పూర్తిగా కనుమరుగుకానుంది. త్వరలోనే తన అభిమానులు శ్రేయోభిలాషులతో చర్చించి తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలియజేశారు.

# అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కుల సాధనకై కృషి

## ఆంధ్రప్రదేశ్ మాల సంఘాల జేఏసీ చైర్మన్‌గా గోళ్ళ అరుణ్ కుమార్.: గోళ్ళ అరుణ్ కుమార్



**గుంటూరు : జులై 24( ఆంధ్రపత్రిక ):** గుంటూరు జిల్లా స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల మాల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్ పాల్ అధ్యక్షతన నిర్వహించగా సమావేశ0లో ఏపీ మాల సంఘాల జేఏసీ చైర్మన్గా గోళ్ళ అరుణ్ కుమార్ ని ఎన్నుకున్నట్లు రెండు రాష్ట్రాల మాల సంఘాల అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులకై పోరాడుతామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నిక అనంతరం కొన్ని డిమాండ్లను ప్రతిపాదించిన వారు తెలంగాణ మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఆగస్టు 9న హలోమాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా రానున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లు కట్టకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో మాదిగ సామాజిక వర్గం ఎక్కువ ఉన్నప్పటికీ మాల సామాజిక వర్గానికి అక్కడ అధికార పార్టీ ఉప ముఖ్యమంత్రిని ఇస్తే ఆంధ్రప్రదేశ్లో మాల సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో మాల మాదిగలు రెండు కళ్ళు అని చెప్పిన చంద్రబాబు నేడు మాలలకు మంత్రి వర్గంలో తీరని అన్యాయం చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాల అధికారులు ఏ డిపార్ట్మెంట్ లో ఉన్న వారికి సరైన ప్రాధాన్యత లేని పదవులు కేటాయించడం మాల సంఘాల జేఏసీ వ్యతిరేకించింది అని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో నామినేటెడ్ పదవులలో మాలలకు ప్రాధాన్యతనిస్తూ సమస్యాత్మక ప్రాంతాలలో మాలలపై జరిగే దాడులను అరికట్టాలని కోరారు. దేశంలో పెరిగిన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుండి 22% పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాలి అని కోరారు. ఈ సమావేశంలో జై భీమ్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు లు బందెల యాదలక్ష్మి, గాజుల పున్నమ్మ, ఎం నరసప్ప, శాస్త్రి లక్ష్మయ్య,ఏనికపాటి విజయ్, గొల్ల కిరణ్, విప్పర్ల విజయభాస్కర్, మేడిది బాబురావు, సిమ్ రింగుల వెంకటరత్నం జై భీమ్ పీపుల్స్ జేఏసీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు,శీలం రోజన్ బాబు, తాళ్లపల్లి విజయ్, దారా హేమ ప్రసాద్, కుసుమ కుమారి, పిల్లి మేరీ, పిట్టా సునీత, సుజాత, ముడిసి జోకా ప్రతాప్, గోదా బాల, చింతపల్లి బాలకృష్ణ కొర్లపూడి చిరంజీవి, నాగాటి జోసెఫ్ మౌర్య అనిల్, వంశీకృష్ణ నాని, తురకా వెంకట్, కోండ్రు విజయ్, ఏ కుల రాజశేఖర్, బాబురావు, జొన్నలగడ్డ వెంకట్రావు సేవా సామేలు, గోదా స్టీవెన్సన్, వివిధ జిల్లాల మరియు నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా తొలి "జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు







**గుంటూరు : జులై 24( ఆంధ్రపత్రిక ):** ప్రపంచ దేశాల్లో భారత్ ను శక్తివంత దేశంగా నిలపడమే లక్ష్యంగా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని షార్ శ్రీహరికోట, సైంటిస్ట్ డైరెక్టర్ ఏ.రాజరాజన్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ , జె.సి. ఇంజనీరింగ్ కళాశాల లో భారత ప్రభుత్వం ఇస్రో, శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నేతృత్వంతో ఆర్.వి.ఆర్ ,జె.సి. ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో నిర్వహిస్తున్న తొలి "జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న "స్పేస్ ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఏ.రాజరాజన్ మాట్లాడుతూ చంద్రయాన్ –3 సంక్లిష్టమైన ఓ ప్రయోగాన్ని భారత్ సుసాధ్యం చేసి చూపించిందని, ఇది భవిష్యత్తులో చేసే ప్రయోగాలకు స్ఫూర్తి దాయకమని, గగన్ యాన్, చంద్రయాన్– 4అంతరిక్ష ప్రయోగ విజయమే తమ ముందున్న లక్ష్యమని, అంతరిక్ష పరిశోధనా ప్రయోగాల్లో ప్రపంచ దేశాల్లో భారత్ 4 వ స్థానం లో నిలవడం గర్వకారణమని, 2030 సంవత్సరానికి భారతీయ అంతరిక్ష కేంద్రం నిర్మాణ దిశగా ఇస్రో అడుగులు ముందుకు వేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనల తో నూతన శాటిలైట్స్ తయారు చేసే స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో విజయవంతంగా సురక్షితంగా చంద్రుడి పై కాలుమోపే దిశగా పరిశోధనల ద్వారా ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న షార్ డిప్యూటీ డైరెక్టర్ టి.ఎస్.రఘురాం మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయా లని, స్పేస్ టెక్నాలజీని వృద్ధి చేసుకుంటూ విశ్వంలోని ఖనిజ సంపదను వెతికి తీసే పరిశోధనలు జరుగుతున్నాయని ఆర్.వి.ఆర్ , జె.సి. ఇంజనీరింగ్ కళాశాల ప్రయోగాత్మక పరిశోధనలకు అనువుగా అన్ని వసతి సౌకర్యాలు ఉన్నాయని, తొలి "జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు" కళాశాలలో జరుపుకోవడం గొప్ప అవకాశమని, సమస్త జీవి మనుగడకు స్వచ్ఛమైన గాలి, నీరు మూలాధారమని, వినూత్న ఆలోచనలతో విద్యార్థులు విజయవంత పరిశోధనలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాలలోని ఐ ఓ టి విభాగ విద్యార్థులు నూతనంగా తయారుచేసిన Esp32 కెమెరా బేస్డ్ రోవర్, హోమ్ ఆటోమేషన్ ఉసింగ్ ESP8266 మైక్రో కంట్రోలర్, GPS ట్రాకర్ విత్ SOS ఫీచర్ ఉసింగ్ Sim800l ttgo మోడెల్, ఆర్డినో బేస్డ్ స్టాటిక్ మోడల్ అండ్ నేమ్ డిస్ప్లే, స్మార్ట్ కార్ పచ్కింగ్ ఉసింగ్ blynk క్లౌడ్ అప్లికేషన్, GPS బేస్డ్ డ్రోన్, పర్సనల్ అసిస్టెంట్ విత్ విసువల్ ఎఫెక్ట్స్ (Google assist) using esp32, ఆర్డినో యు.యన్.ఓ విధ రకాల ప్రొటోటైప్ మోడల్స్ ను ఏ.రాజరాజన్, ఎస్.రఘురాం పరిశీలించి వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకొని వాటిని రూపొందించిన విద్యార్థులను వారు అభినందించారు. స్పేస్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న 4,200 వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు భారత దేశం ద్వారా విజయవంత గా జరిపిన అంతరిక్ష ప్రయో గాల రాకెట్ నమూ నాలను, ల్యాండ్ ప్యాడ్ల ను పరిశీలించి వాటి పనితీరును తెలుసుకొన్నారు. ఈ కార్య క్రమ లో అతిధులను కళాశాల యాజమాన్యం ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని, కళాశాల సెక్రటరీ , కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండ బోలు కృష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా:కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, యెన్ ఎస్ డి గుంటూరు సబ్ కమిటీ చైర్మన్ డా: టి వి రమణారెడ్డి,ఎగ్జిబిషన్ కన్వీనర్ డా: జి. రామ్మోహన్ రావు, షార్ శాస్త్రవేత్తలు, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ ఆత్మహత్యకు కారకులైన వారిమీద చర్యలు తీసుకోవాలి



**అద్దంకి జులై 24(ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవోగా పనిచేస్తున్న విధులు నిర్వహణ కు కొంత మంది ఆటంకాలు కలుగజేస్తూ ఒత్తిళ్ళకి గురి చేయడం ద్వారా ఎమ్ వెంకటరమణ ఆత్మహత్యకు పాల్పడడం జరిగినది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారిని ఒత్తిళ్ళ గురి చేసిన వారిమీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగుల మీద ఎలాంటివి జరగ కుండా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి అద్దంకి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ.వి సత్యనారాయణ తెలియజేశారు. ఎంపీడీవోకి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు గ్రామీణ క్రీడాపోటీలు



**అద్దంకి జూలై 24(ఆంధ్రపత్రిక):** ప్రభుత్వంవారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లిశిక్షా సప్తాహ్‌లి లో భాగంగా ఈ రోజుజిల్లా పరిషత్ హైస్కూల్ బొమ్మనంపాడు నందు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించుట కొరకు పి.యి.టి. .హనుమంత రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగింది. తొక్కుడు బిళ్ళ, గట్టు ముందు గట్టు వెనుక, ఇసుకలో పుల్ల గన్నాలాట చెండాట అష్టా చెమ్మా మొదలైన ఆట లలో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు సోమవారం శిక్షా సప్తాహ్ చివరి రోజైన సోమవారం బహుమతులు ప్రధానం చేస్తామని ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వి.శ్రీనివాసమూర్తి తెలిపారు.ఈ ఆటలకు న్యాయనిర్ణేతలు గా పాఠశాల ఉపాధ్యాయులు , దామా నాగేశ్వరరావు, పోతినేని శంకరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పొత్తూరి వెంకటరావు వి సుబ్బారావు జె శ్రీమన్నారాయణ మూర్తి వ్యవహరించారు.

# కేంద్రంపై రైతులకు విశ్వాసం లేదా..?

(మొదటిపేజీ తరువాయి)

సరిహద్దుగా ఉన్న శంభూ ప్రాంతంలో రైతుల ఆందోళన సమయంలో బారికేడ్లు తొలగించాలని పంజాబ్-హర్యానా హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బుధవారం(జులై 24) ఈ వ్యాఖ్యలు చేసింది.రైతుల సమస్యలను తీర్చేందుకు కేంద్రప్ర భుత్వం కొన్ని చర్యలు చేపట్టాలని సూచించింది. అసలు రైతులు ఢిల్లీకి ఎందుకు రావాలనుకుంటారని ప్రశ్నించింది. మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కన్పిస్తోందని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి పరిస్థితుల్లో రైతులు, ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే అంపైర్‌లాంటి వ్యక్తి కావాలని కోర్టు పేర్కొంది. రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ప్రతిపాదించింది.దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, అప్పటిదాకా శంభూ సరిహద్దుల్లో యథాతథ స్థితిని కొనసాగించాలని కోరింది. సరిహద్దులోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.కాగా, రైతుల ఉద్యమం సందర్భంగా హర్యానాలోని అంబాలాకు సమీ పంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను వారంలోగా తొలగించాలని ఇటీవల పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# అన్ని రాష్ట్రాల పేర్లు చెప్పలేం..

(మొదటిపేజీ తరువాయి)

ఈ అరోపణలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీటుగా స్పందించారు. బుధవారం రాజ్యసభలో ప్రసంగించిన ఆమె.. బడ్జెట్ ప్రసంగంలోనే అన్ని రాష్ట్రాల పేర్లను చెప్పలేమంటూ విపక్షాలను దుయ్యబట్టారు."కేంద్రం ప్రవేశపెట్టే ప్రతీ బడ్జెట్లో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లను ప్రస్తావించే అవకాశం రాదు. మహారాష్ట్రలోని వందవన్లో పోర్టును ఏర్పాటుచేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కానీ, నిన్నటి బడ్జెట్‌లో మహారాష్ట్ర పేరును చెప్పలేదు. అలాగని.. తమను విస్మరించారని ఆ రాష్ట్రం భావిస్తోందా? బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరును ప్రస్తావించనంత మాత్రాన.. కేంద్రం నుంచి వారికి నిధులు వెళ్లవా? విపక్షాలది దారుణమైన ఆరోపణ. తమ రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించాలని ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి కుట్రలు చేస్తున్నాయి" అని నిర్మలమ్మ దుయ్యబట్టారు.

# రాహుల్ క్షమాపణలు చెబుతారా?

(మొదటిపేజీ తరువాయి)

చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ రాహుల్ క్షమాపణలు చెబుతారా అని ప్రశ్నించారు. దేశంలోని పరీక్షా విధానాల్లో మోసం జరుగుంతోందంటూ రాహుల్ ఆరోపించారని ప్రసాద్ గుర్తుచేశారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ రాహుల్ దేశంలోని విద్యావ్యవస్థ పరువు తీయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ హయాంలో ఎన్నోసార్లు పేపర్ లీకులు జరిగాయన్నారని విమర్శించారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఇకనైనా రాహుల్ ఇటువంటి అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు.

# అసెంబ్లీని వదిలి ధర్నాలా..

**అమరావతి,జూలై 24 (ఆంధ్రపత్రిక):** ఢిల్లీలో జగన్ చేపట్టిన ధర్నాపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీకి ఎగ్గొట్టాలనే ధర్నాలు చేస్తున్నారన్నారు. ఢిల్లీ వెళ్ళి జగన్ ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని... ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రతిపక్ష సభ్యుడుగా హుందాగా వ్యవహ రించాలని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. జగన్ ఢిల్లీలో ఫొటో ఎగ్జిబిషన్ పెట్టారని.. అందులో వైసీపీ హయాంలో జరిగినవి ఉన్నాయేమో చూసుకోవాలన్నారు. వైసీపీ హయాంలో జరిగిన ఘటనలు ఢిల్లీలో ఫొటో ఎగ్జిబిషన్ పెట్టాలి కదా జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో తమరు చేసిన ఘటనలు ఎగ్జిబిషన్ పెడితే ఢిల్లీ సగం సరిపోదంటూ హోంమంత్రి అనిత విమర్శలు గుప్పించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులకు నిరసనగా వైసీపీ అధినేత జగన్ ఢిల్లీలో ధర్నా చేపట్టిన సంగతి తెలిసిందే. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాతో పాటు దాడులకు సంబంధించిన ఫోటోలు, వీడియోలతో ఫోటో గ్యాలరీ కూడా ప్రదర్శించారు.

# సక్రమంగా విచారణ జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. శ్వేతపత్రంలో చెప్పినదానికంటే ఎక్కువ అక్ర మాలు జరిగాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాల వల్ల రాష్ట్ర ఖజానాకు 18వేల కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని అన్నా రు. పవన్ కళ్యాణ్. కేంద్ర బడ్జెట్ లో 15వేల కోట్లు వస్తేనే సంతోషించాం కానీ, 18వేల కోట్లు ఖజానాకు వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. లిక్కర్ స్కాంకు కారకులైన ప్రతి ఒక్కరిని శిక్షించాలని సీఎంను కోరారు. తప్పులు చేసినవారిని వదిలేస్తే మనకు మాట్లాడే నైతిక హక్కు ఉండదని అన్నారు. 20వేలు లంచం తీసుకుంటున్న సామాన్య ఉద్యోగిని శిక్షించగలుగుతున్న మనం.. ఇంత భారీ స్కాంకు పాల్పడ్డవారిని వదిలిపెట్టొద్దని అన్నారు.పెద్దోళ్ళు తప్పు చేస్తే శిక్షలుండవా అని సామాన్యుడు ఫీల్ అవ్వకూడదని అన్నారు.

# తల్లికి వందనం పథకం

(మొదటిపేజీ తరువాయి)

ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. బుధవారం జరిగిన శాసనమండలిలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేశ్ సమాధానాలిచ్చారు. 'తల్లికి వందనం' పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 'తల్లికి వందనం' ఇస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బడుల విద్యార్థులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో 72 వేల మంది విద్యార్థులు తగ్గారని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని మంచి విద్యా విధానాలపై అధ్యయనం చేస్తామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యాశాఖలో మంచి విధానాలను అమలు చేస్తామని లోకేశ్ వివరించారు.

# ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి

(మొదటిపేజీ తరువాయి)

రైతులు అప్పుల్లో ఉన్నారు రైతులు మునిగిపోయిన పంట చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. నేను కూడా నీళ్ళలో దిగి వాళ్ళ కష్టాలు స్వయంగా చూశాను. రైతుల కష్టాలో కాంగ్రెస్ పాలు పంచుకుంటుంది అని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి.. కాంగ్రెస్ అధికారంలో వచ్చి ఉంటే 2లక్షల రుణమాఫీ చేసి ఉండేది షర్మిల పెర్కొన్నారు. చంద్రబాబు కూడా 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి.ఇక్కడ ఎర్రకాలువ మరమత్తులు చేయలేదు మరమత్తులు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు.పూడిక తీసి ఉంటే వరద ప్రభావం ఇలా ఉండేది కాదు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది.జలయజ్ఞం ద్వారా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు వైఎస్ షర్మిల అన్నారు.

# ఢిల్లీకి పాదయాత్రగా వస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కాంప్లెక్స్‌లో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 12 మంది రైతు సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. అయితే, రైతుల్ని లోపలికి అనుమతించే విషయంలో గందరగోళం నెలకొంది. తనను కలిసేందుకు వచ్చిన రైతులను పార్లమెంటులోకి పర్మిషన్? ఇవ్వలేదని రాహుల్ ఆరోపించారు. వారిని తన కార్యాలయానికి తానే ఆహ్వానించినట్లు వెల్లడించారు. రైతులు కావడం వల్లే వారిని లోనికి పంపలేదన్నారు. రైతు సంఘాల నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికీ రైతులకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీకి పాదయాత్రగా వస్తామని చెప్పారు.

# పేదరిక నిర్మూలనే మా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

పథకాల నుంచి నిధులు రాబట్టే అంశాలపై సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలతో ఆయన సమావేశమయ్యారు.ప్రభుత్వ సమీక్షలన్నీ నిర్దేశిత సమయంలోగానే పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు వినూత్న ఆలోచనలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పరిపాలనపై ఫోకస్ పెట్టాలన్న చంద్రబాబు.. కేంద్ర నుంచి తెచ్చే ఏ ఒక్క రూపాయిని వదలకుండా పూర్తి స్థాయిలో కేంద్ర పథకాలను అధ్యయనం చేయాలని వెల్లడించారు. మూస ధోరణిలో కాకుండా వినూత్నంగా ఆలోచన చేయాలన్నారు. పరిపాలనలో భాగంగా అధికారులకు తన వైపు నుంచి 100 శాతం మద్దతు ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అధికారులకు వీలైనంత వరకు హ్యాండ్ హోల్డింగ్ అందిస్తామన్నారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే తానూ కఠినంగా ఉంటానని తెలిపారు. గంటల తరబడి సమీక్షలకు తాను స్వస్తి పలికానని, అధికారులు కూడా రిజల్ట్ ఒరియేంటెడ్ పద్ధతిలో సమీక్షలు చేపట్టాలని సూచించారు.

# మద్యం అక్రమాలపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

సీఎం అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. మేం విడుదల చేస్తోన్న 7 శ్వేతపత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్ట పోయిందో తెలుస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. మద్యపాన నిషేధం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి.. అన్నీ మరిచారని విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలి. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు. అయినా మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయింది. అయినా, ఏపీలో ఆదాయం తగ్గింది. ఎందుకంటే పెరిగిన ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది. దేశంలో దొరికే లిక్కర్ ఏపీలో దొరకలేదు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారు. చెల్లింపు ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారు. లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవి అమ్మితే అవే తాగి పరిస్థితికి తెచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం. పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా చేసుకొని దోచుకున్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దీంతో ఆయా శాఖలకు దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందు బాటు ధరలో మద్యం లభించే విధంగా చూడటంతోపాటు డీ అడిక్షన్ సెంటర్లనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసన సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరగకుండా ఉంటుంది. మంత్రులంతా వారి శాఖల్లోని అవకతవల్ని వెలికితీయాలి'అని చంద్రబాబు సూచించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్‌శాఖలో జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల మూడో రోజున బుధవారం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఎక్సైజ్‌శాఖపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్లలో చూశా మని అన్నారు. కొంతమంది అవసరాలకు తప్పుచేస్తారు. కొంతమంది అత్యాశతో చేస్తారు. కొంతమంది డబ్బుల ఉన్మాదంతో తప్పు చేస్తారని, దీనివల్లే వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండి పడ్డారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలని అన్నారు. పరిపాలన ప్రజల కోసం చేయాలని , సంక్షేమం, అభివృద్ధి బేరీజు వేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో మద్యం నిషేధిస్తామని హామీ ఇస్తునే విక్రయాలను విపరీతంగా పెంచారని ఆరోపించారు. క్వాలిటీ లేని మద్యం విక్రయించి కోట్లు దండుకున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. 64 శాతం నేరాల శాతం పెరిగిందన్నారు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారని , లోకల్ బ్రాండ్ల కంపెనీలు విఎరీతంగా పెంచారని ఆరోపించారు. ఏపీ అసెంబ్లీలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆలోచన లేకుండా గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది అని విమర్శించారు. న్యాయవాదులు గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగిపోయాయి.. గత ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయి.. ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది.. ప్రభుత్వం ఒప్పుకుంటే మళ్లీ ప్రైవేటు భూమిగా మార్చేస్తారు.. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది.. భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోంది.. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తాం రాజముద్ర వేస్తాం.. సీఎం బొమ్మ వేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారు. భూ సర్వే ద్వారా వివాదాలు పెరిగాయి అందుకే హోల్డ్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి ఉంది అని చంద్రబాబు అన్నారు. ఎంత మంది హైకోర్టుకు భూ వివాదాలపై వెళ్లగలుగుతారు.. గత చట్టం వల్ల ఎవ్వరైనా ఈ భూమి నాది అంటే అది ల్యాండ్ ట్రిబ్యూనల్ కు వెళ్లిపోతుంది.. తద్వారా ప్రైవేటు ఆస్తులు లాగేయాలని చూసారు.. ఈ చట్టం వారసత్వ చట్టానికి విరుద్ధంగా ఉంది.. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. ఈ చట్టానికి సంభందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారు.. మేం వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నాం.. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే 2 ఏళ్లలోపు గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారు.. ఈ నల్ల చట్టానికి సభ్యులు అందరూ కలిసి మంగళం పాడాలి అని కోరుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.

# పోరాడితేనే విజయం

(మొదటిపేజీ తరువాయి)

ఆమెకు మద్దతు ప్రకటించడంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పరిణామాల అనంతరం తొలిసారిగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. దేశ భవిషత్తు కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని తెలిపారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమ లా హారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్ద పెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలు జరుపుతున్నారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చిన వారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారు. కానీ, మా పార్టీ అలా కాదు. మేం ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నాం. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే మాకు 24 గంటల్లోనే (హారిస్ అభ్యర్థి అవుతారన్న వార్తల తర్వాత) భారీ ఎత్తున విరాళాలు అందాయి. ప్రజల మద్దతుతోనే అది సాధ్య మైంది. ప్రజా ప్రయోజనాలే తొలి ప్రాధాన్యంగా మేం పాలన అందిస్తాం అని కమలా హారిస్ తెలిపారు. ఈ దేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరు కుంటున్నారు. కానీ మేం అలా జరగనివ్వం. అమెరికన్ల భవిష్యత్తు తరాల కోసం, స్వేచ్ఛ కోసం మేం పోరాడుతాం. అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలి. మాతృత్వపు స్వేచ్ఛను మేం గౌర విస్తాం. తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుంది. వారేం చేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటాం అని హారిస్ అన్నారు. పోరాడినప్పుడే విజయం దక్కుతుంది అని పేర్కొన్నారు.

# మదనపల్లె ఘటన..

**మదనపల్లె, జూలై 24 (ఆంధ్రపత్రిక):** అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ దస్త్రాల దహనం చేసిన ఘటనలో విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. గత మూడు రోజులుగా రెవెన్యూ, పోలీసు, సీఐడీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.ఈ కేసులో కుట్రధారులుగా అనుమాని స్తున్న పలువురు రెవెన్యూ అధికారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మదనపల్లె ఆర్డీవోగా పనిచేసిన మురళి, ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌ను పోలీసులు.. సబ్ కలెక్టర్ కార్యాలయంలోనే వరుసగా మూడోరోజు కూడా విచారణ చేస్తున్నారు. బుధవారం ఉదయం అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగితే.. ఎవరు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు, సిబ్బంది వచ్చినప్పుడు కార్యాలయంలో ఎవరెవరు ఉన్నారనే దానిపై ఆరా తీశారు. ఈ ఘటనకు ప్రాథమిక విచారణలో బాధ్యులుగా చేరిన ముగ్గురు పోలీసులపై ఉన్నతాధికారులు వేటు వేశారు. మదనపల్లె వన్‌టౌన్ సీఐ ఒలిబన్‌ను వీఆర్‌కు పంపుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలిచ్చారు. అగ్ని ప్రమాదం జరిగితే ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం ఇవ్వలేదనే ఆరోపణలతో సీఐను వీఆర్‌కు పంపారు. ఆయనతో పాటు నైట్ డ్యూటీలో ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లు హరిప్రసాద్, భాస్కర్‌ను సస్పెండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో.. జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఐడీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ ఘటనలో కుట్ర కోణాన్ని వెలికితీయడానికి అధికార బృందం చర్యలు చేపట్టింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు మాధవరెడ్డి ఈ ఘటనలో కీలక పాత్రధారిగా భావిస్తూ ఆయన కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో భూవివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి సిసోడియా నేతృత్వంలోని అధికారుల బృందం గురువారం సాయంత్రం నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. 2022 నుంచి మదనపల్లె డివిజన్‌లో నెలకొన్న భూ వివాదాలను పరిష్కరించాలని అధికారులు భావిస్తున్నారు. తమ సమస్యలపై ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ
- కేంద్రం తీరు తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ
- నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సీఎం ప్రకటన
- తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్

**హైదరాబాద్,జూలై 24 (ఆంధ్రపత్రిక):** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రా యాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిం దన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు. ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమా వేశాన్ని బహిష్కరి స్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటిం చారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్క రించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీం దర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్య మంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తాము ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు.



# ఎపిలో శాంతిభద్రతలు ఉన్నాయా?

(మొదటిపేజీ తరువాయి)

ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులపై జంతర్ మంతర్ వద్ద ఫోటో ఎగ్జిబిషన్, వీడియో ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. వైసీపీ ఆందోళనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మద్దతు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అలాగే శివసేన (ఉద్ధవ్ థాకరే (గ్రూప్) ఎంపీ సంజయ్ రౌత్ కూడా వైసీపీ ధర్నాకు మద్దతు పలికారు. సాయంత్రం ధర్నా ముగించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో వైసీపీ ఆందోళనకు హాజరైన ప్రతి ఒక్కరికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాజరుకాకపోయినా మద్దతు తెలిపిన వాళ్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జంతర్ మంతర్‌లో జరుగుతున్న వైసీపీ ఆందోళనకు ఇక్కడికి వచ్చి మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను చూసి సంఘీభావం తెలిపిన పార్టీల నేతలకు కృతజ్ఞతలు అని చెప్పారు. ధర్నాలో భాగంగా ఏపీ సర్కార్‌పై జగన్ విరుచుకుపడ్డారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 30 వరకు హత్యలు జరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న హేయమైన పనులపై జర్నలిస్టులు ఇకనైనా గళం విప్పాలని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు.కాగా.. గత రాత్రే ఢిల్లీకి చేరుకున్న జగన్.. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. అలాగే మరో మూడు రోజుల పాటు ఢిల్లీలోనే వైసీపీ అధినేత ఉండనున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పలువురు కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్‌లను జగన్ కోరారు. వీరిని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను కేంద్ర పెద్దలకు వివరించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.జగన్ ధర్నాకు జాతీయస్థాయిలో మద్దతు లభించింది. ఇండియా కూటమిలోని పలు పార్టీల నేతలు ఈ దాడులను ఖండించి జగన్‌కు మద్దతు తెలిపారు. వైసీపీ నిరసనకు జాతీయస్థాయిలో 8 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. సమాజ్‌వాదీ, ఐయూఎంఎల్, అన్నాడీఎంకే, శివసేన.. టీఎంసీ, జార్ఖండ్ ముక్తిమోర్చా, వీసీకే, ఆప్ పార్టీల నాయకులు జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీకి మద్దతు తెలిపినవారిలో సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, తృణమూల్ కాంగ్రెస్ నుండి నదీముల్ హాక్, అన్నా డీఎంకే నుండి తంబీ దురై వంటి కీలక నేతలు ఉన్నారు. వైసీపీ నేతలపై దాడులను తీవ్రంగా ఖండించిన నేతలు విపక్షాలపై దాడులు, అరాచకాలు సంప్రదాయం కాదని హితవు పలికారు.




# కుప్వారా ఎన్‌కౌంటర్‌లో జవాన్ మృత్యువాత

**శ్రీనగర్,జూలై 24 :** జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో జవాన్ నాయక్ దిల్వార్ ఖాన్ ప్రాణాలు కోల్పోయారు. ఒక ఉగ్రవాదిని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారం మేరకు కుప్వారాలోని లోలబ్ ప్రాంతంలో గత కొద్దిరోజులుగా ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారంనాడు టెర్రరిస్టుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం చేయడంతో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట సమాచారం మేరకు కౌతువ్ ప్రాంతంలో భారత ఆర్మీ, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా గాలింపు జరుపుతుండగా మంగళవారం రాత్రి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని శ్రీనగర్‌కు చెందిన చినార్ కాప్స్ తెలిపారు. టెర్రరిస్టులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో బలగాలు తిప్పికొట్టాయని, ఈ కాల్పుల్లో ఒక జవాను గాయపడ్డాడని, ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశాడని చెప్పారు. ఒక ఉగ్రవాదిని కూడా బలగాలు మట్టుబట్టినట్టు అధికారులు తెలిపారు. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు కొనసా గుతున్నాయని అన్నారు. కాగా, ఈ ఏడాది జనవరి నుంచి జులై 15వ తేదీ వరకు జమ్మూకశ్మీర్‌లోని వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లలో 10 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు మరణించారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారంనాడు రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# పరిసరాలు పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ

## కలెక్టర్ హరేందిర ప్రసాద్



**విశాఖపట్నం జూలై 24 (ఆంధ్రపత్రిక):** పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షణ కవచమని, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. అన్ని డిపార్టుమెంటు అధికారులు వారి వారి కార్యాలయాల పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచు కోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు డీఈవో ని ఆదేశిస్తూ స్కూల్స్, హాస్టల్స్ నందు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, నిరంతర పర్యవేక్షణ చేస్తూ దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని, డి ఆర్ ఓ వారితో అన్ని డిపార్ట్మెంట్స్ కు సర్కులర్ విడుదల చేస్తామని, పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు వారికి గ్రామీణ ప్రాంతాలలో పంచాయత్ సెక్రటరీ ల ద్వారా, సచివాలయాల ద్వారా దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశిస్తూ పైప్ లైన్ లీకేజ్ లేకుండా చూసుకోవాలని, మున్సిపల్ కమీషనర్ వారిని రిక్వెస్ట్ చేస్తూ రోజుకు సరిపడా మంచి నీటిని విడుదల చేయడం ద్వారా నీరు నిల్వ ఉండకుండా చేసుకోవచ్చునని, దానివలన డెంగ్యూ వంటి వ్యాదులు ప్రబలకుండా పట్టణ మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చేయుట, డ్రై డే ఫ్రై డే పాటించుట, పంచాయతీలందు శానిటేషన్ చేసి కీటక జనిత వ్యాధులకు గురి కాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి తో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ వారందరికి కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అవగాహన కార్యక్రమములు నిర్వహించుటం ద్వారా మలేరియా నిర్మూలించవచ్చునని తెలియచేసారు. సినిమా హాల్స్ కు, జాయింట్ కలెక్టర్ వారి ద్వారా సర్కులర్ ఇప్పించడం జరుగుతుందని తెలియచేసారు. జీవీఎంసీ కమీషనర్ పి సంపత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి శ్రీమతి తులసిరాజ్ మాట్లాడుతూ, మలేరియా వ్యాది సాదారణంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా ఉంటుందని, ఈ వ్యాది ప్లాస్మోడియం అనే పరాన్న జీవి దోమకాటు ద్వారా వ్యాపింప చేస్తుందని, ఇది ఏనాఫిలిస్ అనే ఆడ దోమకాటు వలన వ్యాప్తి చెందుతుందని తెలియచేసారు. ప్రతీ శుక్రవారం వారానికి ఒకసారి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పాత్రలు ఖాళీ చేసి డ్రై డే గా పాటించాలని తెలియచేశారు. మిగతా డిపార్ట్మెంట్స్ వారి పాత్ర ముఖ్యంగా పట్టణ, ప్రాధమిక ఆరోగ్య కేంద్రముల పరిదిలో మలేరియా సిబ్బంది యాంటి లార్వా, యాంటి మస్కిటో మెజర్స్ జరుపుచున్నప్పుడు గ్రామీణ ప్రాంతంలో పంచాయత్ రాజ్ డిపార్టుమెంటు, పట్టణ ప్రాంతంలలో మున్సిపల్ డిపార్టుమెంటు వారి సహాయ సహకారములు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారి గంబుసియా ఫిష్ నర్సరీస్ వారి సహకారం, ప్రజలు ప్రతీ శుక్రవారం డ్రై డే - ఫ్రై డే పాటించడం, ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన సదస్సులు ప్రెస్ మీటింగ్స్ రేడియో, ఎలక్ట్రానిక్ మీడియా, సినిమా స్లైడ్స్, మినీ ఎక్సిబిషన్స్ మొదలుగునవి, కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, ఆర్డబ్ల్యూఎస్ డిపార్టుమెంటు గ్రామీణ ప్రాంతాలలో కాలువలు శుభ్రపరచుట, చెత్త కుప్పలు తీసివేయుట, సురక్షిత నీటిని అందించుట, ఫాగింగ్ చేసేటప్పుడు గ్రామ పంచాయతి వారు సహకరించుట, గ్రామాలలో నీటి నిల్వలు లేకుండా బ్రీడింగ్ ప్రాంతాలు గుర్తించి ఎలిమినేట్ చేయడంలో సహకరించుట ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారి సహకారం తో స్కూల్స్ ఆవరణల నందు డ్రై డే పాటించుట, వారి సహకారంతో మహిళా మండలి గ్రూప్ ల ద్వారా దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించుట, వారి ద్వారా ప్రైవేటు హాస్పిటల్స్ వారికీ సెమినార్స్, సర్విలెన్స్ చేయించుట, కంట్రోల్ మెజర్స్ తీసుకునేటట్లు సహకరించుట, పబ్లిక్ సెక్టార్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమములు నిర్వహించుటం ద్వారా మలేరియా నిర్మూలించవచ్చునని తెలియచేసారు.

ఈ సమావేశం నందు జీవీఎంసీ తమ శానిటేషన్ సిబ్బంది అందరిని డ్రైనేజ్ క్లీన్ చేయడంలో పట్టణ మురికివాడలను పరిశుభ్రంగా ఉంచడం, పైప్ లీకేజ్ లేకుండా చూసుకోవడం జరుగుతుందని తెలియచేసారు. ఈ సమావేశం నందు ఫిషరీస్ డిపార్టుమెంటు, సూపరింటెండెంట్ డా.బి.ఉమావతి, డెమో బి.నాగేశ్వర రావు, డా.సమత, సమన్వ యకర్త, వైద్యాధికారులు, మలేరియా సిబ్బంది, నాగభూషణం, పాల్గొన్నారు.

## దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లుకు శుభాభినందనలు



**గుంటూరు ,జూలై 24(ఆంధ్రపత్రిక):** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం డైరెక్టర్ గా ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు బుధ వారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వికాస సెక్రటరీ కావూరి శ్రీనివాసరావు, టిడిపి పార్టీ అనుబంధ సంఘాల కన్వీనర్ డాక్టర్ మందూరి వెంకట రమణ, వర్సిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కొలికపూడి కోటేశ్వరరావు, వికాస మాజీ ట్రెజరర్ కొలికపూడి యేసయ్య తదితరులు మర్యాదపూర్వం కలిసి ఆయనకు అభినం దనలు తెలిపారు. దూరవిద్య కేంద్రం పురోభివృధిలో తమ వంతు సహకారం అందిస్తామని నాయకు లు వెల్లడించారు. ఆర్ట్స్, కామర్స్ కోర్సులతోపాటు సైన్స్, వృత్తి విద్య కోర్సులు దూర విద్య కేంద్రం ద్వారా అందుబాటులోకి తీసుకురావడానికి ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్లు సిసిడి ఈఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు ఉద్యోగ సంఘ నాయకులకు సూచించారు. వర్సిటీలోని అన్ని విభాగా లకు చెందిన బోధన, బోధ నేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు.

## చంద్రబాబు సమర్థతకు నిదర్శనమే కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అధిక నిధులు: పిన్నింటి రత్తయ్య



**కృత్తివెన్ను ,జూలై 24(ఆంధ్రపత్రిక):** కేంద్ర బడ్జెట్ లో ఏపీకి అగ్ర తాం బూలం కేంద్ర బడ్జెట్ లో ఏపీకి అగ్రతాంబూలం అందించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి 15,000 కోట్ల రూపాయలు సహా యం... పోలవరం నిర్మాణం పై భరోసా... కొత్త పన్ను విధానంలో మూడు లక్షల రూపాయలు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహా యింపు వెనుకబడిన జిల్లాలకు నిధులు మంజూరు... రాష్ట్రానికి భారీగా కేటాయింపులు విదేశీ సంస్థ సాయంతో పలు ప్రాజెక్టులు కింద నిధులు పూర్వోదయ పథకం కింద ఏపీకి మరింత సాయం కేంద్ర పనులు వాటా నుంచి రాష్ట్రానికి వచ్చే వాటాలోనూ భారీగా పెరుగుదల విద్యుత్తు రైల్వే నీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు మంజూరు చేసి నిర్మలమ్మ ఆంధ్రకు వరాల జల్లు కురిపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతకు నిదర్శనమే రాష్ట్రానికి అధిక నిధులు కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి అత్యధికంగా నిధులు కేటాయింపు చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థతకు నిదర్శనం, అని కుర్తి వెన్ను మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. గత పాతిక సంవత్సరాలుగా రాష్ట్రానికి ఈ విధంగా కేంద్రం నుంచి ఆంధ్ర రాష్ట్రానికి నిధులు కేటాయించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అన్ని రంగాల అభివృద్ధికి కేంద్రం నుంచి భారీగా నిధులు రాష్ట్రంలోని బిజెపి టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం రాబట్టగలి గింది. బడ్జెట్లో కేటాయించిన నిధులతో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాలు అన్ని రంగాల అభివృద్ధి చెందుతాయి. ఏపీకి కేంద్రం సరైన గుర్తింపు గౌరవం దక్కేలా చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పనితీరుకు నిదర్శనం ఈ కేంద్ర బడ్జెట్లో వరాలజల్లు.

## 165వ ఆదాయపు పన్ను దినోత్సవం




**విజయవాడ ,జూలై 24(ఆంధ్రపత్రిక):** ఆదాయపు పన్ను కార్యాలయం, SVR ప్లాజా, విజయవాడలో ఆదా యపు పన్ను శాఖ విజయవాడ 165వ ఆదాయపు పన్ను దినోత్సవాన్ని 24 జూలై, 2024న జరుపుకుంది. అధికారిక యూట్యూబ్ ఛానెల్లో ప్రసారమైన "ది ఛైర్మన్ స్పీక్స్" ప్రీ-రికార్డ్ సంవాద్ సెషన్లో ఛైర్మన్, CBDT రవి అగర్వాల్ అభినందన సందేశం ప్రసారం చేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. తర్వాత పన్ను చెల్లింపుదారులు మరియు వాటాదారులను అభినందిస్తూ ఒక షార్ట్ మూవీని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా విజయవాడలోని ఆదాయపు పన్ను శాఖ పిఆర్.కమీషనర్ శ్రీమతి సునీత బిల్లా అధికారులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఆదా యపు పన్ను పాత్ర గురించి, భారతదేశంలో ఆదాయపు పన్ను పరిణామాన్ని ఉద్ఘాటించారు. ఈ సంద ర్భంగా డా. విశాల్ ఇండ్ల, MD,DNB (సైకియాట్రీ) గౌరవ అతిథిగా విచ్చేసి "స్ట్రెస్ మేనేజ్మెంట్ అండ్ వర్క్ లైఫ్ బ్యాలెన్స్" అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. ఇంకా కమీషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్(TDS) సాకా నరేష్, అదనపు ఆదాయపు పన్ను డైరెక్టర్ (ఇన్వి) వినోద్ కన్నన్, ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ శ్రీమతి సంధ్యా రాణి, ఆదాయపు పన్ను (టిడిఎస్) జూ. కమీషనర్ నెడుమారన్, జాయింట్ కమీషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ అభినయ మరియు ఇతర అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## గత పాలనలో చేసిన అరాచకాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి








**విజయవాడ ,జూలై 24(ఆంధ్రపత్రిక):** వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన దళిత నరమేధంపై, కబ్జాల పై, దాడులపై, సహజ వనరుల దోపిడీలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పాలేటి మహేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసిపి పాలనలో దళితులపై జరిగిన నరమేదం పై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్న డిమాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ముందు ఉంచినట్టు వారు తెలిపారు.

ఈ మేరకు బుధవారం గాంధీనగర్లో భారీ ర్యాలీగా వచ్చి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో దళితులు హింసకు గురయ్యారని, అనేక మంది చంపబడ్డారని, 5000 ఎకరాల అసైన్డ్ భూములను దొంగ జీవోతో రెగ్యులర్ చేసి దోచుకున్నారని, లక్షలాది ఎకరాల ఎస్సీ, ఎస్టీ భూములను లాక్కున్నారని, వేల మంది దళితులపై అక్రమ కేసులు పెట్టి హింసించారని తెలిపారు.

రాక్షస పాలన చేసిన జగన్ దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఢిల్లీ వెళ్లి నిరసన చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వైసీపీ పాలనలో జరిగిన అన్యాయాలపై అక్రమాలపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని, కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో సమతా సైనిక్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగాకలిసిన సీనియర్ టిడిపి నేత కొత్తపల్లి సుబ్బారావు





**ద్వారకాతిరుమల,జూలై 24 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్య ను బుధవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి ద్వారకాతిరుమల చిన్న వెంకన్న దుస్సాలును స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటం జ్ఞాపికను అందజేశారు. సీనియర్ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు ఈ క్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆక్రమానికి గురైన ఊర చెరువు పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**అద్దంకి, జూలై 24(ఆంధ్రపత్రిక):**అద్దంకి పట్టణంలోని సర్వే నెంబరు 95 లోని 120 ఎకరాల విస్తీర్ణం ఊర చెరువు ని కొంత మంది ఆక్రమించు కుంటున్నారని అధికారులకు తెలవడంతో ఈరోజు బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు ఆక్రమానికి గురైన ఊర చెరువును పరిశీలించడం జరిగినది. ఎవరైతే ఈ భూ మిని ఆక్రమించారో విచా రించి తగు చర్యలు తీసుకుం టామని తెలిపారు ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డ అద్దంకి ఇంచార్జి తహసిల్దార్ డిప్యూటీ తహసిల్దార్ ఏఎస్ఓ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రీసర్వే పుణ్యమాని నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

### నూతన ప్రజాప్రతినిధుల జోక్యం అవసరం

**కోరుకొండ, జూలై 24 (ఆంధ్రపత్రిక) :** గత ప్రభుత్వం అమలు చేసిన రీ సర్వే పుణ్యమాని కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందాన కోరుకొండ సబ్ రిజిస్టర్ పరిధిలో పలు గ్రామాలలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.ఎన్నికల కోడ్ వస్తుందన్న సమయంలో ముందు రెవిన్యూ, రీసర్వే అధికారులు తీసుకున్న గందరగోళ నిర్ణయంతో గత ఐదు నెలలుగా రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉన్నప్పటికీ, ప్రధానంగా కోరుకొండ, గోకవరం మండలాలలో ఈ ప్రభావం ఎక్కువ గ్రామాలలో ఉంది. దీనికి సంబంధించి రీసర్వే పూర్తి అయిన గ్రామాల భూములను ఆన్ లైన్ లో సర్వే నెంబర్లకు బదులు ఎల్.పి.ఎమ్ నెంబర్లను ఎన్నికల కోడ్ కు ముందు రోజు రాత్రి ఆఘమేఘాల మీద ఆన్ లైన్స్ నమోదు చేసారు. దీంతో మరుసటి రోజు ఎన్నికల కోడ్ రావడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. రెవిన్యూ సర్వర్లు మీ భూమి, వెబ్ ల్యాండ్ లో ఎల్.పి.ఎమ్ నెంబర్లు ఉండగా, రిజిస్ట్రేషన్ సర్వర్లో సర్వే నెంబర్లు ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. సర్వే నెంబర్లు, ఎల్.పి.ఎమ్ నెంబర్లతో రెవిన్యూ, రిజిస్ట్రార్ సర్వర్లు జత కాకపోవడంతో సమస్య తలెత్తింది. రిజిస్ట్రార్ సర్వర్లో సర్వే నెంబరు తప్ప ఎల్.పి.ఎం నెంబరు చూపించకపోవడంతో రిజిస్ట్రేషన్ ఎలా చేయాలో రిజిస్ట్రేషన్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అదేవిధంగా గ్రామాల్లో భూములకు రైతులు లేకుండా రీసర్వే అధికారులు సర్వే చేసి ఆన్ లైన్ లో తప్పుల తడకగా భూముల వివరాలు నమోదు చేసారని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆన్ లైన్ కొంత మందికి భూమి తగ్గిపోవడం, మరికొంత మందికి ఎక్కువగా భూమి వస్తుందంటూ రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగు తున్నా రు.కోరుకొండ సబ్-రిజిస్ట్రారు పరిధిలోని కోరుకొండ, కాపవరం, మునగాల, బొల్లెద్దుపాలెం, కోటి, కోటి కేశవరం, రాఘవపురం, శ్రీరంగపట్నం, నరసాపురం, గాదరాడ, కణుపూరు, గోకవరం మండలంలోని గుమ్మళ్లదొడ్డి, అచ్యుతాపురం, తంటికొండ, గాదెలపాలెం తదితర గ్రామాల భూములకు రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోయాయి. రీసర్వే జరగిన దోసకాయలపల్లి, తిరుమలాయపాలెం గ్రామాల భూములకు రెవిన్యూ సర్వర్ లో ఎల్. పి.ఎం నెంబర్లను నమోదు చేయకపోవడంతో ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, రీసర్వే పూర్తి కాని గోకవరం, కృష్ణునిపాలెం, కొత్తపల్లి గ్రామాలకు పూర్తి స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. రీసర్వే పూర్తి అయ్యి రెవిన్యూ, రిజిస్ట్రారు సర్వర్లలో పూర్తి స్థాయిలో అనుసందానమైన ఎల్.పి.ఎం నెంబర్లు ఉన్న రంపయర్రంపాలెం, మధురపూడి గ్రామాలకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఏది ఏమైనా రెవిన్యూ, రీసర్వే అధికారుల తీరుతో లక్షలాది ఎకరాలకు రిజిస్ట్రేషన్లు జరగక ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం గండిపడింది. ప్రభుత్వానికి ఆదాయం లేని సమయంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు అయిందని పలువురు చర్చి కుంటున్నారు. రీ సర్వే ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం, నూతన ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని, రీ సర్వే సమస్య నుండి రైతులను కాపాడాలని, త్వరితగతిన చర్యలు తీసుకుని రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, భూమి యజమానులు కోరుతున్నారు. ఈ విషయమై కోరుకొండ సబ్ రిజిస్టర్ ప్రసాద్ వివరణ ఇస్తూ, ఇది కేవలం తమ పరిధిలో సమస్య మాత్రమే కాదని, ఇప్పటికే సమస్యపై పరిష్కారం కోసం ప్రభుత్వ పరిధిలో పరిశీలనలో ఉందని సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.

## స్ఫూర్తి ప్రదాత అయ్యంకి వెంకటరమణయ్య




**గుంటూరు, జూలై 24( ఆంధ్రపత్రిక):** గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేవీస్ దుర్గా ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక హిందూ కళాశాల గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య జయంతి సభ జరిగింది. సభకు గ్రథపాలకుడు సుబ్బారావు అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గ్రంథాలయోద్యమానిన నడిపి పుస్తకాల విలువను దేశం మొత్తం చాటి చెప్పిన మహనీయుడు అయ్యంకి వెంకటరమణయ్య పంతులని ఆయన దీక్షాదక్షతలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సభలో గ్రంథాలయ కమిటి కన్వీనర్ సీహెచ్ అరుణ, తెలుగు విభా గాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు, బోటనీ లెక్చరర్ కృష్ణ, ఐక్యూ ఏసీ డైరెక్టర్ డాక్టర్ పి. వేణుగోపాల్, పోలంరాజు వేంకట రాము, సహాయ గ్రంథ పాలకురాలు శ్రీజ తదితరులు ప్రసం గించారు. తొలుత అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## రోడ్డు నిర్మాణ పనులలో గంకల కవిత అప్పారావు



**విశాఖపట్నం, జులై 24 (ఆంధ్రపత్రిక):** స్థానిక 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు రోడ్డు నిర్మాణ పనుల్లో పాల్గొన్నారు. 48వ వార్డులో గల పంచ ఓగ్రామాలు బాపూజీ నగర్, రామకృష్ణ నగర్, నీలకంఠ నగర్, శివలింగ పురం, పల్నాటి కాలనీ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టమని వచ్చిన పిర్యాదు మేరకు బుధవారం నాడు గంకల కవిత అప్పారావు నూతన రోడ్డు నిర్మాణ పనులను కార్మికులతో కలిసి చేపట్టారు. ఇందులో భాగంగా పంచగ్రామలలో నూతన రోడ్డు నిర్మాణనికి అడ్డంకిగా ఉన్న చెట్లు, వ్యర్థాలను పారిశుధ్య కార్మికులతో కలిసి తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ, నూతన రోడ్డు నిర్మాణంతో పంచ గ్రామాల్లో రోడ్డు సమస్య అనేది లేకుండా జరుగుతుందని, పాదాచారులకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగితాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

## కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పొనుగుపాటి



**ప్రత్తిపాడు, జులై 24 (ఆంధ్రపత్రిక):** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణానికి రాజధాని అమరావతికి 15 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి పోలవరం ప్రాజెక్ట్ కు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి నిర్మాణపు ఖర్చును కేంద్ర భరిస్తుందని ప్రకటిం చినందుకు బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొను గుపాటి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.వైసీపీ నిరంకుశ పాలనతో తిరోగమనంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రానికి ఊపిరి పోసిన ఎన్డీఏ ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా లోని నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు దశలవారీగా నిధుల కేటా ఓయింపు, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం, విభ జన చట్టంలోని వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామని రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు కేటాయిం చడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జె ట్లో అత్యధిక ఆర్థిక సహాయాన్ని పొందడంలో ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రముఖ పాత్ర వహించారని తెలియజేస్తూ ఎన్డీఏ ప్రభుత్వ నాయకులకు చంద్రబాబు పవన్ కళ్యాణ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## "మానవ సేవయే..మాధవ సేవ"



**కె.కోటపాడు,జులై24(ఆంధ్రపత్రిక):** మానవ సేవయే మాధవ సేవ అని స్థానిక శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనరు బండారు నారాయణ పాత్రుడు అన్నారు. మండల కేంద్రం కె.కోటపాడు మె యిన్ రోడ్డు పక్కన కూరగాయలు తది తర చిరు వ్యాపారులకు బుధవారం ఆయన శ్రీ సత్య సాయి సేవా సమితి తరపున ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారా యణపాత్రుడు మాట్లాడుతూ వర్షాలు కారణంగా చిరువ్యాపారుల జీవనోపాధికి ఆటంకం కలగకూడదని చిరు సాయంగా గొడుగులు అందించామన్నారు. గొడుగులను సాయి భక్తులైన దాతలు సమకూర్చారని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనరు నారాయణ పాత్రుడు తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న కె.కోటపాడు సాయి భక్తులు ప్రశంసలు అందుకుంటున్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కోరుకొండ, జూలై 24 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నరసాపురం ఫీడర్, అదేవిధంగా గాడాల బూరు గుపూడి సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా లో శుక్రవారం అంతరాయం ఉంటుందని ఏపీ ఈపీడీసీఎల్ రాజమహేంద్ర వరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ దాట్ల శ్రీధర్ వర్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. 33/11కేవీ కోరుకొండ సబ్ స్టేషన్ పరిధిలో నరసాపురం ఫీడర్, 33/11 కేవీ గాడాల, బురుగుపూడి సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల కారణంగా ఆపరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలిపివేయడం జరుగుతుందని తెలియజేశారు. దీనివల్ల కోరుకొండ మండలంలోని, జంబూపట్నం,రాజవరం, కణుపూరు, గాదరాడ, నరసాపురం, బురుగుపూడి, బుచ్చెంపేట, జగన్నాధ పురం (గుమ్ములూరు), దోసకాయలపల్లి, నిడిగట్ల, గాడాల, మధురపూడి, గ్రామములకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు ఈఅసౌకర్యమును గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసినదిగా కోరారు.

# జిల్లాలో చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకోస్తాం..

**జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**



**కడప, జూలై 24 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో చేనేత వృత్తికి పూర్వవైభవం తీసుకురావడంతో పాటు ప్రపంచ మార్కెట్ లో మన చేనేత ఉత్పత్తులకు మంచి గుర్తింపును తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా చేనేత, జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు అధ్యక్షతన జిల్లాలోని మైలవరం మండలంలో టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి పనుల పురోగతిపై కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం చేనేత, జౌళి శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న జిల్లా చేనేత వృత్తిదారులను ఆదుకునేందుకు, చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి దాదాపు 3000 మందికి ఉపాధి అవకాశాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మైలవరం మండల పరిధిలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ టెక్స్ టైల్ పార్కులో యూనిట్ల స్థాపన కోసం ఇప్పటికే 47 మంది దరఖాస్తు చేసుకొని ప్లాట్లు సొంతం చేసుకోగా.. ఇంకా 75 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటికే అన్ని రకాల మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరిగిందన్నారు.

వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా కార్మికుల కు రాయితీలు ఇస్తోందని.. వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్ఎం ఏపీ ఐఐసి, ఏపీఎస్పీడి సివిల్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా చేనేత జౌలు శాఖ అధికారులు, చేనేత యూనిట్లు పెట్టె ఎంటర్ ప్రెన్యూర్లు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్ ప్రవీణ్ చంద్‌కు ఘనంగా వీడ్కోలు

**కార్మికుల అపూర్వ స్పందన**



**కడప, జూలై 24(ఆంధ్రపత్రిక) :** కడప నగర పాలక సంస్థ కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ కు కార్యాల యం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు నగర సంస్థకు చేరుకున్న కమీషనర్ కు మునిసిపల్ కార్మికులు, మహిళలు ఆత్మీయంగా పూలు చల్లి వారి అభిమానాన్ని చాటుకున్నారు గతం లో ఎంతో మంది అధికారులు వచ్చినా ప్రవీణ్ చంద్ లాంటి వ్యక్తిని చూడలేదన్నారు. మునిసిపల్ కార్మికుల పట్ల కమీషనర్ ప్రవీణ్ చంద్ సేవలు వెల కట్టలేనివని కొనియాడారు.

# వర్షాకాలంలో జుట్టు సంరక్షణ గైడ్

**పారాచూట్ అడ్వాన్స్ అలోవెరా ఎన్రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్**




**కర్నూలు, జూలై 24(ఆంధ్రపత్రిక) :** వర్షాకాలం మండుతున్న వేడి నుండి ఒక రిఫ్రెష్ బ్రేక్ అందిస్తుంది, దీనితో చాలా మంది వర్షాకాలం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆహ్లాదకరమైన జల్లులు మరియు చల్లని గాలులు వేసవి తర్వాత స్వాగతించే ఉపశమనాన్ని అందిస్తాయి. అయినప్పటికీ, రుతుపవనాలు తేమను పెంచుతాయి మరియు వర్షపు నీటికి బహిర్గతం అవుడం వలన, ఇది మీ జుట్టును దెబ్బతీస్తుంది. గాలిలో అధిక తేమ వలన మీ జుట్టు చిట్లిపోవడం మరియు తెగిపోయే అవకాశం ఉంది.ఈ సమయంలో, వర్షం వల్ల మీ జుట్టు మరింత దెబ్బతినకుండా కాపాడుకోవడానికి రెగ్యులర్ హెయిర్ కేర్ రొటీన్ను పాటించడం చాలా ముఖ్యం. చిట్లిపోవడాన్ని నియంత్రించడానికి మరియు మీ జుట్టు యొక్క సహజ పోషణను రక్షించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో క్రమశిక్షణతో కూడిన హెయిర్ ఆయిలింగ్ ఒకటి. అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీ నిర్దిష్ట జుట్టు సమస్యల కోసం సరైన పదార్థాలు ఉన్న దాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. పారాచూట్ అడ్వాన్స్ అలోవెరా ఎన్రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ప్రయోజనాలను మిళితం చేసి, చిట్లిపోవటాన్ని నియంత్రించడం అలాగే మీ జుట్టును మృదువుగా చేయడంతో పాటు, వర్షాకాలంలో అత్యంత సాధారణ జుట్టు సమస్యలను కూడా ప్రభావ వంతంగా పరిష్కరిస్తుంది. అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ఈ ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగాలి (నిరాకరణ- టెక్నికల్ స్టడీ ఆధారంగా) చొచ్చుకుపోతుంది, దానితో మీ జుట్టును మృదువుగా చేస్తుంది అలాగే జుట్టు చిట్లిపోవటాన్ని నియంత్రిం చడంలో సహాయపడుతుంది. అలోవెరా వర్షాకాలంలో మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందింది. ఈ రెండింటిని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క అద్భుతమైన పోషణ మరియు అలోవెరా యొక్క కండిషనింగ్ ప్రయోజనాలు మృదువైన జుట్టును పొందడానికి మీకు సహాయపడతాయి, ఫలితంగా మీ జుట్టు మృదువుగా మరియు చక్కగా ఉంటుంది. ఇది మీకు కావలసిన విధంగా, అత్యంత సులభంగా మీ జుట్టును స్టైల్ చేసుకునే అవకాశాన్ని ఇస్తుంది. మీరు వారానికి 2-3 సార్లు హెయిర్ ఆయిల్ అప్లై చేయవచ్చు. మీ తలపై మరియు మీ జుట్టు కొనల వరకు సున్నితంగా మసాజ్ చేసుకొని, 30 నిమిషాల పాటు వదిలివేయండి. ఆ తర్వాత కడిగేయవచ్చు. కాబట్టి ఈ వర్షాకాలంలో, ఈ సింపుల్ మరియు అద్భుతమైన హెయిర్ కేర్ విధానంతో మీ జుట్టుకు అవసరమైన పోషణను అందించండి.

# జగన్ ఢిల్లీ దీక్షకు వ్యతిరేకంగా నిరసనలు

**- గతంలో దళితులపై జరిగిన హత్యలకు సమాదానం ఇవ్వాలి**




**ఎమ్మిగనూరు, జూలై 24 (ఆంధ్రపత్రిక):** జగన్ ఢిల్లీ దీక్షకు వ్యతిరేకంగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో తుమ్మల పల్లి కళా క్షేత్రం నుంచి భారీగా ర్యాలీ నిర్వహించి నిరసనలు వెల్లువెత్తారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ రాయలసీమ అధ్యక్షులు రంగయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వంలో జరిగిన దళితులపై జరిగిన హత్యలకు జగన్ సమాధానం చెప్పాలన్నారు. గత ఐదు సంవత్సరాలు కాలం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రావణా కష్టాంగా మార్చేసి ఎస్సీ ఎస్టీల బీసీ మైనార్టీల ప్రతి పక్షాలు పార్టీ నాయకులు అక్రమ కేసులు అరెస్టు లు చేయించడం మరిచి పోయారని విమర్శించారు. వర్గాలపై దాడులు, లైంగిక వేధింపులకు, హత్యలు, మానభంగాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు, ఆడపిల్లలు కిడ్నాప్‌లు, హుమన్ ట్రాపింగ్, మట్టి, ఇసుక మాఫియా. రౌడీ షీటర్స్ ఎమ్మెల్యేలు యంపీ గంజాయి, డ్రగ్స్, అమ్మేంచేవారని తెలుసుకోవాలన్నారు. వైసిపి నాయకులు డ్రైవర్ చంపిన డొరు డెలివరీ, దళితులు శిరోముండనం చేసిన వారన్నారు. తన తమ్ముడుతో సొంత బాబాయిని హత్య చేపించి మరణ కాండ ను సృష్టించారన్నారు. సమావేశాలు ఏర్పాటు చేయకుండా జీవో నెంబర్ 1 పెట్టవచ్చు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా పులివెందుల రాజారెడ్డి రాజ్యాంగం అమలులోకి తీసుకుని రావటం జరిగింది. ,ప్రతి పక్షాలు పార్టీ ఆఫీసులో దాడులు, శాంతిభద్రతలు తన గుప్పిటలో పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు చేయటం, ఆర్థిక ఆంధ్రప్రదేశ్‌గా ఆంధ్రప్రదేశ్ ను మద్యంద్రాప్రదేశ్ గా విద్యా ద్రాప్రదేశ్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను డ్రాగ్ ద్రాప్రదేశ్‌గా మార్చటం బాహ్యంగావుందన్నారు. వ్యవస్థలు అస్తవ్యస్తం కారకుడైన కానీసం 18 ఎమ్మెల్యేలు సీటు గెలవలేక ప్రతి పక్షం హెూదానీ కోల్పోయారు. కోర్టుకు వెళ్లిన హెూదా ఇవ్వమని అడగటం అప్రజాస్వామ్యం అన్నారు. ఐదు సంవత్సరాలు దాడులు శాంతిభద్రతల పై నెదపని నోరు ఎందుకు నెదపుతున్నారు అర్థం కావడం లేదన్నారు. ఏ మెహం పెట్టుకొని డిల్లీ వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాడులు జరుగుతున్నాయని గళం విప్పడం విడ్డూరంగా ఉందన్నారు.13అక్రమ కేసులు ఉన్న సత్యా హరిశ్చంద్రడు జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర పతి పాలనా పెట్టమని అడగటం హస్యంప్పాందం దెయ్యాలు వేదాలు వలిచినట్టూ ఉందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సమతా సైనిక్ దళ్ అధినేతలు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గంజాయి, రౌడీయిజాన్ని అరికట్టాలి



**గూడూరు,జూలై 24 (ఆంధ్రపత్రిక):** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హెూమ్ మినిష్టర్ ఛాంబర్ నందు హెూం మంత్రి వంగలపూడి అనిత నీ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం నందు రౌడీయిజంను ,గంజాయి, మత్తు పానియాల సరఫరాను అరికట్టాలన్నారు. లా అండ్ ఆర్డర్ సరిగా పనిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన హెూం మంత్రిని కోరారు అన్నారు. ఈయన వెంట నాయకులు వాటంబేడు శివకుమార్, గణపర్తి కిషోర్ నాయుడు,కేతంరెడ్డి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాదాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

**- రైస్ మిల్లర్లతో టిటిడి ఇఓ శ్యామల రావు**



**తిరుమల, జూలై 24 ఆంధ్రపత్రిక :** తిరుమలకు విచ్చేసే వేలాదిమంది భక్తులకు అందించే అన్నప్రసాదాల రుచిని పెంచేందుకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని టీటీడీ ఇఓ జె. శ్యామల రావు రైస్ మిల్లర్లను కోరారు. తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టీటీడీకి బియ్యం సరఫరా చేస్తున్న రైస్‌మిల్లర్లతో బుధవారం ఇఓ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బియ్యం సేకరణ సమయంలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించడంలో దోహదపడే అంశాలను ఇవ్వాలని కోరారు. తద్వారా టెండర్లకు ఆహ్వానించే సమయంలో వాటిని చేర్చవచ్చు అన్నారు. అన్నం రుచిని పెంపొందించేందుకు రైస్ మిల్లర్స్ పలు సూచనలు చేశారు. ఇందులో ముఖ్యంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదంలో వంట పరికరాలు దశాబ్దంన్నర కాలం నాటివి కావడంతో వాటి స్థానంలో అత్యాధునిక యంత్రాలను ఏర్పాటు చేయాలని ఈవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఇఓ స్పందిస్తూ ఇప్పటికే టీటీడీ ఈ విషయమై ఆలోచన చేసిందని, త్వరలో వంటశాలలను ఆధునీకరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మం, అన్నప్రసాదం డిప్యూటీ ఇఓ రాజేంద్రకు మార్, ప్రత్యేక అధికారి (కేటరింగ్) శాస్త్రి, ఈఈ ప్రొక్యూర్ మెంట్ మురళీకృష్ణ, ఏపీ, తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో ఎర్రచందనం దుంగలముఠా

**59 దుంగల స్వాధీనం**



**బద్వేలు,జూలై 24 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని పిపికుంట సమీప అటవీ ప్రాంతాన అక్రమంగా ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేయడంతోపాటు, తరలించేందుకు సిద్దంగా వుంచిన 59ఎర్ర చందనం దుంగలను, రవాణాకు వినియోగించే ఒక గూడ్స్ వాహనం, రెండు మోటార్ బైక్ లను స్వాధీనం చేసుకున్నామని, నలుగురు నిందితులు నెల్లూరు జిల్లా మర్రిపాడు, వింజమూరు మండలాలకు చెందిన వారిగా గుర్తించడమైందని, నిందితుల్లో ఇద్దరు అటవీసిబ్బంది కావడం విశేషమని మైదుకూరు డిఎస్పీ వెంకటేషులు తెలిపారు.ఈ మేరకు బుధవారం బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో బద్వేలు అర్బన్, రూరల్ సీఐలు యుగంధర్, విక్రమసింహ, బద్వేలు రూరల్, అట్లూరు ఎస్సైలు రవికుమార్, రాజులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకటేశులు మాట్లాడుతు కడప నెల్లూరు జిల్లా సరిహద్దు అటవీప్రాంతం నుంచి ఎర్రచందనం అక్రమరవాణ జరుగనుందని సమాచారము అందిందన్నారు.దీంతో ఆ ప్రాంతంలో గట్టి నిఘా వుంచడమైందని,ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి పీ.పీ.కుంట అటవీప్రాంతం రేగిమానుకుంట వద్ద ఎర్రచందనం దుంగలను తరలిస్తున్నారన్న సమాచారమందడముతో రూరల్ ఎస్సై రవికుమార్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని దాడిచేశారన్నారు.ఈ దాడిలో మర్రిపాడు మండలం చుంచులూరుకు చెందిన షేక్ రసూల్, అనంతపురం చెందిన పాలెం ప్రసాద్, తిమ్మానాయుడుపేటకు చెందిన ఆవులపోలు చిన్నయ్య, వింజమూరు మండలం ఎర్రబల్లిపాలెంకు చెందిన గుద్దేటి రామనాథరెడ్డి (వింజమూరు రామనాథరెడ్డి) లను అరెస్టుచేసి, తరలించేందుకు సిద్దంగా వుంచిన 56 ఎర్రచందనం దుంగలతోపాటు, దుంగలు రవాణచేసేందుకు వుంచిన గూడ్స్ వాహనం, ముద్దాయిలకు చెందిన రెండు మోటార్ సైకిలు , 6 సెల్ ఫొన్‌లను స్వాధీనం చేసుకోవడము జరిగిందన్నారు. కాగా అరెస్టు అయిన నిందితుల్లో ఇద్దరు,షేక్ రసూల్, పాలెం ప్రసాద్‌లు అటవీశాఖలో ప్రొటెక్షన్ వాచర్లుగా పనిచేస్తున్నారన్నారు. పోలీసుల రాకను గమనించిన మరి కొంతమంది పారిపోయారని, పరారైన వారిని గుర్తించి త్వరలో పట్టుకుంటామన్నారు.స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ సుమారు 14లక్షల 26వేల రూపా యలు వుంటుందన్నారు. సంఘటన స్థలంలో స్వాధీనం చేసుకున్న 3వాహనాల విలువ సుమారు 7లక్షల వరకు వుంటుందన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ ఎస్సై రవికుమార్, ఇతర సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రశంసించారన్నారు. ఎర్రచందనం అక్రమరవాణాకు పాల్పడిన, నరికినా, దాచినా, అందుకు ఏవిధంగా సహకరించిన అలాంటి వారి పై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి, వారిపై హిస్టరీ షీట్లు తెరుస్తా మని,పదేపదే ఇలాంటి నేరాలకు పాల్పడితే పిడి ఆక్ట్ అమలు చేస్తా మని హెచ్చరించారు. ప్రజలకెవరికైనా ఇలాంటి సమాచార మందితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,వారి వివరాలు గోప్యంగా, వుంచబడతాయన్నారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి వీసీ కృష్ణారెడ్డిని తొలగించే వరకు ఉద్యమం ఆగదు

**టిడిపి ప్రభుత్వానికి నైతికతలేదు**
**నిద్రావస్థలో విద్యాశాఖమంత్రి లోకేష్**
**రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు**
**వి జాన్సన్ బాబు, కె శివారెడ్డి**




**కడప,జూలై 24 (ఆంధ్రపత్రిక):** తీవ్ర లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణా రెడ్డిని వైవియు ఇంచార్జ్ విసిగా నియమించడం సిగ్గుచేటని తక్షణమే తొలగించాలని ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ లెనిన్ సెంటర్లో ఆందోళన చేపట్టారు ఇందులో పోలీసులు అత్యుత్సాహం వల్ల దాసరి భవన్ ముందే ఆందోళన మరింత తీవ్రతరంగా మారింది. ఈ సందర్భంగా ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షు , కార్యదర్శిలు వి జాన్సన్ బాబు,కె శివారెడ్డి లు మాట్లాడుతూ ఇన్చార్జి వీసిగా నియమింప బిడ్డ కృష్టా రెడ్డి గతంలో కృష్ణ యూనివర్సిటీలో రిజిస్టర్‌గా పనిచేసే రెండు సంవత్సరాలు అయినప్పటికీ తన రాజకీయ పలుకుబడితో మూడు సంవత్సరాలు పనిచేసి తన అవినీతి, లైంగిక దురాలవాట్ల వల్ల అక్కడ ఉన్న ఉద్యోగిలను విద్యార్థులను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఒకటిన్నర సంవత్సరానికే ప్రభుత్వం తనపై కమిటీ వేసి సస్పెండ్ చేసిందని చెప్పారు. అంతే కాకుండా యోగి వేమన యూనివర్సిటీలో ప్రిన్సిపాల్‌గా ఉండి తన వైఖరి ఏమాత్రం మార్చుకోకుండా అదే పద్ధతుల్లో వ్యవహరించిన తీరు స్పష్టంగా యూనివర్సిటీ మొత్తం గమనిం చిందన్నారు. కమిటీ వేసి విచారణలో ఆరోపణలు వాస్తవమని తేలడంతో వెంటనే ప్రిన్సిపాల్‌గా తొలిగించిందన్నారు. అయితే ప్రభుత్వం ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ సౌరబ్ గౌర్ ఇలాంటి ఆరోపణలు ఉన్న వ్యక్తిని ఇన్చార్జ్ వీసీగా నియమించడం తగదన్నారు ఆయన నియామకాన్ని ఏ విలువలతో,ఏ నియమ నిబంధనలతో నియమించిందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు దీనికి విద్యాశాఖ మంత్రి లోకేష్ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు విలువలతో కూడిన ప్రభుత్వమని చెప్పుకుంటున్న లోకేష్ దీనిపై దృష్టి సారించాలని సూచించారు. సంక్షేమ ప్రభుత్వమని లైంగిక వేధింపులున్న వ్యక్తిని యోగి వేమన యూనివర్సిటీ విలువలను ప్రతిష్టను వీసి కుర్చీ తో దిగడారచుతున్నరన్నారని మండి పడ్డారు. వెంటనే ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రెటరీ సౌరబ్ గౌర్ ఈ నియామకాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ విషయాన్ని గవర్నర్ దృష్టికి కూడా తీసుకుపోతామన్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి వలరాజు, రాష్ట కోశాధికారి సాయికుమార్, నాయకులు రంజిత్, జగదీష్, రంజిత్ జగదీష్ అయ్యప్ప సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



**మంత్రాలయం, జూలై 24 ఆంధ్రపత్రిక:** సర్వసభ్య సమావేశం లో సభ దృష్టికి వచ్చిన, వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అధికారులందరూ రాజకీయాలకు అతీతంగా పని చేయాలని మంత్రాలయం ఎంపీపీ వై. గిరిజమ్మ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జడ్పీటీసీ సభ్యులు మజ్జిగ గోవిందమ్మ, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో మునెప్ప, వ్యవసాయ సలహా మండలి బోర్డు అధ్యక్షులు సి. వి. విశ్వనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పెండింగు పనుల వివరాలను చదివి వినిపించారు. గ్రామాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ల వద్ద నీటిని సేకరించి పరిక్షలు నిర్వహించాలని శ్రీధర్ మూర్తి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వేద స్వరూప ని ఆదేశించారు. గృహ నిర్మాణానికి ఇసుక అవసరమైన వారు వాగుల్లో, వంకల్లో ఉచితంగా తొలుకొవచ్చునని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఇళ్ల పట్టాల స్థలాల భూమి పరిశీలన

### బూరుగుపూడి కాపవరంలో కలెక్టర్ ప్రశాంతి పర్యటన

**కోరుకొండ, జూలై 24 (ఆంధ్రపత్రిక):**కోరుకొండ మండలం కాపవరం, బూరుగుపూడి సమీపంలో ప్రభుత్వం పేద, నిరుపేద వర్గాలకు అందజేసిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంతి బుధవారం పరిశీలించారు. స్థానిక అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ఆవ భూములలో గృహ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణిపై ప్రజా ప్రతినిధులు తెలియ చేసిన అంశాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల పంపిణీ పథకంలో భాగంగా ఆవ ప్రాంతంలోని కాపవరం, బూరుగుపూడి గ్రామాల్లోని 361 ఎకరాల్లోని భూములను ఇళ్ల స్థలాల కోసం అర్జీ పెట్టుకున్న లబ్దిదారులకు పట్టాలని జారీ చెయ్యడం జరిగిందన్నారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆ సమావేశంలో భాగంగా పలువురు ప్రజా ప్రతినిధులు ఆవ భూములలో ఇళ్ల పట్టాల పంపిణి చెయ్యడం జరిగిందన్నారు. అక్కడ ఇళ్ల నిర్మాణాలకు అనుకూలత లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఆ ప్రాంతం ముంపుకు గురి అయ్యే అవకాశం ఉందని, కలెక్టర్ ను పరిశీలన చెయ్యాలని కోరడం జరిగిందన్నారు. ఆనేపథ్యంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆవ భూములు, ఇండ్ల స్థలాలు ముంపునకు గురి కాకుండా చూసేందుకు పరిశీలన చేసి, సమగ్ర సమాచారం సేకరించడం జరిగిందని, ఆమేరకు అధికారులు నివేదిక అందచేయాలని తెలిపారు. భవిష్యత్తులో ఈప్రాంతం ముంపునకు గురికాకుండా చూసేందుకు ఇరిగేషన్ శాఖ పరంగా చేపట్టవలసిన చర్యలపై క్షేత్ర స్థాయిలో సమీక్షించినట్లు తెలియచేసారు. రూట్ మ్యాప్ ను అధికారులు వివరించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో ఏ. చైత్రవర్షిణి, ఇరిగేషన్ డిఈ కే.ఆనందబాబు, కోరుకొండ తహాశీల్దార్ డి.రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## తిరుమలలో ఘనంగా పల్లవోత్సవం



**తిరుమల, జూలై 24 (ఆంధ్రపత్రిక):** తిరుమలలో బుధవారం పల్లవోత్సవం ఘనంగా జరిగింది. మైసూరు మహారాజు జయంతిని పురస్కరించుకుని టీటీడీ పల్లవోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఊరేగింపుగా కర్ణాటక సత్రానికి వేంచేపు చేశారు. మైసూర్ సంస్థానం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామి, అమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెష్కర్ శ్రీహరి, పడి కావలి ఏఈఓ మోహన్ రాజు, ఇతర అధికారులు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పల్లపు ప్రాంతంలో ఉన్న వారందరూ జాగ్రత్తగా ఉండండి



**అయినవిల్లి,జూలై 24 (ఆంధ్రపత్రిక):**వరద బాధితులకు వరద ప్రాంతంలో నష్టం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగినది. తాసిల్దార్ ప్రమ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో గోదావరి వరద ముంపుకు గురయ్యే అయినవిల్లి లంక, వీరవల్లి పాలెం, పొట్టిలంక, కొండకుదురు, తొత్తరమూడి, చింతల లంక, మడిపల్లి గ్రామంలో వరదకు గురి అయ్యే లంక గ్రామంలో ఈ గ్రామంలో ప్రజలను వరద ప్రమాదమునకు నష్టపోకుండా సిబ్బందిచే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కొత్తపేట ఆర్డిఓ మరియుపై అధికారుల యొక్క ఆదేశాను ప్రకారం అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆ గ్రామాల్లో పరిస్థితి పై ప్రజాప్రతినిధులతో చర్చించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు జంతు నష్టం, ప్రాణ నష్టం జరగకుండా, వరద బాధితులను ప్రత్యేక శిబిరము లకు తీసుకురావడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగినదని, స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మరియు ఎంపీ హరీష్ మాధుర్ వారి యొక్క సూచనలు కూడా పూర్తిగా పరిగణలోకి తీసుకొని, బాధితులను ఆదుకోవడం జరుగుతుందని, అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యం లో స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేయడం మరియు డిఆర్డిఏ పిడి, వరద ప్రత్యేక అధికారి, మరియు మండల ప్రత్యేక అధికారి వారి యొక్క ఆదేశానుసారం సిబ్బంది చే వరద సహాయ కమిటీలను వేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కూడా వరద బాధిత ప్రాంతంలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని, మండలంలో ఎంపీడీవో, పిఓపిఆర్డి, ఇరిగేషన్, మత్స్యశాఖ, వైద్య శాఖ ,పశు వైద్య శాఖ, వ్యవసాయశాఖ మరియు ఇతర శాఖ అధికారులు అందరూ కూడా పూర్తిగా వరద బాధిత ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన చేసి వరద బాధితులకు అందుబాటులో ఉన్నారని తెలిపినారు. అయినవిల్లి ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ మూర్తి, కార్యాలయ సిబ్బంది పూర్తిగా వరద బాధితులకు అందుబాటులో ఉండి, విధులు కేటాయించిన వారికి పూర్తి మానిటరింగ్ చేయు చున్నారని, రెవిన్యూ కార్యదర్శిలు మరియు పంచాయతీ కార్యదర్శులు వరద బాధితుల ఎటు వంటి ఇబ్బందులు లేకుండాపూర్తిగా పర్యవేక్షణ చేయుచున్నారని తెలిపినారు. మండల స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని తెలిపినారు. ఈరోజు భద్రాచలం వద్ద వరద తీవ్రత తగ్గుస్థాయిలో ఉంది. ధవలేశ్వరం వద్ద వరద తీవ్రత తగ్గలేదని కాబట్టి లంక గ్రామంలో వరద ప్రమాదము ఉన్నది, కావున అందరు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది వారి కేటాయించిన గ్రామాల్లో 24 గంటలు వరద బాధితులకు సేవలు అందించాలని తాసిల్దార్ డి.ఎల్ ప్రమద్వార తెలిపినారు.

## టీటీడీకి రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లు విరాళం



**తిరుమల, జూలై 24 (ఆంధ్రపత్రిక):** కలకత్తాకు చెందిన మోటోవోల్ట్ సిఇఓ తుషార్ చౌదరి బుధవారం రూ.2.45 లక్షలు విలువైన రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లను టీటీడీకి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట జెఇఓ వీరబ్రహ్మంకు మోటోవోల్ట్ సంస్థ ప్రతినిధులు స్కూటర్ తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## తిరుపతిలో ఎస్ఎస్ డి టోకెన్ల కౌంటర్లను జెఇఓ తనిఖీ



**తిరుమల, జూలై 24 (ఆంధ్రపత్రిక):** తిరుపతిలో శ్రీవారి భక్తుల కోసం టీటీడీ కేటాయిస్తున్న టైం స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్ డి) టోకెన్ల కౌంటర్లను జెఇఓ (విద్యా, ఆరోగ్యం) బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెఇఓ శ్రీనివాసంలోని ఎస్ఎస్ డి టోకెన్ల జారీ కౌంటర్లు, క్యూ లైన్ లను పరిశీలించారు. అనంతరం విష్ణు నివాసంలోని గదుల కేటాయింపు, ఎస్ఎస్ డి టోకెన్ల కౌంటర్లను, క్యూ లైన్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. జేఈఓ వెంట టీటీడీ సిఈ నాగేశ్వరరావు, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, విజిఓ బాలిరెడ్డి, ఈఈ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఇఓలు పార్వతి, భారతి తదితరులు ఉన్నారు.

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## నాగబాబుని కలిసిన పూల ప్రభాకర్



**ఐరాల,జూలై 24 ఆంధ్రపత్రిక:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన రాయలసీమ ఎలక్షన్ క్యాంపింగ్ సభ్యులు పూల ప్రభాకర్. మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. జిల్లాలో అనేక సమస్యలపై వివరించారు, మెగా ఫ్యామిలీకి ప్రజారాజ్యం పార్టీ నుంచి ఇప్పుడు జనసేన పార్టీ వరకు అండగా ఉన్న జనసేన నాయకులని తగిన ప్రాధాన్యత ఇచ్చి గుర్తిస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గ సమస్య క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. పార్టీకి అన్ని సామాజిక వర్గాలని, మెగా అభిమాని జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను గుర్తించే బాధ్యత తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. స్థానికంగా ఎమ్మెల్యేలతో జనసేన పార్టీ నాయకులకు ఏదైనా సమస్యలు వచ్చినయడల సమస్యను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఎలక్షన్ క్యాంపింగ్ సభ్యులు పూల ప్రభాకర్, నగిరి కొండేటి తరుణ్ పూల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## 30న శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆడికృత్తిక

**తిరుమల,జూలై 24 (ఆంధ్రపత్రిక):** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 30వ తేదీన ఆడికృత్తిక పర్వదినం జరగనుంది. ఈ సందర్భంగా ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.

## ఆగస్టు 1న కెమెరాల ఈ–వేలం

**తిరుమల, జూలై 24 (ఆంధ్రపత్రిక):** తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన కెమెరాలను ఆగస్టు 1న రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నారు. ఇందులో నైకాన్, కెనాన్, కొడాక్ తదితర కెమెరాలు ఉన్నాయి. ఉపయోగించిన /పాక్షికంగా దెబ్బతిన్న కెమెరాలు మొత్తం 10 లాట్లు ఈ-వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయం వేళల్లో, టిటిడి వెబ్‌సైట్ లేదా రాష్ట్ర ప్రభుత్వ పోర్టల్‌ను సంప్రదించవచ్చునని టిటిడి ఒక ప్రకటనలో తెలిపింది.

## నారా భువనేశ్వరిని కలిసిన వల్లేరు అమరనాథ నాయుడు



**యాదమరి,జూలై24 (ఆంధ్రపత్రిక):** కుప్పం నియోజకవర్గంలో పార్యటిస్తున్న నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా చిత్తూరు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు కలిశారు. ఈ మేరకు బుధవారం కుప్పం నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సతీమణి నారా భువనేశ్వరుని కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

### సంకటహర చతుర్థి సందర్భంగా

## ఆర్కే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత అన్న ప్రసాదం



**ఐరాల, జులై 24 ఆంధ్రపత్రిక:** ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు బుధవారం వైభవంగా సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించారు. బుధవారం ఆస్థాన మండపం నందు సంకటహర చతుర్థి వ్రతం ఉదయం, సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి మొక్కులను తీర్చుకున్నారు. సంకటహర చతుర్థి సందర్భంగా ఆర్కే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భక్తులకు స్థానికులకు ట్రస్టు ద్వారా ఉచిత అన్న ప్రసాదం పంపిణీ చేసిన ఆర్కే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్ రాజ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు, ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేటాయించిన నిధులతో సువర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడటం కాయం



**ఐరాల, జూన్ 24 ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా ఐరాల మండలం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనా పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకుల కృషితో ఆంధ్ర ప్రదేశ్ కి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లొ అధిక నిధులు రావడానికి కృషి చేసి నందుకు రాష్ట్ర ప్రజలు తరుపున ఏపీ శివయ్య ధన్య వాదాలు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశము మరియు రాష్ట్రాలు అనేక రంగాలలో అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాయి అని ఏపీ శివయ్య తెలిపారు. బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం విజయం సాధించింది అని ఏపీ శివయ్య తెలిపారు. గౌరవనీయులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నికల ముందు మరియు తరువాత చేస్తున్నా కృషికి రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ కొసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఏమి చేయడానికీ అయన జనసైనికులు, వీర మహిళలు ఇతర జనసేన నాయకులూ మెగా అభిమానులు సిద్ధంగా ఉన్నారు అని ఏపీ శివయ్య తెలిపారు.

## కబ్జా చేశారు మా స్థలాలు ఇప్పించండి



**చౌడేపల్లి,జూలై24(ఆంధ్రపత్రిక):** మా స్థలాలు కబ్జాకు గురయ్యాయి వాటిని రక్షించి మాకు ఇప్పించాలంటూ ఆమినిగుంటకు చెందిన దళితులు మొరపెట్టుకుంటున్నారు. బాధితుల కథనం మేరకు. మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమినిగుంటకు చెందిన 18 మంది దళితులకు 1983లో 744/2 741/2 సర్వే నంబరు నందు ఒక్కొక్కరికి 5 సెంట్లు చొప్పున ఇందిరమ్మ స్థలాలు మంజూరు చేశారు. అయితే 1995 లో 18 మందికి అదే సర్వే నంబర్ల నందు 2.5 సెంట్ల స్థలాన్ని పంపిణీ చేశారు. ఆయా స్థలాల్లో లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకున్నారు. అయితే కొందరు కబ్జాదారులు తమ స్థలాలను ఆక్రమించుకున్నారని, వెంకటరమణ, ఈశ్వరమ్మ, గుర్రప్ప, మంగమ్మ వెంకటప్పలు తెలిపారు.సంబంధిత అధికారులు తమ ఇళ్ల స్థలాలు ఇప్పించి న్యాయం చేయాలనివారు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



**సోమల, జూలై 24(ఆంధ్రపత్రిక):** సోమల మండలం లోని ఎస్.నడింపల్లి పం. కరక మంద గ్రామంలో శ్రీశ్రీ చెన్న మల్లయ్య తాత వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలి రోజు వేద పండితులు వై.సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గణ పతి హెూమాలు ,కళశ స్థాపన హెూమాలను సాంప్రదాయ పద్ధతుల తో భక్తులమధ్య ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోభక్తులు పూజది కార్యక్రమలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తమ మొక్కులు తీర్చుకున్నారు.భక్తులుకు వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్. వెంకట రమణ ,వైస్.ఎం.పి.పి.ప్రభాకర్, అమర నాథ్ గ్రామ పెద్దలు నిర్వాహకులు పాల్గొన్నారు. గురువారం ఉదయం జరుగు శ్రీ శ్రీ శ్రీ చెన్న మల్లయ్య తాతా విగ్రహ ప్రతిష్ఠ హెూమాలు ,ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలిపారు.

### పేదల భూములను వైసిపి నాయకుల పేరున మార్చిన

## రెవిన్యూ అధికారులు



**బంగారుపాళ్యం-జూలై 24(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాల్యం మండలం కల్లూరుపల్లి రెవిన్యూ పరిధిలో కాటప్పగారిపల్లి పంచాయతీ ఎద్దులవారిపల్లి గ్రామంలో రెవిన్యూ అధికారుల నిర్వాకంతో భూరికార్డులలో రైతుల పేర్లు తారుమారయ్యాయి. కల్లూరుపల్లి రెవిన్యూలో వసంతపురానికి చెందిన జానకమ్మ పత్రిక ముఖంగా తన గోడును వెల్లబోసుకున్నారు.గత 38 సంవత్సరాల క్రితం తన భర్త సుబ్రహ్మణ్యం పేరిట సర్వేనెంబర్ 367/4లో 63 సెంట్లు భూమిని ప్రభుత్వం మంజూరు చేసిందని,అప్పటి నుండి ఆ భూమిని మేము సాగు చేసుకుంటూ ఉన్నామని తెలిపారు.కొంతకాలం క్రితం తన భర్త సుబ్రహ్మణ్యం అనారోగ్య కారణాలతో మరణించడంతో ఆ భూమి సాగు చేయకుండా బీడుగా ఉంచామని తెలిపారు.సుబ్రహ్మణ్యం భార్య అయిన జానకమ్మ ప్రస్తుతం ఆ భూమిని ఎద్దులవారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సాంబయ్య రెవిన్యూ అధికారులను మభ్యపెట్టి తన భర్త సుబ్రహ్మణ్యం పేరిట పట్టాను కలిగి ఉన్నప్పటికీ కూడా ఆన్లైన్ రికార్డులలో తన కుటుంబ సభ్యుల పేరున మార్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది.రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యమో లేక అధికార ధర్పానికి తలవంచడమో కానీ తనకు తగున్యాయం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. లేనిపక్షంలో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయపోరాటం చేస్తానని తెలిపింది.

## ఈచర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వృద్ధుడు మృతి



**బంగారుపాళ్యం-జూలై 24 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా,బంగారుపాల్యంమండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఈచర్ వాహనము టీవీఎస్ వాహనములో పలమనేరు మండలం బొమ్మి దొడ్డి గ్రామానికి చెందిన ఎన్. గోవిందరెడ్డి వయస్సు 69 సం తండ్రి( లేట్ )చెంగారెడ్డి అను అతను తన కుమార్తె బంగారుపాళ్యం మండలం కల్లూరుపల్లి గ్రామానికి చెందిన రేణుక ఇంటికి బుధవారం వెలుచుండగా ఢీకొనడంతో ప్రమాదం జరిగినది.గాయపడిన వ్యక్తిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళే సరికి చనిపోవడం జరిగినది. బుధవారం సాయంత్రం పోస్టుమార్టం అనంతరం శవాన్ని పోలీసులు అతని బంధువులకు అప్పజెప్పడం జరిగింది.ఈ కేసును బంగారు పాళ్యం పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లికార్జున్ దర్యాప్తు చేశారు.

# శ్రావణ మాసఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయండి.**
**హాజరైన మంత్రాలయం టిడిపి ఇన్చార్జి సోదరులు రామక్రిష్ణ రెడ్డి**
**ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**మంత్రాలయం, జూలై 24 (ఆంధ్రపత్రిక):** మంత్రాలయం నియోజకవర్గంలో పరిధిలోని కౌటాళం మండలంలో ఉన్న ప్రముఖ దేవాలయం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (ఉరుకుంద ఈరన్న) శ్రావణమాసం ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో 2024 శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయ సమావేశం సబ్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...ఆగస్టు 05 నుండి సెప్టెం బర్ 03 వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు ఊరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రవాణా సౌకర్యంకు ముఖ్యమైన రోడ్లను గుంతలుంటే వాటిని పూడ్చివేసి మరమ్మత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి కు ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతతో పాటు బారికేడ్లు, సిసి ఫుటేజ్ కెమెరా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ఉత్సవాలను విజయవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానము వారి 2024 శ్రావణ మాస ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అదనపు పార్కింగ్ కోసం పలు ప్రదేశాలను పరిశీలించారు. అంతకుముందు ఊరుకుంద ఈరన్న స్వామి దర్శించుకునేందుకు వచ్చిన సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, వారికి ముందుగా ఆలయ పెద్దలు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ ఊరుకుంద ఈరన్న స్వామి మూల బృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయం వారు శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమానికి ఎండోమెంట్ ఈవో వెంకటేష్, తాసిల్దార్ అలెగ్జాండర్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ బాలమురళి, సీఐ ప్రసాద్, సెబ్ సీఐ విన్ని లత, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శివ నాగేశ్వరరావు సంబంధిత అధికారులు తదిరులు పాల్గొన్నారు.

# గూడూరు సమస్యలను పరిష్కరించండి

**- పురపాలక కమిషనర్‌కి వినతిపత్రం అందజేసిన టీడీపీ నాయకులు**



**గూడూరు,జూలై 24 (ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణ పరిధిలో నెల కొని ఉన్న ప్రధాన సమస్యలను గూడూరు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెంచురామయ్య తెలిపారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని మున్సిపల్ శాఖ కార్యాలయంలో టిడిపి నాయకులు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఎన్.డి. ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గూడూరు ఎమ్మెల్యేగా స్థానిక సునీల్ కుమార్ విజయం సాధించడంతో గూడూరు నియోజకవర్గ పరిధిలో నెలకొనే ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో గూడూరు పట్టణ టిడిపి కమిటీ నాయకులు పట్టణ పరిధిలో పర్యటించి నెలకొని ఉన్న సమస్యలను గుర్తించారు . ఈ క్రమంలో పట్టణ టిడిపి నాయకులు గూడూరు పట్టణంలోని మున్సిపల్ శాఖ కార్యాలయంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావును కలిసి వారు గుర్తించిన ప్రధాన సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెంచురామయ్య మాట్లాడు తూ గూడూరు పట్టణ పరిధిలోని శివారు ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు లేక ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు అదే విధంగా పట్టణ పరిధిలో ఉన్న కాలువల్లో సిల్టు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని మరియు దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కమిషనర్ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు టిడిపి నాయకులు ఇజ్రాయిల్ కుమార్, అబ్దుల్ రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్‌పై హర్షం

**బిజెపి జిల్లా కార్యదర్శి గూడూర్ రవికుమార్ రెడ్డి**




**నందికొట్కూర్, జూలై 24 ఆంధ్రపత్రిక :** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఒక్కసారిగా 15 వేల కోట్లు బడ్జెట్ను కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో నిధులువిడుదల, చేయడంపై బిజెపి జిల్లా కార్యదర్శి, గూడూరు రవికుమార్ రెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని, బిజెపి పార్టీ కార్యాలయంలో, ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా కార్య దర్శి రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూటికి నూరు శాతం అండగా ఉంటుందన్నారు. ఈ బడ్జెట్లో విడుదల చేసినటువంటి ఈ నిధులే సాక్ష్యం,అన్నారు, అలాగే రాయలసీమ అభివృద్ధి జరగాలని చెప్పేసి, రాయలసీమ ముద్దుబిడ్డ, నంద్యాలపార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి కృషితో రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించడం జరిగింది అనీ అన్నారు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశలో పోలవరం పూర్తి చేయడం,విశాఖ స్టీల్ పాయింట్ ముందుకు తీసుకు వెళ్లడం పూర్తిగా కేంద్రం బాధ్యతగా వహించి, భారీ ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. అని ఆయన తెలిపారు. గతంలో ఇంత భారీ ఎత్తున నిధులు అనేది కేటాయించిన సందర్భం లేదు, కేవలం ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి అనే ఒక ఆలోచనతో కేంద్ర పెద్దలు నిర్ణయం తీసుకొని మరి ఆంధ్రప్రదేశ్‌కు ఈరోజు ఇంత భారీ మొత్తాన నిధులు విడుదల చేసినందుకు నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ తరఫున దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, భారతీయ జనతా పార్టీ, జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు, తెలిపారు.

# దేశంలోని ఎన్డీఏ పాలనలో జరుగుతున్న మూక దాడులకు అడ్డుకట్ట వేయాలి




**హిందూపురం, జూలై 24 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశంలో ముస్లింలపై జరుగుతున్న మూకదారడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాసీబ్ పై మూక దాడులు మరింత పెరగడం జరిగిందని తెలిపారు. లోక్ సభ ఫలితాల తర్వాత 8 హత్యలు 6 మూక దాడులు చట్ట విరుద్ధంగా బుల్డోజర్ తో మూడు ఇల్లు కూల్చివేత చేయడం జరిగిందని, అయినప్పటికీ ఈ దాడులు నిర్వహించిన దుండగులపై ఎటువంటి చర్య నిర్వహించకపోవడం చాలా విచారకరమని, కేంద్ర హెూంమంత్రి దీనిపై వెంటనే స్పందించి నిందితులకు కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఇండియా కూటమి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గత పార్లమెంట్ సమావేశంలో దేశ ప్రజలను ఉద్దేశించి హిందూమతంలోని శివుని ఆజ్ఞ దరావోమత్‌అని ఉందని దేశ ప్రజలు ఇక భయపడాల్సిన అవసరం లేదన్నట్టు తెలపడం జరిగింది. కానీ ఈ సంఘ్ పరివార్ వారు చేస్తున్న మూకదారడుల గురించి పార్లమెంట్లో ఎందుకు మాట్లాడటం లేదు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న ఈ సో కాల్ సెక్యులర్ పార్టీలు ముస్లింలపై జరుగుతున్న దాడులపై ఎందుకు స్పందించటం లేదని ఎవరితో భయపడుతున్నారు. ముస్లింలపై వివక్షను మానుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. సంఘ్ పరివార్ యొక్క ఆగడాలకు అడ్డుకట్ట వేసే విధంగా కఠిన చర్యలు, చట్టాలను రూపొందించాలని దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ దేశవ్యాప్త గా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా హిందూపూర్ పట్టణ అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమం ద్వారా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హసీబ్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ హబీబ్, సెక్రెటరీ మౌలనా అమ్జాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువాకి ఘన నివాళి



**గూడూరు, జూలై 24 (ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని సి.ఐ. టీ.యు కార్యాలయంలో గుర్రం జాషువా 53వ వర్ధంతి సభ బుధవారం గూడూరు కె.వి.పి. ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి కె.వి.పి. ఎస్ పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్ సభ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి. ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ జాషువా సమాజంలోని సామాజిక రుగ్మతలను తన కలంతో ఎదురు కొన్నారని కొనియాడారు. యువత జాషువా ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్ యాదగిరి సి.ఐ. టి.యు నాయకులు శ్రీనివాసులు, సురేష్, పూట్టా శంకరయ్య, బి.వి.రమణయ్య, రామి రెడ్డి, పామంజి మణి, బి.చంద్రయ్య, శేఖరాచారి, డాక్టర్ చంద్ర హాస్ , ఎంబెటి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**హిందూపురం, జూలై 24 (ఆంధ్రపత్రిక):** హిందూపురం రూరల్ మండలంలోని మలుగూరు రైతు సేవా కేంద్రం పరిధిలో సరస్వతమ్మ అనే రైతు మొక్కజొన్న పొలమును వ్యవసాయ అధికారులు సందర్శించడం జరిగింది. ఈ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు బాగా ఆశించినది. వీటి వలన మొక్క దిగుబడి 20 నుండి 30 శాతం వరకు దిగుబడులు తగ్గుతాయన్నారు. కావున వీటి నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు లేక కోరాజిన్ 60 గ్రాములు నీటిలో కలిపి ఒక ఎకరానికి మొక్క సుడులలో పడేవిధంగా పిచికారి చేయాలన్నారు. అలాగే కలుపు సమస్య ఎక్కువగా ఉన్నదని, వీటి నివారణకు పంటవేసిన 20 రోజుల నుండి 30 రోజుల లోపల భూమిలో తేమ ఉన్నప్పుడు టోప్రామీజోన్ లేక టెంబోట్రైన్ మందును ( పోస్ట్ ఎమర్జెన్సీ వీడి సైడ్ ) పిచికారి చేసినట్లయితే కలుపు సమస్యను నివారించి అధిక దిగుబడి సాధించడానికి ఉపయోగపడతాదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. సురేంద్రనాయక్, రైతు సేవా కేంద్ర సిబ్బంది కృష్ణ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం, జూలై 24 (ఆంధ్రపత్రిక):**పట్టణంలోని మార్కెట్ గాంధీ సర్కిల్ ఎదురుగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి మార్కెట్ హెూల్సేల్ వ్యాపారస్తుడు బిఎస్ఎన్ సూర్యనారాయణ వారి కుమారుడు భరత్ శాశ్వత ట్రస్టీలుగా రూ. 2,22,222 రూ విరాళం కమిటీ సభ్యులకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, ఉపాధ్యక్షులు రఘునాథ్, టీవీ రామాంజనేయులు, కమిటీ సభ్యులు ఆకుల సూర్యనారాయణ, నారాయణ, ఇంజనీర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి




**గుంతకల్లు, జూలై 24 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మహిళల, బాలికల, పై ఆఘాత్యాలను ఆరికట్టి ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతకల్లులో బుధవారం విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మహిళలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థినిలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని నిర్భయ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వై టి సి రమేష్ పేర్కొన్నారు. ఈ నిరసన ర్యాలీ గుంతకల్ పట్టణంలో పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో ప్రారంభమై వేలాదిమంది విద్యార్థులతో ఎన్టీఆర్ కూడలి వరకు మహిళలకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని మహిళల మీద జరుగుతున్న దాడులు నివారించాలని నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకురాలు కన్వీనర్ రజిత, పవిత్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వెంకటేష్, శివ, సోము, గణేష్, పట్టణ నాయకులు కిషోర్,జాకీరు, బాబి, సమీర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శివ సర్కిల్లో జంక్షన్ అభివృద్ధిపై సర్వే



**ఎమ్మిగనూరు, జూలై 24 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని శివ సర్కిల్లో జంక్షన్ అభివృద్ధి నిమిత్తం సర్వే మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఉద్దేశంతో ప్రదాన కూడలిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి గోపాల క్రిష్ణ డి.ఈ.ఈ నీరజ. టౌన్ సర్వేయర్ నాగేంద్ర. ప్లానింగ్ సెక్రెటరీ లు హరీష్, సునీల్, మద్దిలేటి, బడేసాబ్, ఖురేషి పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి



**గూడూరు,జూలై 24 (ఆంధ్రపత్రిక):** మనకు ఉన్నంతలో పేదలకు సేవా కార్యక్రమాలు చేసే మనస్తత్వాన్ని ప్రతి ఒక్క రూ అలవర్చుకోవాలని ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి అన్నారు. గూడూ రు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో మాజీ ఇన్నర్ వీల్ క్లబ్ గూడూరు శాఖ అధ్యక్షురాలు జీవని తండ్రి వర్ధంతి సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ నేటి కార్యక్రమానికి దాతగా వ్యవహరిస్తున్న జీవని గత ఆరు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఇదే తరహాలో తమ క్లబ్బుల్లో ఉన్న సభ్యులు పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ తనూజ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలో రాజకీయ హత్యలు.. దాడులు..

**-నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి దీపిక వేణురెడ్డి**




**హిందూపురం, జూలై 24 (ఆంధ్రపత్రిక):** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు నిరసనగా, హత్యా రాజకీయాలను ఖండిస్తూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీపిక వేణురెడ్డిలు పాల్గొని మాట్లాడారు.



**పాలసముద్రం, జూలై 24 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి వాసు నాయుడు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యదర్శి రవి నాయుడు, బాలాజీ నాయుడు సచివాలయం నందు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్‌ని, మరియు గోరంట్ల బుచ్చయ్య చౌదరిని గౌరవప్రదంగా కలిశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం



## టీడీపీ నాయకులతో భువనేశ్వరి భేటి





**కుప్పం,జూలై 17 (ఆంధ్రపత్రిక):** కుప్పంలోని టీడీపీ నాయకులతో సీఎం చంద్రబాబు సతీమణి బేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో కుప్పం నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో 12వేలు మెజార్టీ వచ్చింది...2019లో 10వేల ఓట్లే మెజార్టీ వచ్చింది. మున్సిపాలిటీలోని 40 డివిజన్లలో మంచి మెజార్టీ వచ్చిన ఒక డివిజన్‌ను దత్తత తీసుకోవాలి. వైసీపీ నాయకులు ఓటర్లను అనేక ప్రలోభాలకు గురిచేశారు. అయినా మేం కష్టపడి ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడాం. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పూర్తిగా కుప్పం నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చంద్రబాబును ఓడించాలని ప్రయత్నం చేశాడు. కుప్పం కార్యకర్తలపై అక్రమంగా హత్యాయత్నం, హత్య కేసులు పెట్టి వేధించారు. మమ్మల్ని, ఓటర్లను బెదిరించాడు. మేం ఒకానొక స్థాయిలో నిరాశకు గురయ్యినప్పటికీ, తేరుకుని ఎన్నికల కురుక్షేత్రంలో గెలుపును సాధించాం. ఎమ్మెల్సీ శ్రీకాంత్ యువతను పెద్దఎత్తున ప్రోత్సహించి, పెద్దిరెడ్డి ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు మమ్మల్ని ముందుకు నడిపించారని పార్టీ కార్యకర్తలు, నాయకులు అన్నారు.నారా భువనేశ్వరి మాట్లాడుతూ గత ఐదేళ్లు టీడీపీ కార్యకర్తలు కుప్పంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్టీకోసం మీ జీవితాలను త్యాగం చేశారు. నందం సుబ్బయ్య అనే టీడీపీ కార్యకర్త అదేవిధంగా, తోట చంద్రయ్యలను వైసీపీ నాయకులు జై వైసీపీ అని అనలేదని, జై జగన్ అనలేదని పీక కోసి చంపారు. ఎంతో మంది టీడీపీ కార్యకర్తలు తమ ప్రాణాలను పార్టీకోసం పణంగా పెట్టారు. వారందరికీ నా జోహార్లు సమర్పించుకుంటున్నానన్నారు. పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుంది. కష్టాలు ఎదుర్కొన్న పార్టీ కార్యకర్తలకు పార్టీ అన్ని వేళలా అండగా నిలబడుతామని హామీ ఇచ్చారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ఆస్ట్రేలియా హై కమిషనర్ భేటీ



**మంగళగిరి,జూలై 24 (ఆంధ్రపత్రిక):**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ బుధవారం సాయంత్రం మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫిలిప్ గ్రీన్‌ని సత్కరించి, కూరగాయలతో కూడిన బొకే అందచేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించా రు. రాష్ట్రం నుంచి ఉన్నత విద్యకు ఆస్ట్రేలియా వెళ్ళే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, ఆ దేశంలో ఉన్న విద్యావకాశాలు, విద్యా సంస్థల వివరాలను తెలియచేసేందుకు తగిన గైడెన్స్ అందించాలని ఈ చర్చల్లో పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. అందుకు ఆస్ట్రేలియా హై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సల్ జనరల్ సిలై జాకి, ఆస్ట్రేలియా హై కమిషన్ ఎకనామిక్ కౌన్సిలర్ జూలియన్ స్టోర్మ్, ఆస్ట్రేలియా హై కమిషన్ అగ్రికల్చర్ కౌన్సిలర్ కిరణ్ కరమిల్ పాల్గొన్నారు.

# వైసిపికి షాక్



### రాజీనామా చేసిన కిలారి రోశయ్య

**గుంటూరు, జూలై 24 (ఆంధ్రపత్రిక):**గుంటూరు జిల్లాలో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య రాజీనామా చేశారు. గుంటూరులో తన అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వైసిపిపై రోశయ్య తీవ్ర విమర్శలు చేశారు.వైసిపి కొందరు వ్యక్తుల చేతుల్లోనే నడుస్తోంది. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉండదు. ఉమ్మారెడ్డి అనుభవాన్ని వినియోగించుకోలేదు. మండలిలో ప్రతిపక్ష నేత విషయంలో కనీసం చర్చించలేదు. మండలిలో చైర్మన్ అన్నారు.. ప్రతిపక్ష నేతగా కూడాఉమ్మారెడ్డికి అవకాశం ఇవ్వలేదు. గుంటూరు నుంచి ఎంపీ అభ్యర్థిగా నన్ను నిలబెట్టారు. కొందరు మానసికంగా కుంగదీశారు. ఎన్నికల తర్వాత కూడా వారి ఇష్టాలతోనే పార్టీని నడుపుతున్నారు. వైసిపిలో నేను కొనసాగలేను అని రోశయ్య స్పష్టం చేశారు.

# నిధులు స్వాహాపై విచారణ



### సర్పంచ్ సంతకం ఫోర్జరీ
### ఆదేశించిన డిప్యూటీ సీఎం పవన్
### ఎన్డీయే పాలనలో పంచాయతీలను బలోపేతం చేస్తాం: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి, జూలై 24 (ఆంధ్రపత్రిక):**నెల్లూరు జిల్లా ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి సంతకాన్ని ఫోర్జరీ చేసి పంచాయతీ నిధులు స్వాహా చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా సర్పంచ్‌ను కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అతని అనుచరులు తన సంతకాలు ఫోర్జరీ చేసి దూషించారంటూ మహిళా సర్పంచ్ లక్ష్మి.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో అసెంబ్లీ వద్దకు వెళ్లి డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులను నామ మాత్రం చేసిన వైసీపీ పాలకులు, వారి అనుచరులు పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని డిప్యూటీ సీఎం మండిపడ్డారు. ఎన్డీయే పాలనలో కచ్చితంగా పంచాయతీలను బలోపేతం చేస్తామని అన్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ నాయకులు మహిళా సర్పంచ్‌ను బెదిరించి, కుల దూషణ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ బూదూరు లక్ష్మి తనకు ఫిర్యాదు చేసినట్లు పవన్ చెప్పారు. ఆమె సంతకం ఫోర్జరీ చేసి కోట్ల రూపాయలు స్వాహా చేసిన ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ లక్ష్మి ఐదేళ్ల పాలనలో ఎన్నో ఇబ్బందులు, అవమానాలు పడిన విషయం ఆమె మాటల్లో తెలుస్తోందని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఆమెను మాజీ మంత్రితో కుమ్మక్కై వైకాపా నాయకులు, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కులదూషణ చేసి వేధింపులకు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు. ఊరి నుంచి వెళ్లిపోవాలని బాధితురాలిని బెదిరించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్జరీ సంతకాలు చేసి నిధులు స్వాహా చేశారని, దీనిపై వెంటనే పూర్తి వివరాలు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి న్యాయం చేస్తామని మహిళా సర్పంచ్‌కు హామీ ఇచ్చారు.

# టీడీఆర్ బాండ్లలో భారీ కుంభకోణం



### రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ

**అమరావతి, జూలై 24 (ఆంధ్రపత్రిక):**టీడీఆర్ బాండ్లకు సంబంధించి ఒక్క తణుకులోనే రూ.700 కోట్ల మేర అవినీతి జరిగిందని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. రాష్ట్రంలో తణుకు, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందన్నారు. 'టౌన్ ప్లానింగ్ విషయంలో 2014-19 మధ్య కాలంలో ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. కానీ, గత ప్రభుత్వ హయాంలో టీడీఆర్ బాండ్ల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. తణుకులో 29 బాండ్లు ఇచ్చారు. వీటిలో అన్నీ అవకతవకలే జరిగాయి. గజాల కింద లెక్కలు వేయాల్సి ఉండగా.. ఎకరాల చొప్పున లెక్క లేసి బాండ్లలో అవకతవకలకు పాల్పడ్డారు. 1:200 నిష్పత్తిలో ఇవ్వాల్సింది 1:400 నిష్పత్తిలో ఇచ్చారు. విలువలూ పెంచేశారు. ఇదో పెద్ద కుంభకోణం దీని వల్ల ముగ్గురు సస్పెండ్ అయ్యారు. టీడీఆర్ బాండ్ల విష యంలో అవినీతి ఇలా కూడా చేస్తారా? అని ఆశ్చర్యం కలిగే రీతిలో స్కామ్ జరిగింది. రూ.వందల కోట్ల అవినీతి జరిగింది. గుంటూరులోనూ ఇదే తరహా లో వాల్యుయేషన్‌లో తేడాలు చూపించారు. 9 వేల గజాలు అయితే 20 వేల గజాలకు లెక్కలేసి టీడీఆర్ బాండ్లలో చూపించారు. ఈ స్కామ్ విషయంలో సీఎం చంద్రబాబుతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులూ చేయొద్దని అధికారులకు స్పష్టంగా చెప్పామని మంత్రి నారాయణ వెల్లడించారు.

# రాజధాని నిర్మాణాలపై కీలక నిర్ణయం

### నిలిచిపోయిన నిర్మాణాలపై టెక్నికల్ కమిటీ ఏర్పాటు



**అమరావతి, జూలై 24 (ఆంధ్రపత్రిక):**రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలో నిలిచిపోయిన నిర్మాణాల స్థితిగతులపై సాంకేతిక నిపుణులతో కమిటీని నియమించింది. వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది. ప్రజారోగ్యశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ చైర్మన్‌గా సాంకేతిక కమిటీని నియమించింది. కమిటీలో సభ్యులుగా రహదారులు భవనాలు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ సీపీడీసీఎల్, ఏపీ సీఆర్డీఏ, ఏడీసీ సంస్థలకు చెందిన చీఫ్ ఇంజనీర్లు ఉన్నారు. ఇక, విజిలెన్స్ ఎన్ ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ నుంచి ప్రతినిధిని కూడా కమిటీలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. రాజధాని ప్రాంతంలో చేపట్టి వేర్వేరు నిర్మాణాలను పరిశీలించాలని సాంకేతిక కమిటీకి ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. నిలిచిపోయిన నిర్మాణ పనులు ఎక్కడి నుంచి ప్రారంభించాలన్న అంశంపై సూచనలు చేయాలని సాంకేతిక కమిటీకి ఆదేశాలు ఇచ్చింది. దీంతో రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి. వివిధ నిర్మాణాల పటిష్టత.. స్థితిగతులను తెలుసుకుని.. ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది సాంకేతిక కమిటీ.. రాజధాని అమరావతిలో రహదారుల విధ్వంసం, పైపులైన్లు తదితర అంశాలను కూడా సాంకేతిక కమిటీ పరిశీలించనుంది.

# ల్యాండిటైటిలింగ్ యాక్ట్ రద్దు

### అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం
### మంచిచెడులపై చర్చించిన సభ
### ఇది భయంకరమైన చట్టం
### పౌరుల ఆస్తి, హక్కులు మింగేసే వాళ్లు
### చాలా వరకు భూ వివాదాలు పెరిగిపోయాయి
### ఎప్పుడూ చూడని భూ ఫిర్యాదులు వస్తున్నాయి
### సీఎం చంద్రబాబు



**అమరావతి, జూలై 24 (ఆంధ్రపత్రిక):** వైసీపీ తీసుకొచ్చిన ల్యాండిటైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ రద్దు ప్రతిపాదనను రెవెన్యూపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ సభలోప్రవేశ పెట్టారు. దీనిపై మాట్లాడిన మంత్రి... భూమితో ప్రజలకు ఉండే అనుబంధాన్ని దూరం చేసేందుకు నియంత తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించారు. ఐదేళుగా చేసిన ఎన్నో ప్రభుత్వ భూములు దోచుకున్న వైసీపీ నేతలు, తర్వాత అధికారంలోకి వస్తే ప్రైవేటు భూములుకూడా లాక్కునేందుకు ఈ చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ బిల్లుపై మాట్లాడిన సీఎం చంద్రబాబు' ఇది భయంకరమైన చట్టం. ఏమాత్రం ఆలోచించకుండా చట్టాన్ని తీసుకురావడంతో చాలా సమస్యలు వచ్చాయి. ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే.. పౌరుల ఆస్తి హక్కులు మింగేసే వాళ్లు. ఇప్పటికే చాలా వరకు భూ వివాదాలు పెరిగిపోయాయి. నేను కుప్పంలో ఇప్పటి వరకు ఎప్పుడూ చూడని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఐదేళ్లలో అంతటి దారుణాలు చేశారు. 22ఏ ప్రకారం ఎవరిదైనా భూమిని ప్రభుత్వ భూమిగా మార్చేస్తారు. తర్వాత సెటిల్ మెంట్ చేస్తారు. ఒక వేళ భూ యజమానులు వీళ్ల ఒప్పందాలకు అంగీకరిస్తే దాన్ని ప్రైవేటు భూములుగా మార్చేస్తారు. సెంటిమెంట్‌గా వస్తున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్త కాలు ఇస్తారు. అలాంటి భూములపై సీఎం ఫొటో వేయడం దుర్మార్గం. ప్రజల్లో ఆవేశం ఉన్నా ఏం చేయలేకపోయారు. భూ సర్వేపేరుతో డబ్బులు ఖర్చు పెట్టి వివాదాలు పెంచారు. వీటన్నింటిపై పూర్తిగా స్టడీ చేసిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటాం అన్నారు. అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనిపై నిరసన తెలియజేస్తే కనీసం పునరాలోచిస్తామన్న మాట కూడా మాట్లాడలేదు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తులు లాగేసే పరిస్థితి ఉంది. భూవివాదంలో 533 సివిల్ కోర్టు అధికారాలను సెక్షన్ 37 నిషేధిస్తుంది. అంటే నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. ఎంతమంది వెళ్లగలుగుతారు. ఈ కొత్త చట్టం ప్రకారం ఏ వ్యక్తినైనా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చు. అంటే వాళ్ల గుమస్తాలను ఇందులో పెడితే ప్రజల జాతకాలు రాస్తారు. ఎవరైనా ఈ భూమి నాది అని పెడితే ట్రైబ్యునల్‌కు వెళ్లిపోతుంది వివాదం. అంటే వివాదాలు పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు లాగేయడానికి చేసిన ప్రయత్నం చేసిందన్నారు. ఈ చట్టంలో ఉన్న చెప్పిన కొన్ని సెక్షన్‌లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి. ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 512ను రహస్యంగా దాచి పెట్టారు. అందుకే నేను పవన్ అన్ని సభల్లో చెప్పాం. ప్రజలు నమ్మారు. ఈ చట్టం అమల్లోకి వస్తే ఆస్తులకు రక్షణ ఉండదనే ప్రజలు నమ్మారు. విదేశాల్లో ఉన్న వారి భూములు ఇక్కడ ఉన్నాయి. వాళ్లు రికార్డులు చెక్ చేసుకోకపోతే... వారి భూములు కూడా ప్రభుత్వ భూములుగా మారిపోతాయి. అందుకే మేము ఇచ్చిన హామీ మేరకు మొదటి ఐదు సంతకాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై పెట్టాం. ఇప్పుడు సభల్లో ఆమోదించుకున్నాం. ' అని చంద్రబాబు సభలో తెలియజేశారు.



# ఆలయ అభివృద్ధి పనులను పరిశీలన

**విజయవాడ,(ఇంద్రకీలాద్రి) జూలై 24(ఆంధ్రపత్రిక):**ఆలయ కార్యనిర్వాహనాధికారి కెఎస్ రామరావు ఆలయ ఇంజినీరింగ్ అధికారులు లింగం రమ సిబ్బందితో కలిసి కొండ క్రింద జరుగుచున్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల స్టేటస్ అడిగి తెలుసుకుని, భక్తుల సౌకర్యార్థం పనులు త్వరగా పూర్తి చేయవలసినదిగా సూచించారు. అనంతరం దుర్గ ఘాట్ వద్దకు చేరుకొని, అక్కడ శానిటేషన్, పంచ హారతులు నిర్వహించు ప్రదేశంను ఆలయ వైదిక సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోతో పాటుగా ఆలయ వైదిక సిబ్బంది ఆర్.శ్రీనివాస శాస్త్రి, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమ, ఏఈఈ లు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేను కడుపున పడినప్పుడే

నోటిని కదపుకుంటూ
ఉమ్మిని బయటకు నెట్టుకుంటూ
ఏదో ఒక కొత్త మాధుర్యం కోసం
తడుముకుంటూ వెదకుతున్నాను.
అమ్మా
నాకోసం నువ్వు
ఏదో ఒకటి తినమ్మా
రోజుకొక రుచి చూడాలని ఉందమ్మా!
ఈ ప్రపంచంలోకి వచ్చిన తరువాతా
నా బ్రతుకంతా ఏదో వెదుకులాట
అర్థంకాని తాపత్రయం
అందేవన్నీ నేను
కోరుకున్నవి కావాలని లేదు
అందనవే ఎన్నో అమ్మా.
నా కలల రేపటి వెలుగు
నాకు నా అమ్మే కదమ్మా.
ఏదైనా తింటూ ఉండమ్మా
నన్ను ఆకలితో
ఉండనీయకు.
నేను వస్తానుగా!
నీకే కష్టమూ
రానీయను.
ఏదైనా తింటూ
ఉండమ్మా
ఆకలితో ఉండకు.



-బొండా జగన్మోహన రావు
విజయవాడ

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com